Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

సంపుటి : 01 సంచిక : 96 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ గురువారం 10-4-2025 పేజీలు :12 వెల : 2/-

## 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి : కేంద్ర మంత్రి జితేంద్రసింగ్



**న్యూఢిల్లీ:** 2040 నాటికి చంద్రుడిపై భారత వ్యోమగామి కాలు మోపుతాడని, కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ ఆశాభావం వెలిబుచ్చారు. ఓ ఆంగ్లఛానల్ ఏర్పాటు చేసిన 'రైజింగ్ భారత్ సమ్మిట్ 2025'లో ఆయన భారత అంతరిక్ష భవిష్యత్ ప్రణాళికలపై మాట్లాడారు. 2035 నాటికి భారత్ స్వంతంగా అంతరిక్ష కేంద్రాన్ని సమకూర్చుకుంటుందని వెల్లడించారు. చంద్రయాన్ 3 మిషన్లో భాగంగా ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి దక్షిణ ధ్రువంపై విజయవంతంగా దిగడంతో చంద్రుడిపై సాఫ్ట్ ల్యాండింగ్ చేసిన నాలుగో దేశంగా భారత్

మిగతా 2లో

## ఇలా కూడా ఆలోచిస్తారా?: జగన్‌పై అనిత ఫైర్



2లో

- నిన్నటి జగన్ పర్యటన డ్రామాను తలపించిందన్న అనిత
- జగన్ పర్యటనకు 11 వందల మంది పోలీసులతో భద్రత కల్పించామని వెల్లడి
- జగన్ మారకపోతే 11 సీట్లు కూడా రావని జోస్యం

## హనుమాన్ విజయ యాత్రకు భారీ బందోబస్తు : సీవీ ఆనంద్



**హైదరాబాద్ :** నగరంలో ఈ శనివారం జరిగే వీర హనుమాన్ విజయ యాత్రకు పూర్తి భద్రతా ఏర్పాట్లు చేస్తామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వాహకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో హైదరాబాద్ నగర పోలీసులు బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ అధికారులు, జీహెచ్ఎంసీ, ఆర్‌బి, టీజీఎస్ఆర్టీసీ, అగ్నిమాపక శాఖ, హెచ్ఎం డబ్ల్యూఎస్ఎస్బీ, బజరంగ్ దళ్, విశ్వహిందూ పరిషత్, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల మేర ఈ యాత్ర సాగుతుందని.. కొన్ని సున్నితమైన ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు

మిగతా 2లో




# కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేస్తున్న మోడీ

- రాహుల్ తెలంగాణకు వచ్చి హామీలు ఇచ్చారు... వాటిని అమలు చేసి చూపించాం: రేవంత్ రెడ్డి
- అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు
- బీజేపీకి వ్యతిరేకంగా పోరాడేందుకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపు
- గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకెళతామన్న రేవంత్ రెడ్డి

### - రేవంత్ రెడ్డి



అహ్మదాబాద్-కులాలు, మతాల మధ్య ప్రధాని మోడీ చిచ్చుపెడుతున్నారని , దేశాన్ని విభజించాలని కమలనాధులు చూస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆరోపించారు. దేశమంతా కులగణన చేపట్టాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కులగణన చేసి రాహుల్ గాంధీ కి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్లు తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే రైతులకు రుణమాఫీ చేసినట్లు చెప్పారు. మోడీ, బీజేపీ నేతలు గాడ్సే సిద్ధాంతాన్ని ప్రోత్సహిస్తున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు.అహ్మదాబాద్ లో జరుగుతున్న ఎఐసిసి సమావేశాల రెండో రోజైన నేడు రేవంత్ మాట్లాడుతూ , మోడీ గాంధీ విధానాలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఎట్టి పరిస్థితుల్లో తెలంగాణ బీజేపీ ని అడుగుపెట్టనివ్వబోనని అన్నారు. గతంలో బ్రిటీష్ వాళ్లను దేశం నుంచి తరిమి కొట్టినట్లే బీజేపీనీ తరిమి కొట్టాలని.. ఆ రోజులు దగ్గరలోనే ఉన్నాయని చెప్పారు.

2




## కార్పొరేటు ఆసుపత్రులకు దీటుగా ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్న సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి

### - సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని అందించడం సుపరిండేంట్ డా. అనిల్ కుమార్ గారికి మాత్రమే సాధ్యం..

వారం రోజులుగా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిని సత్యమేవ జయతే తెలుగు దినపత్రిక యంత్రాంగం అండర్ గ్రౌండ్ వర్క్ చేసి ఆసుపత్రి లో ఆస్పత్రి యొక్క సూపరిండెంట్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్లు అందిస్తున్న ఉన్నతమైన సేవలను గుర్తించి ఈరోజు మీ ముందుకు ఈ ప్రభుత్వ ఆసుపత్రి యొక్క మంచి ఉన్నతమైన సేవలను ప్రతి ఒక్కరికి తెలిసేలా తెలుసుకునేలా చేయడం కోసం ఈ రోజు మీ ముందుకు వచ్చాం అయితే పదండి ఆస్పత్రి యొక్క ఉన్నతమైన సేవల గురించి తెలుసుకుందాం.

అయితే ఇవన్నీ తెలుసుకునే ముందు మనం కొన్ని ఆలోచన చేయాలి అవి ఏమిటంటే

- మంచి పనులను ఇచ్చే చెట్టుకే రాళ్ల దెబ్బలు అంటారు
- మంచి నీడనిచ్చే చెట్టుకింద మనుషులు సేద తీరుతారు మనుషులే కాక జంతువులు, పశువులు పక్షులు కూడా ఆ యొక్క ఆ మహావృక్షం పైన సేద తీరుస్తాయి గూళ్ళు కూడా కట్టుకుంటాయి.
- అలాంటి మహా వృక్షమే సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి
- అయితే ఇలాంటి మంచి ఉన్నతమైన ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి డాక్టర్లు పేషెంట్ టేకర్లు, వార్డు బాయ్ లు నర్సులు భద్రత కోసం సెక్యూరిటీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రిని క్లీన్ చేయడానికి అటెండర్లు అంటే ఎంతోమంది ఇక్కడ ఈ ఆసుపత్రికి చక్కగా తమ ఇంటి లాగ చూసుకుంటూ ఎంతో మందికి మంచి సేవలు ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇక్కడున్న డాక్టర్లు సేవలను అందిస్తున్నారు .

నిజానికి ఈ యొక్క సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి బాల్కి నుంచి చించోలి నుంచి సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, చేవెళ్ల శంకర్పల్లి తాండూర్ మర్పల్లి, నారాయణఖేడ్ జిన్నారం టేక్మాల్ నర్సాపూర్ తూప్రాన్ గజ్వేల్ సిద్దిపేట్ వంటి వివిధ పట్టణాల నుంచి వివిధ జిల్లాల నుంచి

మిగతా 3లో



2లో

## పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

- ఇంధన ధరల పెంపు ప్రజల జీవితాన్ని అతలాకుతలం చేసిందని విమర్శ
- పాక్ సహా వివిధ దేశాల కంటే పెట్రోల్ ధరలు మన దేశంలోనే ఎక్కువగా ఉన్నాయన్న కేటీఆర్
- అధిక ఆదాయం ఇస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని విమర్శ

## వారిది నాసిరకం - మాది నాణ్యమైన మద్యం..

### - మంత్రి కొల్లు రవీంద్ర




2

- జే బ్రాండ్లతో లివర్, కిడ్నీ సమస్యలతో వేల మంది ప్రాణాలు కోల్పోయారు: జగన్ లిక్కర్ వ్యాపారం మొత్తాన్ని చేతుల్లోకి తీసుకున్నారన్న రవీంద్ర
- డిస్టిలరీలు, మద్యం షాపులను హస్తగతం చేసుకున్నారని మండిపాటు నూతన ఎక్సైజ్ పాలసీకి తాము శ్రీకారం చుట్టామని వెల్లడి

## సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి : ఖర్గే



**హైదరాబాద్:** దేశంలో గుత్తాధిపత్యం కారణంగా సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి వెళ్తోందని, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే పేర్కొన్నారు. గుజరాత్ లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ నేషనల్ మెమోరియల్ వద్ద నిర్వహించిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ ) సమావేశంలో

మిగతా 2లో

## డోమనికల్ రిపబ్లిక్‌లో ఘోర ప్రమాదం..113 మంది మృతి



2



## ఇది మా ఇల్లు మాత్రమే కాదు మా నిబద్ధతకు ప్రతీక" : నారా లోకేష్

**అమరావతి:** రాష్ట్ర రాజధాని అమరావతిలో సీఎం చంద్రబాబు నూతన ఇంటి నిర్మాణానికి నేడు భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో చంద్రబాబుతో పాటు నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేశ్, బ్రాహ్మణి, దేవాన్ష్ పాల్గొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంపై లోకేశ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. "ఇవాళ నాకు, నా కుటుంబానికి ఎంతో భావోద్వేగభరితమైన రోజుగా నిలిచిపోతుంది. కోట్లాది మంది ప్రజల కలల ప్రతిరూపం రాజధాని అమరావతిలో మా కొత్త ఇంటి నిర్మాణానికి మా నాన్న చంద్రబాబు గారు భూమి పూజ చేయడాన్ని ఎంతో గర్వంగా, కృతజ్ఞతా భావంతో

మిగతా 2లో

సత్యమేవ జయతే



# కులాలు, మతాల మధ్య చిచ్చు రాజేస్తున్న మోడీ

దేశంలో కుల గణన చేపట్టిన తొలి రాష్ట్రం తెలంగాణే అని గర్వంగా తెలిపారు. రాష్ట్రంలోని కుల గణనను తాము విజయవంతంగా పూర్తి చేశామని, అదే తరహాలో దేశవ్యాప్తంగా కూడా జనాభా గణనతో పాటు కుల గణన జరగాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ ప్రకారం 21 వేల కోట్ల వ్యవసాయ రుణాలను మాఫీ చేశామని వెల్లడించారు. రైతులపై భారం తగ్గించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఈ నిర్ణయం ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

పార్లమెంట్‌లో రాహుల్ గాంధీకి మైక్ ఇవ్వకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజల గొంతుక అయిన ప్రతిపక్ష నాయకుడికి మాట్లాడేందుకు కూడా అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి హానికరమని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పారని, కానీ వాస్తవంగా దేశ యువత నిరుద్యోగంతో తల్లడిల్లుతుందని వ్యాఖ్యానించారు. ఆయన పాలనలో దేశానికి అభివృద్ధి కన్నా మోసం ఎక్కువగా జరిగిందని ఆరోపించారు. రాహుల్ గాంధీతో కలిసి గాంధీ పరివారమంతా పనిచేయాలని రేవంత్ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్యం, సమానత్వం, నైతికత కోసం పోరాడే నాయకుడిగా రాహుల్ గాంధీని ఆదరించాలని కోరారు. కాగా మోడీ పరివారాన్ని గాడ్సే పరివారంగా అభివర్ణించి తీవ్ర విమర్శలు చేశారు.

తెలంగాణకు స్వాతంత్ర్యం రావడానికి వలభాయ్ పటేల్ పాత్ర ఎంతో గొప్పదని రేవంత్ గుర్తు చేశారు. అయితే, రాష్ట్ర ఏర్పాటు మాత్రం సోనియా గాంధీ ఆశయ ఫలమని తెలిపారు. బ్రిటిష్ వాళ్లు ఎలా దేశ సంపదను లూటీ చేశారో, అదే బాటలో బీజేపీ నాయకులు కూడా నడుస్తున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో రాహుల్ గాంధీ పాదయాత్ర సందర్భంగా కుల గణనతో సహా పలు హామీలు ఇచ్చారని, ఆయన ఇచ్చిన మాట ప్రకారం వాటిని తమ రాష్ట్రంలో అమలు చేసి చూపించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అహ్మదాబాద్‌లో జరిగిన ఏఐసీసీ సమావేశంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో బీజేపీని ఓడించే బాధ్యతను ప్రతి కాంగ్రెస్ కార్యకర్త తీసుకోవాలని అన్నారు.

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలను ఏకం చేసేందుకు సబర్మతీ ఒడ్డున సమావేశమయ్యామని, గాంధీజీ ఆలోచనలకు అనుగుణంగా దేశాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు రాహుల్ గాంధీ నాయకత్వంలో తాము ప్రయత్నిస్తున్నామని తెలిపారు.

రాహుల్ గాంధీ కులగణన, రైతు రుణమాఫీ, నిరుద్యోగ నిర్మూలన, మహిళల సంక్షేమానికి కట్టుబడి ఉన్నట్లు తెలంగాణలో పాదయాత్ర చేసిన సమయంలో చెప్పారని గుర్తు చేస్తూ, వాటిని అమలు చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు.

# హనుమాన్ విజయ యాత్రకు భారీ బందోబస్తు : సీవీ ఆనంద్

జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామని సీపీ సీవీ ఆనంద్ తెలిపారు. వీర హనుమాన్ విజయ యాత్ర కోసం హైదరాబాద్ పోలీసులు అదనపు సాయుధ దళాలతో పాటు 17,000 మంది పోలీసులను మోహరించనున్నారు. వారం రోజుల కిందట నగరంలో జరిగిన శ్రీరామ నవమి శోభాయాత్ర ప్రశాంతంగా జరిగిందని%ొ% అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేస్తూ, కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేశామన్నారు. అదేవిధంగా వీరహనుమాన్ విజయయాత్రకు పూర్తి స్థాయిలో బందోబస్తు ఏర్పాటు చేస్తామని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు. ఊరేగింపులో కొత్తగా ఎవరైనా వ్యక్తులు చేరితే అప్రమత్తంగా ఉండాలని, ముందు జాగ్రత్త చర్యగా స్థానిక పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ నిర్వాహకులను కోరారు. ఊరేగింపు సమయంలో ట్రాఫిక్ రద్దీని నివారించడానికి ట్రాఫిక్ పోలీసులతో సహకరించాలని ఆయన కోరారు. నిర్వాహకులు డీజే వల్ల కలిగే నష్టాలు తెలుసుకోవాలిని సీపీ సీవీ ఆనంద్ అన్నారు. నిర్వాహకులు పెద్ద స్పీకర్లు పెట్టుకోవచ్చు కానీ డీజేలను అనుమతి లేదని స్పష్టం చేశారు. పోలీసు శాఖ నుండి ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్ కెమెరాల వాడకాన్ని నిషేధించారని కూడా స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వీడియోలు, పోస్టులు పెట్టకూడదు అని సీపీ సీవీ ఆనంద్ పేర్కొన్నారు హెచ్చరించారు. రెండో శనివారం కావడంతో సెలవు ఉంటుందని, దాంతో పాటు ఆరోజు ఐపీఎల్ మ్యాచ్ కూడా ఉందని రాచకొండ పోలీసులు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌తో పాటు రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ ల నుండి కూడా ఈ విజయయాత్రలో పాల్గొంటారు. పోలీసులు నిర్వాహకులతో అందుబాటులో ఉండి శనివారం జరగనున్న హనుమాన్ విజయయాత్రను సక్సెస్ చేయాలి అని ఆయన సూచించారు. పెద్ద సంఖ్యలో భక్తులు, ఆసక్తి ఉన్నవారు విజయయాత్రలో పాల్గొనే అవకాశం ఉంది. కనుక యాత్ర నిర్వాహకులు ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా సహకరించాలి.

వాతావరణశాఖ సూచన ప్రకారం ఆరోజు హైదరాబాద్‌లో వర్షం పడే అవకాశం ఉంది. జీహెచ్ఎంసీ అధికారులు అప్రమత్తంగా ఉంటూ వాటర్ లాగిన్ పాయింట్స్ ఎప్పటికప్పుడు క్లియర్ చేయాలని సీపీ సీవీ ఆనంద్ సూచించారు.

# పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు... కేంద్రంపై కేటీఆర్ ఆగ్రహం

**హైదరాబాద్:** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఇంధన ధరల పెరుగుదల సామాన్య ప్రజల జీవనాన్ని దుర్భరం చేసిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పాకిస్థాన్ వంటి దేశాలతో పోలిస్తే మన దేశంలోనే పెట్రోల్ ధరలు అధికంగా ఉండటం శోచనీయమని అన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరీకి కేటీఆర్ లేఖ రాశారు.

అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు తగ్గుముఖం పట్టినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ ధరలను తగ్గించకపోవడం విమర్శలకు తావిస్తోందని అన్నారు. కేంద్రం విధిస్తోన్న సెస్సుల కారణంగా రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. 'మినిమం గవర్నమెంట్, మ్యాగ్జిమమ్ గవర్నెన్స్' అనేది కేవలం నినాదంగా మిగిలిపోయిందని, 'మ్యాగ్జిమమ్ ట్యాక్సేషన్, మినిమమ్ రిలీఫ్' అన్న చందంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ఆయన ఎద్దేవా చేశారు. పెట్రోల్ ధరలను సెస్సుల రూపంలో పెంచుతూ మోదీ ప్రభుత్వం ప్రజలను ఆర్థికంగా దోపిడీ చేస్తోందని కేటీఆర్ ఆరోపించారు. పన్నుల రూపంలో రాష్ట్రాలకు రావాల్సిన న్యాయమైన వాటాను ఇవ్వకుండా దేశ సమాఖ్య వ్యవస్థను నిర్వీర్యం చేస్తోందని విమర్శించారు.

దేశ ఆర్థికాభివృద్ధికి తెలంగాణ రాష్ట్రం గణనీయంగా సహకరిస్తున్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో అరకొర నిధులతో నెట్టుకురావాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు. అధిక ఆదాయం సమకూరుస్తున్న రాష్ట్రాలపై కేంద్రం పెత్తనం చెలాయిస్తోందని ఆరోపించారు.

# వారిది నాసిరకం - మాది నాణ్యమైన మద్యం.. మంత్రి కొల్లు రవీంద్ర

**తిరుపతి :** వైఎస్సార్ ప్రభుత్వం అయిదేళ్ల పాలనలో నాసిరకం మద్యంతో ప్రజల ఆరోగ్యాన్ని, పలురకాల దోపిడీలతో ప్రభుత్వాన్ని నాశనం చేస్తే తమ ప్రభుత్వం పటిష్టమైన, పారదర్శక విధానాలతో ఎటువంటి అవకతవకలకు అవకాశం లేని నాణ్యమైన మద్యాన్ని అందిస్తున్నామని రాష్ట్ర ఎక్సైజ్, గనుల, భూగర్భ శాఖల మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. స్థానిక శ్రీ పద్మావతి మహిళా యూనివర్సిటీలోని సావెరి సమావేశ మందిరంలో ఈరోజు ఆయన ఎక్సైజ్ అధికారుల రాష్ట్ర స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధ్యాహ్నం కొల్లు రవీంద్ర ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ%ొ% మద్య నిషేధం హామీతో అధికారంలోకి వచ్చిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఐదేళ్లలో రాష్ట్రంలోని డిస్టిలరీల నుండి మద్యం షాపుల వరకు మొత్తాన్ని హస్తగతం చేసుకుని కొత్త పాలసీ పేరుతో వ్యవస్థ మొత్తాన్ని విచ్ఛిన్నం చేశారన్నారు. ఎన్ ఫోర్సు మెంట్ లేకుండా చేసి మద్యం అక్రమ వ్యాపారాలకు తెరలేపడమే కాక మల్టీ నేషనల్ బ్రాండ్స్ మొత్తాన్ని మార్కెట్ నుంచి దూరం చేసి, తమ సొంత బ్రాండ్లను తీసుకొచ్చి ప్రజల నెత్తిన రుద్ది వారి ఆరోగ్యాన్ని దెబ్బ తీశారన్నారు.

ఫలితంగా గత ప్రభుత్వం అమలు చేసిన మద్యం విధానంతో ప్రభుత్వ ఆదాయం.. ప్రజల ఆరోగ్యం రెండూ తీవ్రంగా దెబ్బతిన్నాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 6 రాష్ట్రాల్లో అమలవుతున్న మద్యం పాలసీని అధ్యయనం చేసి నూతన పాలసీకి శ్రీకారం చుట్టామని, అత్యంత పారదర్శకంగా డిప్ నిర్వహించి మద్యం షాపుల్ని కేటాయించామని చెప్పారు. పారదర్శక లైసెన్స్ కేటాయింపు కారణంగా సుమారు 90వేల దరఖాస్తులు రాగా, రూ.1800 కోట్ల ఆదాయం వచ్చిందన్నారు. ఏపీలో నాణ్యమైన మద్యం బ్రాండ్లు అందుబాటులో లేకపోవడంతో పొరుగు రాష్ట్రాల నుండి అక్రమ రవాణా పెరిగిందని, సరిహద్దు రాష్ట్రాల్లో మద్యం అమ్మకాలు పెరగ్గా, మన రాష్ట్రంలో మద్యం ఆదాయం తీవ్రంగా కోల్పోయామన్నారు. తమ ప్రభుత్వం - ప్రజలకు ఆరోగ్యం.. ప్రభుత్వానికి ఆదాయం కాపాడే విధంగా పాలసీని తీసుకొచ్చి 350కి పైగా నాణ్యమైన మద్యం బ్రాండ్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చామని తెలిపారు.

ఇటు బెల్టు షాపులను పూర్తిగా తొలగించి, నవోదయం 2.0 ద్వారా సారా రహిత రాష్ట్రంగా ఏపీని మార్చేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. టూరిజం పెంపు కోసం 3స్టార్ హోటల్ కి లైసెన్స్ ఫీజు తగ్గించేలా నిర్ణయం తీసుకున్నామన్నారు. గత ఐదేళ్ల అక్రమాల గురించి ఆ పార్టీ నేతలే బట్టబయలు చేశారని అంటూ వారి హయాంలో క్యాష్ అండ్ క్యారీ.. విధానంతో జరిగిన దాదాపు లక్ష కోట్ల లావాదేవీలపై సీఐడీ విచారణ జరుగుతోందన్నారు. అంతకుముందు జరిగిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర ఎక్సైజ్ కమిషనర్ నిశాంత్ కుమార్, రాష్ట్ర ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టర్ రాహుల్ దేవ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ ఫాం హౌస్‌లో ముజ్రా పార్టీ భగ్నం



రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ముజ్రా పార్టీని పోలీసులు భగ్నం చేశారు. బుధవారం తెల్ల వారుజామున ఎస్వోటీ పోలీసుల దాడి చేసి ముజ్రా పార్టీ భగ్నం చేసి, కొందరిని అదుపులోకి తీసుకున్నారు. ఏత్‌బార్‌పల్లి గ్రామ రెవెన్యూలో హాలిడే ఫార్మ్‌హౌస్‌లో పార్టీ పేరుతో అశ్లీలంగా డ్యాన్సులు చేస్తున్నారని సమాచారం అందడంతో బుధవారం తెల్లవారుజామున సుమారు 3.30 లకు ఎస్వోటీ పోలీసుల దాడి చేశారు. ముజ్రా పార్టీని భగ్నం చేసిన ఎస్వోటీ పోలీసులు ఏడుగురు యువతులు, 14 మంది పురుషులను అదుపులోకి తీసుకున్నారు. వీరిని స్థానిక మొయినాబాద్ పోలీసులకు అప్పగించారు. ఒకరి పుట్టినరోజు సందర్భంగా పార్టీ ఏర్పాటు చేశారని సమాచారం. అయితే పోలీసులు ఆ ఫాం హౌస్‌లో పెద్ద ఎత్తున మద్యం, 70 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. పార్టీలో యువతులు సైతం పెద్ద ఎత్తున పాల్గొనడంతో ముజ్రా పార్టీ అని పోలీసులు అనుమానిస్తున్నారు.

నిర్వాహకులు ఈ బర్త్‌డే పార్టీ కోసం పశ్చిమ బెంగాల్, ఇతర రాష్ట్రాలకు చెందిన యువతులను తీసుకొచ్చారని ప్రాథమికంగా గుర్తించారు. ఈ మేరకు పార్టీ నిర్వాహకులు, ఫాంహౌస్ యజమానులపై పోలీసులు కేసులు నమోదు చేశారు. అరెస్టయిన యువకులంతా పాతబస్తీకి చెందినవారుగా పోలీసులు గుర్తించారు. ఈ ఘటనపై పూర్తి సమాచారం సేకరించే దిశగా పోలీసుల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇటీవలి కాలంలో పలు ఫాంహౌస్‌లు, రిసార్ట్‌లు అసాంఘిక కార్యకలాపాలకు నెలవుగా మారాయన్న ఆరోపణలపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు పోలీసు నిఘాను ముమ్మరం చేశారు. ప్రత్యేక దర్యాప్తు బృందాలను రంగంలోకి దింపారు. సమాచారం వచ్చిన వెంటనే ఆయా బృందాలు రంగంలోకి దిగే విధంగా చర్యలు తీసుకున్నారు. ఈ రకమైన ముజ్రా పార్టీలు, డ్రగ్స్ అవకాశమిచ్చే విధంగా చర్యలను ఎన్నటికీ ప్రోత్సహించజాలమని పోలీసు అధికారులు తెగేసి చెబుతున్నారు. మరో వైపు పార్టీ నిర్వాహకుడిని సైతం పోలీసులు అరెస్టు చేసినట్లు తెలిసింది. ముజ్రాపార్టీలో భాగంగా మద్యం, హుక్కా, గంజాయి స్వాధీనం చేసుకున్నామని, అందరికీ వైద్యపరీక్షలు నిర్వహించనున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. కాగా, హాలీడే ఫాంహౌస్‌లో అబ్దుల్ లుక్మాస్ అనే వ్యక్తి బర్త్‌డే పార్టీ నిర్వహించారని, ఈ ముసుగులో ముజ్రా పార్టీ నిర్వహించారని మెయినాబాద్ పోలీసులు పేర్కొంటున్నారు. సింగర్లు రీనా, బాబు అధ్వర్యంలో ఈ పార్టీ నిర్వహించినట్లుగా పోలీసులు తెలిపారు. రీనా కోల్‌కతాకు చెందిన మహిళగా, గత ఐదు సంవత్సరాలుగా నగరంలో ఉంటూ పార్టీలలో పాటలు పాడుతున్నారన్నారు. గతంలో ఇలాంటి పార్టీలలో రీనా పట్టుబడిందని పోలీసులు వెల్లడించారు.

## 2040 నాటికి చంద్రుడిపైకి భారత వ్యోమగామి : కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

అవతరించింది. చంద్రుని దక్షిణ ధ్రువానికి చేరుకున్న తొలి దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. చంద్రుడి ఉపరితల నమూనాలను భూమి పైకి తీసుకొచ్చేందుకు భారత అంతరిక్షపరిశోధన సంస్థ (ఇస్రో) 2027లో చంద్రయాన్ 4 ప్రయోగాన్ని చేపట్టనున్నది.

చంద్రుడి పైకి భారత వ్యోమగామిని పంపించేంతవరకు చంద్రయాన్ శ్రేణి ప్రయోగాలు కొనసాగుతూనే ఉంటాయని ఇస్రో ఇప్పటికే వెల్లడించింది. ఇక భారత తొలి మానవసహిత అంతరిక్షయాత్ర గగన్‌యాన్‌ను వచ్చే ఏడాది చేపట్టనున్నారు.

## ఇలా కూడా ఆలోచిస్తారా?: జగన్‌పై అనిత ఫైర్

వైసీపీ అధినేత జగన్ రాప్తాడు పర్యటన సందర్భంగా చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. టీడీపీపై, పోలీసులపై జగన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత స్పందిస్తూ... నిన్నటి జగన్ పర్యటన డ్రామాను తలపించిందని అన్నారు. జగన్ పర్యటన సందర్భంగా 1,100 మంది పోలీసులతో భద్రతను ఏర్పాటు చేశామని... డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు కూడా ఇంతటి భద్రతను కల్పించలేదని చెప్పారు. జగన్ వెళుతున్న ప్రాంతం చాలా సెన్సిటివ్ అని... అందుకే భారీ భద్రతను కల్పించామని అన్నారు. కానీ, కావాలనే సీన్ క్రియేట్ చేశారని మండిపడ్డారు. హెలిపాడ్ వద్దకు వైసీపీ కార్యకర్తలు తోసుకుంటూ వచ్చారని... ఈ క్రమంలో కొంతమంది పోలీసులకు గాయాలయ్యాయని అనిత చెప్పారు. హెలికాప్టర్ దెబ్బతిన్నదని చెబుతూ జగన్ రోడ్డు మార్గంలో వెళ్లిపోయారని... కాసేపటికే హెలికాప్టర్ వెళ్లిపోయిందని తెలిపారు. ఇదంతా పక్కా ప్రణాళిక ప్రకారం చేశారని విమర్శించారు. ఇలా కూడా ఆలోచిస్తారా? అని అనిపించిందని చెప్పారు. వైసీపీ హయాంలో 2,800కి పైగా టీడీపీ నేతలు, కార్యకర్తల హత్యలు జరిగాయని అనిత తెలిపారు. ఇప్పటి సీఎం, డిప్యూటీ సీఎం, స్పీకర్, డిప్యూటీ స్పీకర్ సహా నాపైనా కేసులు పెట్టారని దుయ్యబట్టారు. రఘురామకృష్ణరాజును కస్టోడియల్ టార్చర్ పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. తమది ఇలాంటి సంస్కృతి కాదని చెప్పారు. పోలీసు అధికారుల బట్టలు ఊడదీస్తానని మాజీ సీఎం అనొచ్చా? అని అనిత ప్రశ్నించారు. ఇలాంటి ప్రవర్తన వల్లే 151 నుంచి 11కి దిగిపోయావని ఎద్దేవా చేశారు. నువ్వు మారకపోతే వచ్చే ఎన్నికల్లో 11 కూడా రావని అన్నారు. జగన్ వెళ్లిన వెంటనే హెలికాప్టర్ వెళ్లిపోవడంపై దర్యాప్తు చేస్తామని చెప్పారు. వైసీపీ వాళ్లు పద్ధతి మార్చుకోకపోతే చట్టం తన పని తాను చేసుకుపోతుందని హెచ్చరించారు. ఎస్సై సుధాకర్ కు నిజంగా దమ్ముందని అన్నారు. పోలీసులపై చేసిన వ్యాఖ్యలకు జగన్ సిగ్గుపడాలని వ్యాఖ్యానించారు.

## సామాన్యుల సంపద ధనికుల జేబుల్లోకి : ఖర్గే

ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. " ఎన్నికల సంస్థలతో సహా అన్నింటిలోనూ కేంద్రం జోక్యం చేసుకుంటోంది. అన్నిచోట్లా తన ఆధిపత్యాన్ని నెలకొల్పుతోంది. ఎలక్ట్రానిక్ టెక్నాలజీ కారణంగా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయి. ప్రపంచం లోని అభివృద్ధి చెందిన దేశాలు ఈవీఎంలను వదిలి బ్యాలెట్ వైపు మొగ్గు చూపుతున్నాయి. ప్రపంచంలో ఎక్కడా ఈవీఎంలు అందుబాటులో లేవు. 140 కోట్ల మంది ప్రజలు ప్రజాస్వామ్యాన్ని నమ్ముతున్నారు. త్వరలోనే ఈ దేశ యువత మేల్కొని బ్యాలెట్‌లకు మద్దతుగా ఈవీఎంలకు వ్యతిరేకంగా తమ గొంతు వినిపిస్తారు" అని ఖర్గే పేర్కొన్నారు. భారత్‌పై అమెరికా 26 శాతం సుంకాలను ప్రకటించిన సంగతి తెలిసిందే. ఖర్గే దీన్ని ప్రస్తావిస్తూ సుంకాలపై పార్లమెంట్‌లో చర్చించాలని తాము పట్టుబట్టినా వారు పట్టించుకోలేదన్నారు. నిరుద్యోగం కారణంగా విదేశాలకు వెళ్తున్న యువతను బంధించి వెనక్కి పంపించడంపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ విషయంపై ప్రధాని మోడీ మౌనంగా ఉండటాన్ని తప్పుబట్టారు. ఈ క్రమం లోనే ఆయన మోడీపై తీవ్ర విమర్శలు చేశారు.

## ఇది మా ఇల్లు మాత్రమే కాదు మా నిబద్ధతకు ప్రతీక" : నారా లోకేష్

వీక్షించాను. మన రాష్ట్ర భవిష్యత్తు కోసం మా నాన్న ఊహించిన ప్రపంచస్థాయి రాజధానిగా అమరావతిని నిర్మించాలన్న కలకు ఇది పునరుజ్జీవనం.దఈ పవిత్రమైన కార్యక్రమంలో నా తల్లి భువనేశ్వరి, నా శక్తికి మూలస్తంభం నారా బ్రాహ్మణి, నా ముద్దుల కుమారుడు దేవాన్ష్ తో కలిసి పాల్గొనడం ఒక దీవెన వంటిది. ఇది మా ఇల్లు మాత్రమే కాదు%ొ% మా నిబద్ధతకు ప్రతీక. అమరావతిని మర్చిపోలేదు%ొ% దీన్ని మరింత బలంగా, మరింత పట్టుదలతో, ఎన్నడూ లేనంత మరింత అందంగా పునర్ నిర్మిస్తున్నాం. మన రాజధాని మళ్లీ పునరుజ్జీవం పొందుతోంది%ొ% అలాగే మన ఆంధ్రప్రదేశ్ స్ఫూర్తి కూడా దూసుకుపోతోంది" అంటూ లోకేశ్ పేర్కొన్నారు.

## డోమనికల్ రిపబ్లిక్‌లో ఘోర ప్రమాదం..113 మంది మృతి

శాంటో డొమింగోలోని ప్రఖ్యాత జెట్ సెట్ క్లబ్ లో కళాకారులు ప్రదర్శన జరుగుతుండగా హఠాత్తుగా పై కప్పు కూలిపోయి, దాదాపు 113 మంది మరణించారు. మరో 225 మందికి పైగా గాయపడ్డారు. కొద్ది నిముషాల వ్యవధిలోనే కాంక్రీట్ స్లాబ్ లతో కూడిన పైకప్పు కూలిపోవడంతో ఎవరూ తప్పించుకునే వీలు చిక్కలేదు. మంగళవారం తెల్లవారు జామున మెరెంగ్యూ గ్రూప్ ఆధ్వర్యంలో నృత్యాలు సాగుతుండగా డాన్స్ ఫ్లోర్ లో చాలామంది కప్పుపడిపోయారు.

చాలా మంది వీఐపీలు, నాయకులు, సాంస్కృతిక కళాకారులు, కళాభిమనులైన జనం ఆనందంగా ఎంజాయ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందనిఅధికారులు తెలిపారు. ప్రమాదం జరిగి 24 గంటలు జరిగినా ఇంకా, శిథిలాలకింద ఎవరైనా బతికి ఉన్నారా అని రిస్క్యూ టీమ్ లు నిర్విరామంగా గాలిస్తున్నాయి. బాధితులలో మెరెంగ్యూ ఐకాన్ రూబీ పెరెజ్ కూడా ఉన్నారు. నృత్యాలు ప్రారంభం కావడానికి కొద్దిగా ముందే పెరెజ్ పాటలు పాడారని ఎమర్జెన్సీ వ్యవహారాల డైరెక్టర్ జువాన్ మాన్యుయెల్ మెండెజ్ తెలిపారు.

గాయపడిన వారందరికీ అత్యవసర చికిత్స జరుగుతోంది. ఇంకా ఎవరైనా శిథిలాల కింద ఉన్నారేమోనని,నిర్విరామంగా వెదుకుతున్నామని ఆయన వివరించారు.దక్లబ్ లో కార్యక్రమానికి వచ్చిన తన మిత్రులు, కుటుంబ సభ్యులకోసం వచ్చిన వందలాది మంది క్లబ్ శిథిలాల వద్ద పడిగాపులు పడుతూ ప్రార్థనలు చేస్తున్నారు. మృతులలో ఇప్పటివరకూ 32 మందినే గుర్తించారు. వారిలో డాక్టర్లు, ప్రముఖ కార్డియాలజిస్ట్, ప్రభుత్వ ఆర్కిటెక్ట్, రిటైర్డ్ పోలీసు అధికారితతో పాటు ఒక మంత్రి సోదరుడు ఉన్నారని మీడియా పేర్కొంది. కాంక్రీట్ పైకప్పు కూలిపోవడానికి కారణాలను అన్వేషిస్తున్నారు. డొమనికల్ రిపబ్లిక్ ప్రభుత్వం దర్యాప్తునకు ఆదేశించింది.

# సిరిసిల్లలో కేటీఆర్ బిజీబిజీ

- తెలంగాణ భవన్‌లో హనుమాన్ పూజ..
- స్వాములతో కేటీఆర్ సహపంక్తి భోజనం



**సిరిసిల్ల టౌన్/ సిరిసిల్ల రూరల్ :** సిరిసిల్ల నియోజకవర్గంలో బుధవారం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ పర్యటించారు. రోజంతా బిజీబిజీగా గడిపారు. పలు ఆలయాల్లో పూజలు చేశారు. తొలుత జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన హనుమాన్ పూజా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు ఆయనకు ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా హనుమాన్ స్వాములతో కలిసి కేటీఆర్ సహపంక్తి భోజనం (భిక్ష) చేశారు. సుమారు రెండు గంటల పాటు భజన, పూజాది కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల స్వాములు హర్షం వ్యక్తంచేశారు. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన వెయ్యి మందికి పైగా హనుమాన్ భక్తుల భజనలతో తెలంగాణ భవన్ పరిసరాలు 'హనుమాన్, శ్రీరామ నామస్మరణ'తో మార్మోగాయి. హనుమాన్ స్వాములను కేటీఆర్ ఆప్యాయంగా పలకరించగా, ఆయనతో వారు ఫొటోలు తీసుకున్నారు. ఆ తర్వాత కోనరావుపేట మండలం మల్కపేటలోని సీతారామచంద్రస్వామి ఆలయ మొదటి వార్షికోత్సవ వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు కేటీఆర్‌కు స్వామివారి కండువా కప్పి సత్కరించారు. అక్కడి నుంచి గంభీరావుపేట మండల కేంద్రం లోని పెద్దమ్మ, పెద్దిరాజుల కల్యాణ మహోత్సవ వేడుకలకు హాజరయ్యారు. ప్రత్యేక పూజలు చేసి కట్నకానుకలు సమర్పి ంచారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య, సిరిసిల్ల పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ న్యాలకొండ అరుణ, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ జిందం కళ, కొమిరిశెట్టి లక్ష్మణ్, మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



## కార్పొరేటు ఆసుపత్రులకు దీటుగా ఉన్నతమైన వైద్య సేవలు అందిస్తున్న

# సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి













ఇక్కడ ఇచ్చే ట్రీట్మెంట్ ను వాళ్ళు తెలుసుకొని ఇక్కడికే రిఫర్ చేయించుకుంటారు. మంచి అయిన తర్వాత కొబ్బరికాయ కొట్టి మరి ఆసుపత్రికి మొక్కి ఇంటికి వెళ్తారు అలాంటి గొప్ప చరిత్ర కలిగిన ఆసుపత్రి మన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి. ఒక రోజుకి ఎన్నో వేలమంది ట్రీట్మెంట్ కోసం వస్తూ ఉంటారు. ఇక్కడ హాస్పిటల్ జుట్టు మొత్తం పరిశుభ్రంగా ఎలాంటి చెత్త లేకుండా మంచిగా నీటిగా ఉంటుంది ప్రస్తుతం ఈ విధంగా మెయింటెనెన్స్ చేస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సెక్యూరిటీ సిబ్బంది. ఇలాంటి టైంలో కరెంటు పోయినా కూడా వెంటనే జనరేటర్ల ద్వారా మళ్లీ కరెంటు సప్లై చేసి సేవలను కొనసాగిస్తున్నారు. 24 గంటలు ప్రతి ఒక్క వార్డులో నీరు వచ్చే విధంగా నీరు వృధా కాకుండా పైప్ లైన్లు లీకేజీ లేకుండా మంచినీటిని సప్లై చేస్తున్నారు.అయితే ఇవన్నీ తెలుసుకునే ముందు మనం కొన్ని ఆలోచన చేయాలి అవి ఏమిటంటే

-మంచి పనులను ఇచ్చే చెట్టుకే రాళ్ల దెబ్బలు అంటారు

-మంచి నీడనిచ్చే చెట్టుకింద మనుషులు సేద తీరుతారు మనుషులే కాక జంతువులు, పశువులు పక్షులు కూడా ఆ యొక్క ఆ మహావృక్షం పైన సేద తీరుస్తాయి గూళ్ళు కూడా కట్టుకుంటాయి.

-అలాంటి మహా వృక్షమే సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రి

-అయితే ఇలాంటి మంచి ఉన్నతమైన ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి డాక్టర్లు పేషెంట్ టేకర్లు, వార్డు బాయ్ లు నర్సులు భద్రత కోసం సెక్యూరిటీ సిబ్బంది ఎప్పటికప్పుడు ఆసుపత్రిని క్లీన్ చేయడానికి అటెండర్లు అంటే ఎంతోమంది ఇక్కడ ఈ ఆసుపత్రికి చక్కగా తమ ఇంటి లాగ చూసుకుంటూ ఎంతో మందికి మంచి సేవలు ఈ ప్రభుత్వ ఆసుపత్రిలో ఇక్కడున్న డాక్టర్లు సేవలను అందిస్తున్నారు . నిజానికి ఈ యొక్క సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి కర్ణాటక రాష్ట్రం బీదర్ నుంచి బాల్కి నుంచి చించోలి నుంచి సంగారెడ్డి, మెదక్, వికారాబాద్, చేవెళ్ల శంకర్పల్లి తాండూర్ మర్పల్లి, నారాయణఖేడ్ జిన్నారం టేక్మాల్ నర్సాపూర్ తూప్రాన్ గజ్వేల్ సిద్దిపేట్ వంటి వివిధ పట్టణాల నుంచి వివిధ జిల్లాల నుంచి ఇక్కడ ఇచ్చే ట్రీట్మెంట్ ను వాళ్ళు తెలుసుకొని ఇక్కడికే రిఫర్ చేయించుకుంటారు. మంచి అయిన తర్వాత కొబ్బరికాయ కొట్టి మరి ఆసుపత్రికి మొక్కి ఇంటికి వెళ్తారు అలాంటి గొప్ప చరిత్ర కలిగిన ఆసుపత్రి మన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి. ఒక రోజుకి ఎన్నో వేలమంది ట్రీట్మెంట్ కోసం వస్తూ ఉంటారు. ఇక్కడ హాస్పిటల్ జుట్టు మొత్తం పరిశుభ్రంగా ఎలాంటి చెత్త లేకుండా మంచిగా నీటిగా ఉంటుంది ప్రస్తుతం ఈ విధంగా మెయింటెనెన్స్ చేస్తున్నారు. కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు సెక్యూరిటీ సిబ్బంది. ఇలాంటి టైంలో కరెంటు పోయినా కూడా వెంటనే జనరేటర్ల ద్వారా మళ్లీ కరెంటు సప్లై చేసి సేవలను కొనసాగిస్తున్నారు. 24 గంటలు ప్రతి ఒక్క వార్డులో నీరు వచ్చే విధంగా నీరు వృధా కాకుండా పైప్ లైన్లు లీకేజీ లేకుండా మంచినీటిని సప్లై చేస్తున్నారు.



నా కొడుకుకు దవడకు గడ్డ లాగా అయింది. ఇక్కడ మన సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రిలో స్కానింగ్ తీస్తే అందులో దవడకు గడ్డ కట్టింది అని తెలిసింది. ఇక్కడ డాక్టర్ వెంటనే స్పందించి నా కొడుకుకు సర్జరీ చేసి ఆ గడ్డను తొలగించారు ఇప్పుడు బాగానే ఉన్నాడు మంచి ట్రీట్మెంట్ అందిస్తున్నారు.

**ఆలూరి చంద్రకళ**
**ఇంద్రకరణ్, కంది మండలం సంగారెడ్డి**



మా నాన్నకు యాక్సిడెంట్ అయింది వెంటనే ప్రభుత్వ 108 అంబులెన్స్ లో సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చాము వెంటనే ఇక్కడ స్పందించి మా నాన్నకు స్కానింగ్ పట్టి కదుతున్నారు. స్పందన బావుంది రుచి చూసుకోవడం కూడా చాలా బాగుంది పేషంట్ కేర్ లు కి చాలా మంచిగా పని చేస్తున్నారు

**డి సంతోష్ కోనాపూర్ విలేజ్ కొల్చారం మండలం**





ఐసీయూలో పేషెంట్లు



ఒక నెలకి 1000 నుండి1030 వరకి డెలివరీ కేసెస్ వస్తాయి. ఇందులో మేము నార్మల్ డెలివరీస్ 650 వారికి నార్మల్ డెలివరీ చేస్తాము. కొంతమంది ముందు సిజరింగ్ చేసుకున్న వాళు కూడా రెండోసారి మళ్లీ డెలివరీకి వస్తే 330 మంది వరకి మళ్లీ సిజరింగ్ డెలివరీ చేస్తాము. అత్యవసర సమయంలో మాత్రమే అనగా డెలివరీ పేషెంట్ క్రిటికల్ కండిషన్స్ లో బ్లీడింగ్ అయినా బిపి పెరిగిన పుట్టే బిడ్డ గుండెచప్పుడుని లేక పుట్టే బిడ్డ లోపట మోషన్స్ పాస్ అయినా కూడా నార్మల్ చేసే ప్రయత్నంలో కూడా అలాంటి చివరి దశలో ఆపరేషన్ చేయాల్సి వస్తుంది. తర్వాత ఒక నెల పిల్లల నుంచి ఒక నెల దాటి 13 సంవత్సరాల పిల్లల వరకు ఎం సి హెచ్ లోనే 500 మంది పిల్లల వరకి సిహెచ్ డబ్ల్యూ డి వార్డులో అడ్మిషన్ చేసుకుంటాము. వీళ్లు ఎలాంటి సమస్యలతో వచ్చిన పి ఐ సి యు వార్డులో పీడియాట్రిక్ ఇన్సెంటివ్ కేర్ యూనిట్ లో పిల్లలకు ఆరోగ్యవంతమైన ట్రీట్మెంట్ అందిస్తాము. పుట్టిన పిల్లలని వన్ మంత్ లోపు పిల్లలని ఎస్ ఎన్ సి యు వార్డులో పిల్లలకి దమ్ము ఉన్న డేలేడ్ క్రై మరియు ఫిట్స్ వచ్చిన వారికి ఆరోగ్యవంతమైన సేవలను అందిస్తాము. ఒక నెలలో 200 మంది గైనిక్ మహిళలకి గర్భసంచిలో ప్రాబ్లం ఉన్న బ్లీడింగ్ బ్లడ్ తక్కువ ఉన్న నెలసరి సరిగా కాకుండా గర్భసంచి ప్రాబ్లం ఉన్న పిల్లలు లేని వాళ్ళకి కూడా ఆరోగ్యవంతమైన చికిత్స అందిస్తాము. ఒక నెలకి 100 నుంచి 150 వరకు ఫ్యామిలీ ప్లానింగ్ ఆపరేషన్ చేస్తాము. పోషక లోపం ఉన్న పిల్లలని బరువు తక్కువ ఉన్న పిల్లని వయసుకు తగ్గ ఎత్తు బరువలేని పిల్లలని 15 రోజులు అడ్మిట్ చేసుకొని ఆరోగ్యవంతమైన పోషక ఆహారం అందించి మళ్లీ వెళ్లేటప్పుడు తల్లి అకౌంట్లో 1500 రూపాయలు జమ చేసి బిడ్డ ఆరోగ్యం కోసం పాటుపడతాము. ఈ ఎం సి హెచ్ కేంద్రం అనగా మదర్ హ్యాండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ కేంద్రం ప్రారంభమైన నుంచి ఇప్పటివరకు ఇక్కడ మేము మంచి సేవలో ఎక్కడ కూడా ఎలాంటి ప్రాబ్లం లేకుండా మంచి సేవలు నేను నాతో సహా మరో ఇద్దరు డాక్టర్లు హరి, నాగరాజు, 24/7 24 గంటలు ఎప్పుడైనా అందుబాటులోనే ఉంటూ ఆరోగ్య సేవలు అందిస్తుంటాము

**డాక్టర్ రమావత్ నమా నాయక్ రిసెప్షనిస్ట్ ఎం సి హెచ్, మదర్ అండ్ చైల్డ్ హెల్త్ సెంటర్ సంగారెడ్డి, ప్రభుత్వ ఆసుపత్రి సంగారెడ్డి**



హాస్పిటల్ కి హాస్పిటల్లో ఉన్నటువంటి పేషెంటులందరికి దోమల బెడద ఉండకుండా వాళ్ళ కోసం వాళ్ళ ఆరోగ్యం కోసం ఎల్లప్పుడూ పాటుపడుతూ ఉంటాము. హాస్పిటల్ చుట్టుపక్కల మొత్తం పరిశుభ్రముగా ఉంచుతూ 24 గంటల వరకు వాష్రూమ్స్ క్లీన్ చేయడానికి ఉంచారు. ఇమిడేట్ గ ప్రతి వార్డ్ పబ్లిక్ కి ఇబ్బంది కలగకుండా పటిష్టమైన నిబంధలను పెట్టి చూసుకుంటున్నాము. సెక్యూరిటీ గార్డ్స్ పటిష్టమైన నిబంధలతో చూసుకుంటున్నారు. అయితే కొంత మంది పేషెంట్లు ఆక్సిడెంట్ ద్వారా కానీ గొడవల ద్వార కానీ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారు అలంటి సమయములో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా శాంతి బద్రతల పర్యవేక్షణ కోసం పోలీస్ డిపార్టుమెంటు సహకారం తో వాళ్ళని మరల హాస్పిటల్ లో చేర్చుకొని మంచి ఆరోగ్య పరమైన అందిస్తాము. ఒకరోజుకి దాదాపుగా 70 నుండి 100 కేసులవరకు ఇలాంటి కేసులు వస్తుంటాయి. వారికీ మంచి సేవాలనే చేస్తున్నాము. అదే స్తానములో ఎవరు ఎలాంటి ఇబ్బందులతో వచ్చిన వాళ్ళలో మా కుటుంబ సభ్యులుగా బావించి వారికీ ఎలాంటి ఫీలింగ్ లేకుండా ఒక సామన్యమైన వ్యక్తీ గా సేవలను అందిస్తాము.ఎక్కడ కూడా హాస్పిటల్ మొత్తానికి పైప్ లైన్స్ లికేజ్ కాకుండా నీరు వృదా పోనివ్వకుండా మరియు డ్రైనేజ్ పైప్ లెన్స్ జం కాకుండా మునిసిపాలిటి టీం వారితో క్లీన్ చేయడం జరుగుతుంది. వర్షాలు వచ్చిన కానీ విసుడు గాలుల వర్షాలు వచ్చిన గని ఎలాంటి పరిస్తితుల్లో కరెంటు పోయిన ఆతితొందరగా నిమిషా రెప్పపపాటుగా గేనేటర్ల ద్వార కరెంటును చేయించి ఐసియులో గని ఆపరేషన్ థియేటర్లో గని ఎస్ఎన్సియు వార్డులలో కరెంటు సప్లై గని ఆక్సిజన్ సప్లై గని సప్లై విషయంలో ఎక్కడకూడా తగ్గకుండా చూసుకుంటాము 24 గంటలు హాస్పిటల్లో న కుటుంబ సభ్యులుగా బావించి మెరుగైన సేవలను ట్రీట్మెంట్ ను అందిస్తాము.వేసవి కాలములో పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కాలకుండా ఎసిల వార్డు కూడా ఏసీ వర్డుల్లో ఏసిల తో ఇబ్బందులు కాలకుండా మరియు జనరల్ వార్డో ఫ్యాన్లు కూడా తిరిగే విధంగా 24 గంటల సేవలను అందిస్తాము.ఐసియులో ఉన్నటువంటి పేషెంట్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఐసియు లో కి వేరే ఇతర వ్యక్తులు వెళ్ళకుండా సెక్యూరిటీ సిబ్బందితో బందోబస్తు ను ఏర్పాటు చేసి ఐసియులో ఉన్నటువంటి పేషెంట్లకు డాక్టర్ల పర్యవేక్షణలో ఎప్పటికి అప్పుడు వారికీ ట్రీట్మెంట్ ను అందించి వారు డిశ్చార్జ్ అయ్యేవరకు డాక్టర్ల ద్వారా మెరుగైన ట్రీట్మెంట్ ని అందిస్తాము .హాస్పిటల్లో 80 నుండి 100 సంచుల లోపు బ్లీచింగ్ పౌడర్ సంచులను వాష్రూమ్ లలో కానీ హాస్పిటల్ చుట్టురా చల్లి పేషెంట్ల ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నాము. ఎవరైనా బెగ్గర్స్ వచ్చిన వారిని వదిలివేయకుండా వారికీ మెరుగైన ట్రీట్మెంట్ అందించి వారిని వెంటనే మెడిసిన్ ఇచ్చి మరియు కాపాడుకుంటున్నాం.

**డాక్టర్ వరుణ్ నాయక్ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి మేనేజర్**




బ్లీచింగ్ పౌడర్ వేసి ఎప్పటికప్పుడు వాషింగ్లను టాయిలెట్స్ ను శుభ్రంగా ఉంచడం



మా భార్యకి నాకు మధ్య గొడవ అయింది చిన్న గొడవ వల్ల మా వైపు పాయిజన్ తీసుకుంది. వెంటనే ఆమెను 108 అంబులెన్స్ ద్వారా సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చాము వెంటనే ఇక్కడ ఆమెకు తీసుకున్న పాయిజన్ ను కక్కిపించారు. ట్రీట్మెంట్ స్టార్ట్ చేసి ఆమెను మళ్లీ నార్మల్ పొజిషన్ తీసుకొచ్చారు. 48 గంటల వరకు ఆమెకు వాటర్ తాగొద్దన్నారు. ఆమె కండిషన్ బట్టి ట్రీట్మెంట్ చేసి తర్వాత లైట్ వెయిట్ ఫుడ్ తీసుకోవాలని చెప్పారు.

**తుపాకి రవి ఎర్రగొండ విలేజ్ టేక్మాల్ మండలం మెదక్ జిల్లా**



ఎలాంటి కేసులు వచ్చిన వెంబడే రియాక్ట్ అయ్యి వారికి తగ్గ ట్రీట్మెంట్ స్టార్ట్ చేస్తాము వారిని మళ్లీ నార్మల్ పొజిషన్ తీసుకొచ్చే విధంగా కృషి చేస్తాము ఎన్నో ఆక్సిడెంట్ కేసులు వస్తాయి కుట్లు వేస్తాము. పాయిజన్ కేసులు కూడా వస్తాయి వారిని వెంటనే రిక్వేరీ చేసే విధంగా కృషి చేస్తాము. రకరకాల బాధలతో ఇబ్బందులతో ఇక్కడికి వస్తారు ప్రతి ఒక్కరికి అన్ని విధాల సహకరించి ట్రీట్మెంట్ ఇస్తాము.

**డి .శ్రీనివాస్ పేషంట్ కేర్ సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి**



మాది బొడిశెట్టిపల్లి గ్రామం మునిపల్లి మండలం సంగారెడ్డి జిల్లా.
మా కూతురు రాధిక కు మెడ పైన నీరు గడ్డ అయింది అయితే సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా ఇక్కడ వెంటనే ఆమెకు సర్జరీ చేసి నీరు గడలను తొలగించారు ప్రస్తుతం ఆమె కోలుకుంటుంది. ప్రస్తుతం ఆమె ఐసీయూలో ఉంది. డాక్టర్లు ఎప్పటికప్పుడు ఆమెను పరిశీలించి ట్రీట్మెంట్స్ ఉన్నారు

# పేదలందరికీ ఆహార భద్రత కార్డులు కల్పించడమే ప్రభుత్వ ద్యేయం.

### సన్నబియ్యం పథకం పేదవారికి ఎంతో మేలు.

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





సత్యమేవ జయతే/టేక్మాల్ ఏప్రిల్ 09, ధనవంతులు తినే బియ్యమే పేదవాళ్ళు తినాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం చౌక ధరల దుకాణాల ద్వారా ఆహార భద్రత కార్డు దారులకు ఉచిత సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. బుధవారం మెదక్ జిల్లా టేక్మాల్ మండల పరిధిలో చంద్రు తండా గ్రామ పంచాయతీలో లంబాడా సామాజిక వర్గానికి చెందిన రమావత్ పీరియ ఇంట్లో ప్రభుత్వం అందించిన సన్నబియ్యం భోజనాన్ని వారి కుటుంబ సభ్యులు ఇతర జిల్లా అధికారులతో, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ భోజనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉగాదిన ప్రారంభించిన సన్నబియ్యం పంపిణీతో ఇలాంటి పేదవారికి ఎంతో మేలు కలుగుతుందని తెలిపారు. సన్నబియ్యంతో భోజనం సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. పేదలందరికీ పూర్తి స్థాయిలో ఆహార భద్రత కల్పించడమే ద్యేయంగా ప్రజా ప్రభుత్వం ఆహార భద్రతా కార్డు దారులకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీతో పేదవారి కళ్ళలో ఆనందాన్ని స్వయంగా చూశానని కలెక్టర్ అన్నారు. సన్నబియ్యం లబ్దిదారుని కుటుంబ సభ్యులతో కలిసి సహపంక్తి భోజనం చేయడం చాలా సంతోషంగా ఉందని, సంతృప్తి ఇచ్చిందని అన్నారు. భోజన అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, రమావత్ పీరియ కుటుంబ సభ్యులకు శాలువా బహుకరించి స్వీట్స్ అందజేశారు. కుటుంబ సభ్యుల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నామని తెలిపారు. జిల్లాలోని అన్ని చౌక ధరల దుకాణాలకు సన్నబియ్యం స్టాకు చేరినట్లు తెలిపారు. ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య,తాసిల్దార్ తులసిరాం, ఎంపీడీవో విటల్ అధికారులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలి. సిపిఎం డిమాండ్ సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్....



### సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్....

సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలకు వ్యతిరేకంగా బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తా లో నిరసన వ్యక్తం చేశారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్ లో ముడి చమురు ధరలు 2024 నుంచి తగ్గాయని ఇటీవలి కాలంలో అవి మరింత తగ్గాయని కానీ కేంద్ర ప్రభుత్వం ఒకేసారి సిలిండర్ పై 50 రూపాయలను పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడం దేనికి సంకేతమని ప్రశ్నించారు ప్రభుత్వ నిర్ణయం వల్ల సబ్సిడీ సబ్సిడీయేతర వినియోగదారులపై తీవ్ర ప్రభావం పడనున్నదని ఆవేదన వ్యక్తం చేశారు పెరిగే గ్యాస్ ధరల ప్రభావం మిగతా నిత్యవసర వస్తు ధరల పై కూడా పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక సంక్షోభ భయంతో ప్రజలు అల్లాడుతుంటే ఉపాధి పెంచి ధరలను తగ్గించాల్సింది పోయి,కేంద్రం గ్యాస్ ధరలను పెంచి ప్రజలపై భారాలను వేస్తున్నదని విమర్శించారు ఇప్పటికే ప్రజలకు ఉపాధి లేక ఆదాయం లేక నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలతో ఇబ్బందులు పడుతు వారి కొనుగోలు శక్తి క్షీణించిందని ధరలు పెంచుకుంటూ పోతే వారు జీవనం ఎలా సాధ్యమని ప్రశ్నించారు కేంద్ర ప్రభుత్వం పెట్టుబడుదారులకు లక్షల కోట్లు రుణాలు రాయితీలుగా ఇచ్చి ఆ భారాన్ని పేద ప్రజలపై మోపుతున్నదని విమర్శించారు పెరిగిన గ్యాస్ ధరల వల్ల మహిళలపై తీవ్ర ప్రభావం పడుతుందని నారి శక్తి గురించి బీరాలు పలికే కేంద్ర పెద్దలు మహిళల గోడు కనిపించడం లేదా అని ప్రశ్నించారు వికారాబాద్ జిల్లాలో ప్రస్తుతం సిలిండర్ ధర రూ.900 గా ఉందని, 50పెరగడంతో రోజుకు సుమారు 950 సిలిండర్ లను గృహ వినియోగదారులు వినియోగిస్తున్నారని దీనివల్ల నెలకు జిల్లా ప్రజలపై అదనంగా భారం పడుతుందని కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా జిల్లా ప్రజలు కూడా ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు సతీష్ నవీన్, నాయకులు శ్రీనివాస్ యాదయ్య జంగయ్య రాములు జంగయ్య వెంకట్ వెంకటయ్య గోపాల్ అలవేలు ఆంజలయ్య మొహమ్మద్ అల్లీ, తదితరులు పాల్గొన్నారు

## హెచ్‌సీయూలో మరో జింక మృత్యువాత..



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మరో జింక మృత్యువాత పడింది. బుధవారం రాత్రి 7 గంటల సమయంలో కుక్కల దాడిలో జింక మృతి చెందింది. 100 ఎకరాల్లో చెట్లని కొట్టివేయడం వల్ల ఆవాసం లేక బయటకు వచ్చిన జింకను కుక్కలు కరిచి చంపాయి. ఒకవైపు వరుసగా జింకలు చనిపోతుంటే మరోవైపు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అంటూ కాంగ్రెస్ సర్కార్ బుకాయిస్తున్న సంగతి తెలిసిందే. మూగజీవుల ప్రాణాలు తీస్తున్న రాక్షస ప్రభుత్వమని విద్యార్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

ఈ నెల 5వ తేదీన జింకపై కుక్కలు దాడి చేసి చంపిన సంగతి తెలిసిందే. ఒళ్లు గగుర్పొడిచేల ఆ జింకపై కుక్కలు దాడి చేసి తీవ్రంగా కరిచాయి. దేహాన్ని రెండుగా చీల్చాయి. ఈ దాడిలో కూన అక్కడికక్కడే మరణించింది. ఈ విషాదం ఏప్రిల్ 5న హెచ్‌సీయూలో బయటపడింది. రెండుగా చీలి ఉన్న జింక దేహాన్ని చూసి హెచ్‌సీయూ విద్యార్థులు, పర్యావరణ, జంతు ప్రేమికుల హృదయం తల్లడిల్లింది. ఇంకా ఎన్ని మూగజీవాల ప్రాణాలు పోవాలని పర్యావరణ, జంతు ప్రేమికులు ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నారు.

## నవజ్యోతి హ్యూమన్ రైట్స్ హెడ్ ఆఫీస్ మార్చి ఓపెన్ చేయడమైనది




సత్యమేవ జయతే - నంద్యాల నంద్యాల : నవజ్యోతి హ్యూమన్ రైట్స్ హెడ్ ఆఫీస్ కొన్ని కారణాల వలన నంద్యాల బొగ్గులైన్ ప్రాంతం నుండి నంద్యాల సంజీవ నగర్ లోని రామాలయము బ్యాక్ సైడ్ మర్చి ఓపెన్ చేయడముయినది ఈ కార్యక్రమానికి విచ్చేసిన అ సంస్థ అధినేత శ్రీ పల్ల బాల మద్దిలేటి బాలు గారు మాట్లాడుతూ

అన్యాయము జరిగిన బాధితులు న్యాయము కోసము నవజ్యోతి హ్యూమన్ రైట్స్ కార్యాలయన్ని ఆశ్రంచి న్యాయ సహాయము పొందగాలని కోరుచున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ఆ సంస్థ సభ్యులు నంద్యాల జిల్లా ప్రసిడెంట్ దమాల నాగేంద్రుడు

నంద్యాల జిల్లావైస్ ప్రసిడెంట్ జిట్టా శ్యామలమ్మా నంద్యాల జిల్లాఈ సి. మెంబెర్ దూదేకుల హుశేనమ్మ కర్నూల్ జిల్లా ఈ సి మెంబెర్స్ శీలం సాయిబాబు చూరారి రామప్రకాష్ కుస్వ చూరారి మాయదేవి అనుగోర్ నిరాజ్ కుస్వ సీమాదేవి కుస్వ మొదలగు వారు పాల్లోన్నారు.

## పి. జె.కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం.. ముఖ్య అతిథిగా జగద్గిరిగుట ఇన్స్పెక్టర్ కె.నరసింహ.





కుత్బుల్లాపూర్, ఎప్రిల్ 09, సత్యమేవ జయతే ప్రతినిధి :-వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలకు చల్లటి త్రాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో పి. జె. కుటీరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం కైలాష్ హిల్స్ కమాన్ వద్ద ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జగద్గిరిగుట్ట సిఐ కే. నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజల దాహార్తిని తీర్చడమే లక్ష్యంగా ఏర్పాటు చేసిన చలివేంద్రం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఎస్. ఐ.అప్పారావు మాట్లాడుతూ యువత సమాజిక సేవా కార్యక్రమాల్లో ముందుండాలని, ఇలాంటి సామాజిక సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా పిజి కుటీరం ఫౌండేషన్ సభ్యుల సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు వాసాల సాయితేజ, ముత్యపాగ శ్రీశైలం,నామా మోహన్, శ్రీకాంత్, ప్రవీణ్ రెడ్డి, దుర్గా తో పాటు ధాత రంజిత్ రెడ్డి, స్థానిక విలేకరులు వాసాల బాలరాజ్, ఎల్లంపల్లి నర్సింహులు, రాగాల ఆనంద్, జెల్ల శివ, గోపిశెట్టి అనిల్, సోమిరెడ్డి,బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులైన తల్లీ తల్లిదండ్రులకు రక్షణ కల్పించాలి

### యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ



సత్యమేవ జయతే/హత్నూర: మండలంలో గతకొద్దికాలం నుండీ తల్లిదండ్రులపై కన్నాకొడుకులే కాల యముడిలగ ప్రణాలు తీయాడానికైనా వెనుకడంలేదని యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ ఆవేదన వ్యక్తంచేశారు.

నవమాసాలు మోసి కానిపెంచి ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులపైనె రాక్షసత్వన్ని చూపిస్తూన్నారని అన్నారు. ఎండ అనక వన అనక కాయకస్టము చేసి సంపాదించిన ఆస్తిపై కన్నీసిన కసాయి కొడుకులు కోడండ్లు వృద్ధ తల్లిదండ్రులపై మమకరన్ని మరిచిపోయి కన్నా పేగుబంధాన్ని మారిసి బుక్కెడు బువ్వ పెట్టకూడా ప్రతిరోజు మనోవేదనకుగురిజేస్తూ భయపెడుతూ ఉన్నా ఆస్తిని కొడుకుల పేరున రాయాలని తల్లిదంరులను కొడుతూ చివరికీ ప్రాణాలు తీయాడానికైన వెనుకడుతలేరని ఆవేదన చెంద్యారు. దాడికి గురైనా వృద్ధా తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రాయించిన వారికి బరోస కల్పించడంలెదని ఈ వయసులో మా బాధలు ఎవరికీ చెప్పుకోవాలని బోరున విలపిస్తున్నారు ఇప్పటికైనా పోలీసులను ఆశ్రాయించిన వృద్ధులకు రక్షణ కల్పించి దాడులకు పాల్పడ్డ కొడుకులాపై చాట్టా పరమైన కఠినచైర్యలు తీసుకొని తల్లిదండ్రులకుపై కొడుకులకు కౌన్సిలింగ్ కల్పించి ప్రేమ ఆప్యాయలతో ఆనందంగా ఉండేవిదంగా ప్రోత్సాహించాలని పోలీస్ యంత్రాంగాన్ని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యం అర్ పీ యస్ మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ చిలఫ్ చెడ్ మండల ఇంచార్జీ ఆశనోళ్ల దుర్గదాస్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## నెలరోజులుగా గ్రామంలో వీధిలైట్లు వెయ్యకుండా, మోరీలు తియ్యకుండా ఇబ్బందులు గురిచేస్తున్న పంచాయతీ కార్య దర్శి....



.సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. దారుర్ మండల్ మున్నూరు సోమవారం పంచాయతీ కార్యదర్శి రామ్ బీహార్ ను వెంటనే సస్పెండ్ చేయాలి.సిపిఎం కేవీపీస్ నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ ధరూర్ మండల పరిధిలోని మున్నూరు సోమవారం గ్రామంలో గత నెలరోజులుగా మున్నూరు సోమరం గ్రామంలో వీధిలైట్లు వెయ్యాలని మోరీలు తీయాలని అనేకసార్లు మొరపెట్టుకున్న మండల అధికారులకు ఫిర్యాదు చేసిన, పంచాయతీ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన, పట్టించుకోకుండా నాపై దిక్కున చోట చెప్పుకోండి అంటూ నన్ను ఎవడు ఏమి చేయలేడు అంటూ బెదిరిస్తున్న పంచాయతీ కార్యదర్శి రామ్ బీహార్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కొత్త కొత్త కార్యదర్శిని నియమించాలని, కులవి వక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్, సిపి ఎం నాయకులు ప్రభుత్వానికి డిమాండ్ చేస్తూ నిరసన చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు యాదయ్య జంగయ్య, కెవిపిఎస్ నాయకులు దశరథ నర్సింలు రాములు వెంకట్ రాములు బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు

## నూతన వదువరులను ఆశీర్వదించిన వికారాబాద్ టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అర్ధ సుధాకర్ రెడ్డి...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ మున్సిపల్ లో జరిగిన వివిధ వివాహది శుభాకార్యలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అర్ధ. సుధాకర్ రెడ్డి వారితో పాటు పట్టణ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రెడ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు

## వికారాబాద్ లో ప్రధాన తనిఖీలు చేసిన పోలీసులు ...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. వికారాబాద్ జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి ఆదేశాలకు జిల్లా బీడీ టీం డాగ్ స్క్వాడ్ అధికారులు వికారాబాద్ పట్టణంలో ముఖ్య ప్రాంతాలైన రైల్వే స్టేషన్ బస్టాండ్ మార్కెట్లో తనిఖీలు నిర్వహించారు ఈ సందర్భంగా ఎస్పీ నారాయణరెడ్డి మాట్లాడుతూ శాంతి భద్రత పరిరక్షణలో తనిఖీలు నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## చింతల మనేపల్లి మండలం, కర్జవెల్లి గ్రామ పంచాయితీ రైతులతో బీఆర్ఎస్ పార్టీ నాయకులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ గారు రైతులతో సమావేశమయ్యారు.



సత్యమేవ జయతే – సిర్పూర్ కాగజ్నగర్ సిర్పూర్ కాగజ్నగర్ : ఫారెస్ట్ అధికారులు, పోడు భూములను దున్నుకోవడానికి అడ్డగిస్తున్నారని రైతులు తెలిపారు.
కేసిఆర్ గారి ప్రభుత్వం ఇచ్చిన పట్ట భూములను సైతం ఆదివాసులను వ్యవసాయం చేసుకోకుండా అడ్డు పడుతున్నారని తెలిపారు.
రెట్కతులు భయ పడవద్దని, ఇలాంటి సమస్య సిర్పూర్ నియోజకవర్గం వ్యాప్తంగా రెట్కతులు ఎదుర్కుంటున్నారని,
నందిగూడ, పాపాన్పేట్, లాంటి గ్రామాలలో ఈ సమస్యకు పరిష్కారం చూపమని, డా.ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ సార్ తెలిపారు.
రైతులను వారి ప్రధాన జీవనాధారమైన వ్యవసాయం చేసుకోకుండా ఇబ్బంది సరికాదన్నారు.
రైతుల అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోమని, తర్వాత జరిగే పర్యావసనాలకు బాధ్యులం కాదని ఆర్ఎస్పి గారు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గోమాసే లంహంచు,
నాయకులు కాశీపక రాజు, రామాటేంకి నవీన్, మహిళా నాయకులు తాండ్ర వరలక్ష్మి అక్క గారు, కార్యకర్తలు, రెట్కతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

### సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట

హైదరాబాద్ : సీనియర్ ఐఏఎస్ ఆఫీసర్ రోనాల్డ్ రోస్‌కు క్యాట్‌లో ఊరట లభించింది. రోనాల్డ్ రోస్ తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం రోనాల్డ్ రోస్.. ఏపీ ప్రభుత్వంలో ఆర్థిక శాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. ఇక తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యే ముందు రోనాల్డ్ రోస్.. విద్యుత్ శాఖ కార్యదర్శిగా కొనసాగారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం.. కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని ఐఏఎస్ అధికారులను గతేడాది అక్టోబర్‌లో డీవోపీటీ ఆదేశించిన సంగతి తెలిసిందే. ఈ ఉత్తర్వులపై క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఆయా ఐఏఎస్‌లకు ఊరట దక్కలేదు. దీంతో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రోస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. వెంటనే ఏపీలో రిపోర్ట్ చేశారు. మొత్తానికి ఏడు నెలల తర్వాత క్యాట్‌లో రోనాల్డ్ రోస్‌కు ఊరట దక్కింది. తెలంగాణలోనే కొనసాగేలా క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఉద్యమ పార్టీకి 25ఏళ్ళు పూర్తి.

**ఉద్యమ పార్టీకి 25ఏళ్ళు పూర్తి.**

- **తెలంగాణా ప్రజల గుండెల్లో కేసీఆర్**
- **భవిష్యత్ బిఆర్ఎస్ పార్టీ దే**
- **బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయండి.**
- **బిఆర్ఎస్ నాయకులతో కలసి రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరణ**
- **సుంకె రవిశంకర్ మాజీ ఎమ్మెల్యే**



సత్యమేవ జయతే – కరీంనగర్
కరీంనగర్ : గంగాధర:బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అన్నారు.
బుధవారం నియోజకవర్గంలోని గంగాధర మండలం మధురనగర్ శుభమస్తు పంక్షన్ హాల్ లో జరిగిన నియోజకవర్గ స్థాయి బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.
నీరు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా 25 ఏళ్ల క్రితం, తెలంగాణ రాష్ట్ర సమితి ఆవిర్భవించిందన్నారు. కేసీఆర్ ఆధ్వర్యంలో స్వరాష్ట్రం కోసం అలుపెరుగని పోరాటాలు చేసిందన్నారు. మిలియన్ మార్చ్,
సకల జనుల సమ్మెతో కేంద్రాన్ని కదిలించిందన్నారు.
రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ పునర్ నిర్మాణంలో భాగంగా టీఆర్ఎస్, బీఆర్ఎస్‌గా ఆవిర్భవించిందన్నారు.
ప్రతి గడపకు సంక్షేమ పథకాలు అందించాలనే లక్ష్యంతో అనేక విప్లవాత్మకమైన మార్పులు తీసుకువచ్చిందని,
రైతులకు, బడుగు, బలహీనవర్గాలకు, దళితులకు ఎన్నో పథకాలు ప్రవేశ పెట్టిందన్నారు.
దేశంలోనే తెలంగాణను అగ్రగామి రాష్ట్రంగా నిలిపిన ఘనత కేసీఆర్‌దన్నారు.
ఎల్కతుర్తిలో ఈ నెల 27న జరుగనున్న రజతోత్సవ సభలో కేసీఆర్ తెలంగాణ ప్రజలకు భవిష్యత్ గుర్తించి దిశానిర్దేశం చేయనున్నారని, సభకు తరలి వెళ్లేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేస్తున్నామని అన్నారు. బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు అన్ని వర్గాల ప్రజలతో భాగస్వామ్యం చేసి వేలాదిగా సభకు తరలి వెళ్ళి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని నాయకులూ వీర్ల వేంకటెశ్వర్ రావు .కొంకటి శేఖర్ .నాగి శేఖర్ .ఏనుగు రవీందర్ రెడ్డి .ఆరు మండలాల బిఆర్ఎస్ అధ్యక్షులు, బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాసర త్రిపుల్ ఐటీలో కాంట్రాక్ట్ అధ్యాపకుల సంచలన నిర్ణయం..

**మూకుమ్మడి రాజీనామా**




సత్యమేవ జయతే – బసర
బాసర : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బాసరలోని త్రిపుల్ ఐటీ కాంట్రాక్ట్ అధ్యాపకులు సంచలన నిర్ణయం తీసుకున్నారు. టీచింగ్ కాకుండా తాము అదనపు బాధ్యతలు చేయలేమంటూ రాజీనామాలను వీసీకి సమర్పించారు.
తెలంగాణ ప్రభుత్వ జీవో 21పై వ్యతిరేకత వ్యక్తం చేస్తూ, ఆర్జీయూకేటీ బాసరలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లు బుధవారం సంచలన నిర్ణయం తీసుకున్నారు. అదనపు బాధ్యతలను స్వీకరించలేమని తేల్చిచెప్పారు. గత కొన్ని సంవత్సరాలుగా టీచింగ్ తో పాటు పరిపాలనా బాధ్యతలు కూడా నిర్వర్తిస్తూ, విశ్వవిద్యాలయ అభివృద్ధికి తమ వంతు కృషి చేశారు. అయినప్పటికీ, వారి సేవలకు గుర్తింపు లేకపోవడమే కాకుండా, క్రమబద్ధీకరణకు సంబంధించి ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. తాము న్యాయమైన డిమాండ్లను సంవత్సరాలుగా వినిపిస్తూనే ఉన్నాం. కానీ ఇప్పటివరకు ప్రభుత్వ స్పందన శూన్యం. ఈ పరిస్థితుల్లో అదనపు బాధ్యతలు నిర్వహించడం అన్యాయం. అందుకే ఈ రాజీనామా ఒక్కటే మాకు మిగిలిన మార్గం. అని అధ్యాపకులు ఆవేదన వ్యక్తం చేశారు.

# 27 న ఛలో వరంగల్ సభను విజయవంతం చేయాలి : మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్




సత్యమేవ జయతే – మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ : బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనను ప్రజలు మరోసారి కోరుకుంటున్నారని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పాలమూరు జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయం లో పార్టీ రజతోత్సవ సభ పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ తో కలిసి వాల్ రైటింగ్ ను ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ తెలంగాణ రాష్ట్రం కోసం ఏర్పాటైన పార్టీ అని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో పదేళ్లు రాష్ట్రం సర్వోతోముఖాభివృద్ధి జరిగిందన్నారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యులుగా ఉన్న సమయంలోనే కేసీఆర్ తెలంగాణ సాధించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ మోసపూరిత హామీలతో అధికారంలోకి వచ్చి ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమయ్యిందని ఆరోపించారు. ప్రతిపక్ష పార్టీగా ప్రజల సమస్యలపైన బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని, ప్రభుత్వాన్ని నిలదీస్తుందని పేర్కొన్నారు. ఈ నెల 27 న వరంగల్ లో జరిగే రజతోత్సవ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, నాయకులు, కార్యకర్తలు తరలి రావాలని పిలుపు ఇచ్చారు. షాద్ నగర్ మాజీ శాసన సభ్యులు అంజయ్య యాదవ్ మాట్లాడుతూ రాజకీయంగానే తెలంగాణ వస్తుందనే ఆలోచనతో బీఆర్ఎస్ పార్టీ పెట్టి గాంధేయ పద్దతిలో కేసీఆర్ పోరాటం చేసి తెలంగాణను సాధించారని వెల్లడించారు.
కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, ముడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఆంజనేయులు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గణేష్, మహబూబ్ నగర్ మండల అధ్యక్షులు దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు సాయిలు యాదవు, గిరిధర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవకాంత్, శ్రీకాంత్ రెడ్డి, శరత్, జావేద్ తదితరులు పాల్గొన్నారు.



# తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన తరగతులు దశాబ్దాలుగా రాజకీయంగా, ఆర్థికంగా, విద్యా పరంగా తీవ్రమైన అన్యాయాలను ఎదుర్కొంటున్నారు.



సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : రాజకీయ అవకాశాలలో సరైన ప్రాతినిధ్యం లేకపోవడం, ఆర్థిక వనరులపై అసమాన పంపిణీ, విద్యా సంస్థల్లో అవకాశాల కొరత వంటి సమస్యలు బీసీ సామాజిక వర్గాలను వెనుకబాటుకు గురిచేస్తున్నాయి. ఈ అన్యాయాలు కేవలం వ్యక్తిగత సమస్యలు కాదు, సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం పోరాడాల్సిన సామూహిక బాధ్యతగా మారాయి.

ఈ నేపథ్యంలో, తెలంగాణ బీసీ జేఏసీ మలిదశ బీసీ ఉద్యమాన్ని నిర్మించే దిశగా అడుగులు వేస్తోంది. ఈ ఉద్యమం లక్ష్యం - తెలంగాణలో వెనుకబడిన తరగతులకు రాజకీయ శక్తిని, ఆర్థిక స్థిరత్వాన్ని, విద్యా అవకాశాలను సమకూర్చడం ద్వారా సమాజంలో వారి సరైన స్థానాన్ని సాధించడం. ఈ ఉద్యమం ద్వారా బీసీ సమాజానికి చెందిన ప్రతి వ్యక్తి తమ హక్కుల కోసం గళం విప్పేలా చైతన్యం కల్పించడమే మా ప్రధాన ఉద్దేశం.

ఈ లక్ష్య సాధన కోసం, తెలంగాణ బీసీ జేఏసీ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమ నిర్మాణ కార్యక్రమాలను చేపడుతోంది. ఈ కార్యక్రమాల్లో భాగంగా:

జిల్లా స్థాయి సమావేశాలు: ప్రతి జిల్లాలో బీసీ సంఘాలు, సమూహాలు, ప్రజలతో చర్చలు జరిపి ఉద్యమ బలోపేతానికి కార్యాచరణ రూపొందించడం.

చైతన్య ర్యాలీలు: గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలపై అవగాహన కల్పించడం.

నాయకత్వ నిర్మాణం: జిల్లా అధ్యక్షులు, కన్వీనర్లు, నియోజకవర్గ బాధ్యుల నియామకాల ద్వారా బలమైన సంస్థాగత నిర్మాణం.

తెలంగాణ రాష్ట్రంలో బలమైన బీసీ ఉద్యమానికి బీజం వేయడం కోసం, మేము ప్రజలందరినీ ఈ ఉద్యమంలో భాగస్వాములుగా చేయాలని కోరుతున్నాము. రాజకీయ పక్షాలకు అతీతంగా, సామాజిక న్యాయం కోసం ఏకమై పోరాడే సమయం ఆసన్నమైంది. తెలంగాణ బీసీ జేఏసీ ఈ పోరాటంలో ముందుండి నడుస్తుంది.

# కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష ఎస్సీ, ఎస్టీలంటే..? : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్ : రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. విద్యావ్యవస్థను గాలికి వదిలేసిన సీఎం రేవంత్ రెడ్డిపై నిప్పులు చెరిగారు. బెస్ట్ అవెలబుల్ స్కూళ్లను రేవంత్ రెడ్డి నిర్లక్ష్యం చేస్తున్నారని ఆర్ఎస్పీ ఘాటుగా స్పందించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎందుకింత వివక్ష ఎస్సీ ఎస్టీలంటే..? అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు. యంగ్ ఇండియా సమీకృత గురుకులాల పేరుతో రూ. 26 వేల కోట్లు ఖర్చు చేస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. విద్యా శాఖకు రూ. 23 వేల కోట్లు కేటాయించింది. మరి బెస్ట్ అవైలబుల్ స్కూళ్లకు కోసం కనీసం రూ. 100 కోట్లు ఇవ్వలేరా? రేవంత్ గారు మీ మనుమలు, మనువరాళ్లు చదివినట్టు ఈ పేద బిడ్డలు మంచి చదువు చదవొద్దా..? 25 వేల మంది పిల్లల బంగారు భవితను ఆగం చేయాలని చూస్తే ఊరుకోం అని రేవంత్ రెడ్డిని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు.

# మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు : హరీశ్‌రావు

మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారు : ఎ ్ హ ా రీ శ ్ ర ా వ ు

సత్యమేవ జయతే - సంగారెడ్డి సంగారెడ్డి : రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ పాలన రావాలని ప్రజలు కోరుకుంటున్నారని మాజీ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనతో ప్రజలు విసుగు చెందుతున్నారని పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రేవంత్ రెడ్డి పాలన సగం సగం ఆగమాగం. ఏది చూసినా సగం సగం అంతా ఆగమాగం. మూసీ మూసీ అన్నాడు మూడున్నర నెలలకే ఎల్లేలుకల పడ్డడు. హైడ్రా హైడ్రా అని ఆర్నెల్లు ఉరికిండు వెల్లకిలబడ్డాడు. దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి పంద్రాగస్టు కల్లా రుణమాఫీ చేస్తామని చెప్పి చేయలేదు. రిజిస్ట్రేషన్ ఆఫీస్‌లో ఈగలు కొట్టుకునే పరిస్థితి ఏర్పడింది. కాంపౌండ్‌లో గిరాకి లేదు, రిజిస్ట్రేషన్ ఆఫీసులకు ఆదాయం లేదు. కెసిఆర్ పాలనలో రియల్ ఎస్టేట్ పెరుగుడే పెరుగుడు.. రేవంత్ రెడ్డి పాలనలో దిగుడే దిగుడు. ఏమన్నంటే ఆర్ఆర్ టాక్స్. మెట్రో రైల్ వద్దన్నాడు, ఫార్మాసిటీ వద్దన్నాడు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ఎటువంటి తెలంగాణను రేవంత్ రెడ్డి ఎట్లా చేస్తున్నాడు. పటాన్‌చెరు ఇండస్ట్రియల్ ఏరియాలో వారానికి రెండు రోజులు పవర్ హాలిడే వచ్చేది. కేసీఆర్ వచ్చాక పవర్ హాలిడేలు ఎత్తేసి 24 గంటలు నాణ్యమైన విద్యుత్ ఇచ్చాడు. దేశానికి నెంబర్ వన్‌గా తెలంగాణ తీర్చిదిద్దింది కేసీఆర్. కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలు తెలంగాణ నుండి బియ్యాన్ని మాకు అమ్మండి అని అడిగేవారు.

దేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా తెలంగాణను తీర్చిదిద్దారు కేసీఆర్. మళ్ళీ బీఆర్ఎస్ రావాలి కేసీఆర్ రావాలని ప్రజలు కోరుకుంటున్నారు.ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు, గౌరవం లభించే విధంగా ఆ బాధ్యత నేను తీసుకుంటాను. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను పార్టీ కాపాడుకుంటుంది. ఏప్రిల్ 27 వరంగల్ మీటింగ్ ను విజయవంతం చేయాలని, పటాన్‌చెరు నియోజకవర్గం నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు కదిలి రావాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పిలుపునిచ్చారు.

\- తెలంగాణను కేసీఆర్ నిలబెట్టారు.. రేవంత్ రెడ్డి పడగొట్టారు : హరీశ్‌రావు

తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ఈ రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలబెడితే.. ప్రస్తుతం సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణను పడగొట్టిండు అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు.

ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. రాష్ట్ర జీఎస్టీ ఆదాయం పూర్తిగా తగ్గిపోయింది. కేసీఆర్ ఉన్నప్పుడు ప్రతి సంవత్సరం 12 శాతం జీఎస్టీ వృద్ధిరేటు ఉండేది. దేశ జీఎస్టీ కంటే సగానికి తెలంగాణ జిఎస్టి వృద్ధిరేటు పడిపోయింది. దేశం 10 శాతం జీఎస్టీ వృద్ధిరేటు సాధిస్తే తెలంగాణ కేవలం 5 శాతం మాత్రమే వృద్ధిరేటు సాధించింది. కేసీఆర్ ఉన్నప్పుడు దేశ జిఎస్టి వృద్ధి రేటు కంటే ఎప్పుడూ ఎక్కువగానే ఉన్నాం తప్ప తక్కువగా లేం అని హరీశ్‌రావు

గుర్తు



చేశారు.కేసీఆర్ చెట్లు పెడితే రేవంత్ రెడ్డి వాటిని నరుకుతున్నాడు. మొన్న అగ్రికల్చర్ యూనివర్సిటీలో 100 ఎకరాల భూమి తీసుకొని అక్కడ చెట్లని నరికేసిండు. నిన్న హెచ్ సీయు భూముల్లో 400 ఎకరాల అడవుల్లోనూ నరికి మూగజీవుల పాపం కట్టుకున్నాడు. ఏం పాపం చేశాయని మూగజీవాల ఉసురు పోసుకుంటున్నావు రేవంత్ రెడ్డి. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టాడు రేవంత్ రెడ్డి. ఒక చిన్న పిల్ల వాళ్ళ నాన్న కొనిచ్చిన వాటర్ బాటిల్ తీసుకొని వస్తాను అన్నా వినకుండా ఇల్లును కూలగొట్టారు అని హరీశ్‌రావు పేర్కొన్నారు.జీవో 58,59 కింద ఇదే పటాన్‌చెరు నియోజకవర్గంలో వేల మంది పేదలకు పట్టాలు పంపిణీ చేశాం. ఈరోజు రేవంత్ రెడ్డి వచ్చాక 58, 59 జీవో బంద్ పెట్టిండు. పైసలు కట్టినోళ్లకు కూడా పట్టాలు ఇవ్వడం లేదు. రైతుబంధు కేసీఆర్ 10,000 ఇస్తుండు నేనొస్తే 15,000 ఇస్తానన్నాడు. కొండ నాలుకకు మందు ఇస్తే ఉన్న నాలుక పోయినట్టు అయింది. 15,000 కాదు కదా కేసీఆర్ ఇచ్చిన 10,000కి కూడా ఇప్పుడు దిక్కులేదు. వానకాలం రైతుబంధు, యాసంగి రైతుబంధు 40 పైసలు మందమేసి 60 పైసలు ఎగ్గొట్టిండు. వానకాలం రైతుబంధు 9,000 కోట్లు, యాసంగి రైతుబంధు 5,000 కోట్లు.. రెండు కలిపితే 14 వేల కోట్లను రైతుబంధు కింద రేవంత్ రెడ్డి ఎగ్గొట్టిండు అని హరీశ్‌రావు మండిపడ్డారు.రుణమాఫీ అసలు ఇయ్యాల్సింది 49 వేల కోట్లు, అసెంబ్లీలో చెప్పింది 31 వేల కోట్లు, ఇచ్చింది 15, 16 వేల కోట్లు కూడా లేదు.వానకాలం యాసంగికి ఎగ్గొట్టిన రైతుబంధు డబ్బులు 14,000 కోట్లు రుణమాఫీకి పెట్టిండు. 50 శాతం రుణమాఫీ కూడా కాలేదు, రైతుబంధు రాలే, 4000 పెన్షన్ రాలే, అక్కచెల్లెళ్లకు మహాలక్ష్మి పెన్షన్ రాలే. కేసీఆర్ ఎన్నికల హామీ ఇవ్వకపోయినా 13 లక్షల పేదింటి ఆడపిల్లల కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి చెక్కులు అందించారు. ఇప్పుడు పెళ్లయి పిల్లలు పుట్టినా కల్యాణ లక్ష్మి చెక్కు లేదు తులం బంగారం పూసే లేదు అని హరీశ్‌రావు విమర్శించారు.

\- కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష : హరీశ్‌రావు

కేసీఆర్‌ది సాగు భాష అయితే.. రేవంత్ రెడ్డిది చావు భాష అని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ ఇంచార్జి ఆదర్శ్ రెడ్డి పాదయాత్ర అనంతరం సిద్ధి వినాయక దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి మాజీ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. ఈ రోజు రాష్ట్రమంతా కూడా కేసీఆర్ వైపు చూస్తున్నది. ఏడాది పాలనలో ప్రజలకు పాలేవో నీళ్ళేవో అర్థం అయిపోయింది. రేవంత్ రెడ్డివి మాటలు తప్ప చేతలు లేవు అన్నది ప్రజలకు అర్థమయిపోయింది. రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని అయినా నెరవేర్చారా.? నో ఎల్ఆర్ఎస్ అని అన్నారు కానీ ఇప్పుడు ఎల్ఆర్ఎస్ ముక్కుపిండి వసూలు చేస్తున్నారు. మేము వస్తే ఫార్మాసిటీ భూములన్ని రైతులకు వాపసిస్తామని అన్నారు. ఇప్పుడేమో 16 వేల ఎకరాలు ఫార్మా సిటీ కోసం స్వీకరిస్తామని ప్రకటించారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.

కేసీఆర్‌ది సాగు భాష అయితే రేవంత్ రెడ్డిది చావు భాష. కేసీఆర్ ఎప్పుడు మాట్లాడిన మిషన్ కాకతీయ కింద చెరువులు బాగు చేయాలి అనేది. ప్రాజెక్టుల నిర్మాణం చేసి రైతులకు నీళ్లు అందించాలని చెప్పేది. రేవంత్ రెడ్డి మాట్లాడితే పేగులు మెడలో వేసుకుంటా, తొక్కుతా చంపుతా తొడలదర కొడతా ఇలాంటి భాష రేవంత్ రెడ్డిది. ఢిల్లీలో కూడా రేవంత్ రెడ్డి పని అయిపోయింది. ఢిల్లీలో బిసి సభకు రాహుల్ గాంధీని తీసుకొని వస్తా పార్లమెంట్‌లో బిల్లు ఆమోదింపజేస్తా అని అన్నాడు. వీళ్ళ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ ఢిల్లీలో ఉండి కూడా ధర్నాకు రాలేదు. రాహుల్ గాంధీ, సోనియాగాంధీ మరుసటి రోజు రేవంత్ రెడ్డి లేకుండా పిసిసి అధ్యక్షులతో ఉపముఖ్యమంత్రితో ఫోటోలు దిగారు అని హరీశ్‌రావు గుర్తు చేశారు.ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మొన్న ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు. హెచ్‌సీయూ విద్యార్థుల మీద పెట్టిన కేసులు ఎత్తేస్తున్నామని ప్రకటించారు. ఈ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి ఆదేశించిందట ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటారంట. ముఖ్యమంత్రి హోంమంత్రి రేవంత్ రెడ్డి కేసులు పెడితే ఉపముఖ్యమంత్రి కేసులు ఉపసంహరించుకుంటాడు అంట. ఇదేమి రాజ్యం. తోక కుక్క నాడిస్తున్నదా కుక్క తోక నాడిస్తున్నదా అర్థం కావడం లేదు. రేవంత్ రెడ్డి పెట్టింది తప్పుడు కేసులని ఉపముఖ్యమంత్రి బట్టి భట్టి విక్రమార్క చెప్పినట్టే కదా..? హెచ్‌సీయూ విద్యార్థులపై అక్రమంగా కేసులు పెట్టారు అని విడుదల చేసినట్టే కదా..? అక్రమ కేసులో పెట్టినందుకు రాష్ట్ర హోం మంత్రిగా ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి హెచ్‌సీయూ విద్యార్థులకు క్షమాపణ చెప్పాలి అని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

# గురుకుల ఉద్యోగులకు జీతాలు ఎప్పుడిస్తారు..? రేవంత్ రెడ్డికి ఆర్ఎస్పీ సూటి ప్రశ్న




సత్యమేవ జయతే - హైదరాబాద్ హైదరాబాద్ : ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నామని ప్రగ్భలాలు పలుకుతున్న సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్ లీడర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. గురుకుల ఉద్యోగులకు జీతాలు ఎప్పుడిస్తారు..? అని రేవంత్ రెడ్డిని నిలదీశారు. ఇవాళ ఏప్రిల్ 9. నేటికి అన్ని సంక్షేమ గురుకులాల్లో పనిచేసే వేలాదిమంది ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేదని ఉద్యోగులు హాహాకారాలు చేస్తున్నారు. వాళ్లకు డీఏ అరియర్లు రాలేదు..! వాళ్ల కుటుంబాలు ఎట్ల బతకాలి..? ప్రభుత్వ సంక్షేమ కోచింగ్ సెంటర్లలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు గత రెండు నెలలుగా వేతనాలు అందలేదు. ఇట్లయితే పిల్లల భవిష్యత్ ఎట్ల బాగుపడుతది? ఒకటో తారీఖున జీతం వేస్తానన్న మాట ఎక్కడ పోయింది.. రేవంత్ రెడ్డి అని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ప్రశ్నించారు.

# భయ విమోచన దినాన్ని విజయవంతం చేద్దాం... - భీమ్ దిక్ష ముగింపుకు వేలాదిగా తరలిదాం



సత్యమేవ జయతే - నగర్కర్నూల్ నగర్కర్నూల్ : ఈ నెల 13న రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి చౌరస్తాలో జరిగే భీమ్ దీక్ష ముగింపు సభకు వేలాదిగా తరలి రావాలని సీనియర్ స్వేరో దుబ్బ నాగేష్ జంగిలి నిరంజన్ దుబ్బ నగేష్ ఆర్ఎస్పీ ఫౌండేషన్ అశ్విని కుమార్ దోబ్బల భాస్కర్ పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని గిరిజన భవన్ లో జరిగిన మండల స్థాయి స్వేరోస్ విస్తృత సమావేశంలో వారు మాట్లాడుతూ స్వేరోస్ పౌండర్ చైర్మన్ డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ జ్ఞాన సమాజ నిర్మాణం కోసం నిరంతరం విచ్చేస్తున్నారని వారు పేర్కొన్నారు. భీమ్ దీక్ష ముగింపు సభలో భాగంగా భయ విమోచన దినం కార్యక్రమం ఉంటుందని వారన్నారు. భయ నిర్మూలన జరిగితేనే అనగారిన వర్గాల అభ్యున్నతి సాధ్యమవుతుందని వారి సందర్భంగా అన్నారు. తలకొండపల్లి చౌరస్తాలో జరిగే భీమ్ దీక్ష ముగింపు సమావేశానికి భారీ బహిరంగ సభకు రాష్ట్ర నలుమూలల నుంచి స్వేరో నాయకులు హాజరవుతున్నారని మండల కేంద్రం నుంచి భారీగా తరలిరావాలని వారి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో స్వేరో నాయకులు రాజు ప్రభాకర్ రవి రామా అర్జున్ కొండల్ శంకర్ ప్రభాకర్ మహేష్ పలు గ్రామాల స్వేరో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వికారాబాద్ లో హోటల్ బేకరీలలోని తనిఖీ చేసిన వికారాబాద్ మున్సిపల్ అధికారులు...





సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.. మున్సిపల్ ఆదేశాల మేరకు కమీషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ సర్క్యులర్ తేదీ 26.03.2025 ప్రకారం వికారాబాద్ పట్టణంలోని పలు హోటల్స్, బేకరీలలోని తిను బండరాలను మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు బుధవారం రోజున పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని ఆహారం కల్తీ జరిగితే సహించేది లేదని,కల్తీ ఆహారం అమ్మితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.వికారాబాద్ పట్టణంలోని బాలాజీ శంకర్‌లాల్ స్వీట్ హౌస్ ల నుండి రూ.2500/- గణేష్ స్వీట్ హౌస్ నుండి 500/- చార్మినార్ టీ ప్యాలెస్ నుండి 500/- శ్రీ బేకర్స్ కు 2500/-, శ్రీ బాలాజీ శ్రావణ్ కుమార్ కు 2000/- బాలాజీ తారా చంద్ 3000/- మొత్తం రూ.11,000/- జరిమానా విధించడం జరిగిందని అన్నారు. మంచి ఆయిల్ వాడి వంటలు వండాలని,ప్రమాదకరమైన ఫుడ్ కలర్స్ వాడొద్దని ఐఎస్ఐ ముద్ర ఉన్న వాటర్ బాటిల్స్ మాత్రమే హోటల్స్ లో అమ్మాలని సూచించడం జరిగిందన్నారు.ఎవ్వరు కూడా ప్లాస్టిక్ కవర్లు వినియోగించరాదని,అమ్మవద్దని తెలియజేసారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంచార్జి శానిటరీ ఇన్స్పెక్టర్, ఏసుదాసు, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్, జవాన్లు శంకర్,వినోద్ కుమార్,చెన్నయ్య,రాజు,ఆశయ్య,సిబ్బంది ,జనార్దన్ తదితరులు ఉన్నారు.

## వేసవి సీజన్‌లో పుచ్చకాయలను విడిచిపెట్టకుండా తినాల్సిందే.. ఎందుకంటే..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
వేసవి కాలంలో అందరూ చల్లని పదార్థాలను తింటుంటారు. వేసవి తాపం నుంచి తట్టుకోవాలంటే కచ్చితంగా చలువ చేసే ఆహారాలను తినాలి. వేసవి వచ్చిందంటే మనకు ముందుగా గుర్తుకు వచ్చేది పుచ్చకాయలు. ఈ సీజన్ లో మనకు ఈ పండ్లు ఎక్కడ చూసినా కనిపిస్తూనే ఉంటాయి. పుచ్చకాయలను చాలా మంది నేరుగా అలాగే తింటారు. కొందరు జ్యూస్, సలాడ్స్ వంటివి తయారు చేసి తీసుకుంటారు. పుచ్చకాయలను మనం ఎలా తిన్నా సరే మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలే కలుగుతాయి. వేసవి సీజన్‌లో కచ్చితంగా రోజూ పుచ్చకాయలను తినాలి. ఇవి మన శరీరానికి చేసే మేలు అంతా ఇంతా కాదు. పుచ్చకాయలను తినడం వల్ల అనేక పోషకాలు కూడా లభిస్తాయి. వీటిని రోజూ ఒక కప్పు మోతాదులో తిన్నా చాలు ఎంతో మేలు కలుగుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు.

బరువు తగ్గుతారు..

100 గ్రాముల పుచ్చకాయలను తింటే కేవలం 16 క్యాలరీల శక్తి మాత్రమే లభిస్తుంది. అలాగే ప్రోటీన్లు 2 గ్రాములు, కార్బొహైడ్రేట్లు 3.3 గ్రాములు, కొవ్వులు 0.2 గ్రాములు, పీచు 0.6 గ్రాములు, సోడియం 27.3 మిల్లీగ్రాములు, పొటాషియం 160 మిల్లీగ్రాములు లభిస్తాయి. అలాగే ఈ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు కూడా అధికంగానే ఉంటాయి. ఫ్లేవనాయిడ్స్ సైతం సమృద్ధిగా లభిస్తాయి. పుచ్చకాయలను తింటే చాలా స్వల్ప మోతాదులో క్యాలరీలు లభిస్తాయి. కనుక బరువు తగ్గాలనుకునే వారికి ఇవి చక్కని ఆహారం అని చెప్పవచ్చు. వీటిని తింటే చాలా తక్కువగా క్యాలరీలు లభిస్తాయి. పైగా ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఆకలి కూడా వేయదు. దీని వల్ల బరువు తగ్గుతారు. అధిక బరువు ఉన్నవారు రోజూ ఈ పండ్లను తింటుంటే మేలు జరుగుతుంది.

గుండె, కిడ్నీల ఆరోగ్యానికి..

పుచ్చకాయల్లో అధికంగా ఉండే పొటాషియం మన శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్తం సాఫీగా ప్రసరణ అయ్యేలా చూస్తుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది. హైబీపీ ఉన్నవారు పుచ్చకాయలను రోజూ తింటే ఎంతో మేలు పొందవచ్చు. అలాగే మూత్రాశయ సమస్యలు, మూత్రాశయ ఇన్‌ఫెక్షన్లు, కిడ్నీ స్టోన్లు ఉన్నవారు ఈ కాయలను రోజూ తింటున్నా లేదా వీటి జ్యూస్‌ను తాగుతున్నా ఆయా సమస్యల నుంచి బయట పడవచ్చు. కిడ్నీలు క్లీన్ అవుతాయి. కిడ్నీల్లోని వ్యర్థాలు బయటకు పోతాయి. స్టోన్స్ కరిగిపోతాయి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉంటాయి. పుచ్చకాయల్లో ఉండే యాటీ ఆక్సిడెంట్లు ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో కణాలకు నష్టం జరగకుండా నివారించవచ్చు. దీని వల్ల క్యాన్సర్, హార్ట్ ఎటాక్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా అడ్డుకోవచ్చు.

వేసవి తాపం నుంచి ఉపశమనం..

వేసవిలో మన శరీరం సహజంగానే వేడిగా అవుతుంది. శరీరంలో వేడి పెరిగిపోతుంది. డీహైడ్రేషన్ బారిన పడతారు. శరీరంలోని ద్రవాలు త్వరగా బయటకు పోతాయి. కనుక ఈ సీజన్‌లో తప్పకుండా పుచ్చకాయను రోజూ తినాలి. ఇది శరీరంలోని వేడిని బయటకు పంపుతుంది. శరీరం చల్లగా ఉండేట్లు చూస్తుంది. వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ తగలకుండా సురక్షితంగా ఉండవచ్చు. వేసవిలో బయట తిరిగే వారి చర్మం కమిలిపోయినట్లు ఎర్రగా లేదా నల్లగా మారుతుంది. అలాంటి వారు రోజూ పుచ్చకాయలను తినాలి. దీంతో చర్మం సంరక్షించబడుతుంది. చర్మం రంగు మారకుండా ఉంటుంది. ఇలా పుచ్చకాయలను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. కాబట్టి వేసవి సీజన్‌లో మరిచిపోకుండా ఈ పండ్లను తినండి.

(నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

## డీజే సౌండ్.. బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై కేసు నమోదు



సత్యమేవ జయతే - హైదరాబాద్
హైదరాబాద్ : గోషామహల్ బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ నెల 6వ తేదీన శ్రీరామనవమి శోభాయాత్ర సందర్భంగా.. ఎమ్మెల్యే రాజాసింగ్ డీజే వినియోగించినందుకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌తో పాటు మరో ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు మంగళ్‌హాట్ పోలీసులు పేర్కొన్నారు.

డీజే సౌండ్స్ పరిమితికి మించి హై వాల్యూంలో పెట్టారని పోలీసులు తెలిపారు. ఇందుకోసం కనీసం పోలీసుల నుంచి ఎలాంటి అనుమతి తీసుకోలేదని పేర్కొన్నారు. ఇక శోభాయాత్ర సందర్భంగా పోలీసులను ఎమ్మెల్యేతో పాటు పలువురు నాయకులు అసభ్య పదజాలంతో దూషించారని గుర్తు చేశారు. ఎఫ్ఐఆర్‌లో రాజాసింగ్‌తో పాటు మాజీ మంత్రి ఆనంద్ సింగ్, ఎంపీ అభ్యర్థి భగవంత్ రావు పేర్లు నమోదు అయ్యాయి. నిర్వాహకులు ధ్వని నిబంధనలను పాటించడంలో విఫలమయ్యారని, దీనివల్ల ప్రజలకు అంతరాయం ఏర్పడిందని పోలీసులు తెలిపారు. ఈ కేసులో దర్యాప్తు కొనసాగుతోందని పోలీసులు పేర్కొన్నారు.

## మనవరాలి వయస్సున్న బాలికతో అసభ్యప్రవర్తన.. నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష

నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న బచ్చన్ ప్రసాద్ షా (64) ఓ ప్రైవేటు ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. 64 ఏళ్ల బచ్చన్ ప్రసాద్ విచక్షణ మరిచి తన పక్క ఇంట్లో ఉంటున్న మనవరాలి వయస్సున్న ఓ మైనర్ బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడు. బాలికపై అత్యాచారానికి ప్రయత్నించాడు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకున్న నాచారం పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. తర్వాత అతన్ని మేడ్చల్ మల్కాజ్‌గిరి పోక్సో కోర్టులో హాజరుపర్చారు. ఘటనపై విచారణ జరిపిన న్యాయస్థానం నిందితుడు బచ్చన్ ప్రసాద్ కు 20 ఏళ్ల జైలు శిక్షతోపాటు రూ.5000 జరిమానా విధించింది. వీటితో పాటు బాధిత కుటుంబసభ్యులకు రూ.5లక్షల పరిహారం అందేలా ఆదేశాలు జారీ చేసింది.

# రోజూ పచ్చి కొబ్బరిని తినడం అలవాటు చేసుకోండి.. ఎందుకంటే..?



సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
పూజలు లేదా ఇతర శుభ కార్యాలు జరిగినప్పుడు హిందువులు కొబ్బరికాయలను కొడుతుంటారు. ఆ తరువాత వాటిని నైవేద్యంగా పెట్టి తమ కోరికలను నెరవేర్చమని కోరుకుంటారు. అలాగే చాలా మంది ఇలాంటి కార్యక్రమాలకు కొబ్బరికాయలను ఉపయోగించకపోయినా తరచూ వంటల్లో మాత్రం కొబ్బరిని వేస్తుంటారు. కొందరు పచ్చి కొబ్బరిని వంటల్లో వేస్తే కొందరు ఎండు కొబ్బరిని వేస్తారు. కొబ్బరి వేస్తే వంటలకు మంచి రుచి, వాసన వస్తాయి. అయితే ఆరోగ్యపరంగా కొబ్బరి మనకు ఎన్నో ప్రయోజనాలను అందిస్తుంది. ఇందులో మన శరీరానికి కావల్సిన అనేక పోషకాలు ఉంటాయి. కొబ్బరిని రోజూ ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

జీర్ణ సమస్యలకు..

జీర్ణ సమస్యలతో బాధపడేవారికి కొబ్బరి ఔషధంగా పనిచేస్తుంది. రోజూ ఒక చిన్న పచ్చి కొబ్బరి ముక్కను కాస్త బెల్లంతో కలిపి రాత్రి పూట భోజనం చేసిన అనంతరం తింటుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణాశయం, పేగుల్లో ఉండే వ్యర్థాలు బయటకు పోతాయి. మలబద్దకం తగ్గుతుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణమవుతుంది. అజీర్తి తగ్గుతుంది. గ్యాస్ సమస్య నుంచి బయట పడవచ్చు. కొబ్బరిలో ఉండే ఫైబర్ జీర్ణ వ్యవస్థకు ఎంతో మేలు చేస్తుంది. రోజూ కొబ్బరిని తినలేకపోతే రాత్రి పూట నిద్రకు ముందు ఒక టీస్పూన్ కొబ్బరి నూనెను సేవించవచ్చు. ఇది కూడా జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది.

వేడి తగ్గేందుకు..

విరేచనాలు అయినప్పుడు కొబ్బరిని తింటే ఆ సమస్య నుంచి బయట పడవచ్చు. జీర్ణాశయంలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొబ్బరిలో పొటాషియం అధికంగా ఉంటుంది. ముఖ్యంగా పచ్చి కొబ్బరిలో ఇది కాస్త ఎక్కువగానే ఉంటుంది. ఇది రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. రక్త ప్రసరణ సరిగ్గా అయ్యేలా చూస్తుంది. దీంతో రక్త నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా నివారించవచ్చు. పచ్చి కొబ్బరిని వేసవిలో తింటే శరీరం చల్లగా ఉంటుంది. శరీరంలోని వేడి పోతుంది. కొబ్బరి మన శరీరానికి చలువ చేస్తుంది. కాబట్టి పచ్చి కొబ్బరిని వేసవిలో తినాలి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

మూత్రాశయ సమస్యలకు..

# యోగా, ఆయుర్వేదం కాకుండా పతంజలి సేవలు అందిస్తున్న రంగాలు

పతంజలి ఆయుర్వేద సంస్థ యోగా, ఆయుర్వేదం ద్వారా ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను ప్రోత్సహిస్తుంది. గ్రామీణాభివృద్ధి, రైతుల సాధికారత, ఉపాధి కల్పన, మూలికా వ్యవసాయం వంటి సామాజిక బాధ్యత కార్యక్రమాల ద్వారా సమాజానికి సేవ చేస్తోంది. విద్య, నైపుణ్యాభివృద్ధిలోనూ పతంజలి ముఖ్య పాత్ర పోషిస్తోంది.

యోగా, ఆయుర్వేద రంగంలో స్వామి రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణల పతంజలి ఆయుర్వేద ఇన్‌స్టిట్యూట్ ఆరోగ్యం, ఫిట్‌నెస్‌కు ఒక ప్రత్యేక గుర్తింపును సృష్టించింది. నేడు ఈ సంస్థ ఆయుర్వేద, మూలికా ఉత్పత్తులకు ప్రసిద్ధి చెందింది. పతంజలి కంపెనీ ఇప్పుడు సామాజిక బాధ్యత రంగంలో అనేక ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టింది. ఇది కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీలో భాగంగా సామాజిక పనులపై విస్తృతంగా దృష్టి సారిస్తోంది. పతంజలి కార్యక్రమాలు సామాన్య పేద ప్రజల ఆరోగ్యం, సామాజిక సంక్షేమం ప్రధాన లక్ష్యాన్ని మరింత ముందుకు తీసుకెళ్లాలా ఉన్నాయి. వెనుకబడిన వర్గాలకు సాధికారత కల్పించడం, క్రీడలు, కళల రంగంలో యువ ప్రతిభను ప్రోత్సహించడం, భారతదేశ గొప్ప వారసత్వమైన యోగా, ఆయుర్వేదాన్ని కాపాడటంపై ప్రాధాన్యత ఇస్తోంది.

ఆయుర్వేదం, యోగాత పాటు..

పతంజలి సంపూర్ణ ఆరోగ్యం కోసం ఆయుర్వేదం, యోగాను ప్రోత్సహిస్తుంది. దీని కింద, ఉచిత యోగా శిబిరాలు నిర్వహిస్తున్నారు. బాబా రామ్‌దేవ్ ఇండియా అంతటా ఉచిత యోగా శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఇది శారీరక, మానసిక ఆరోగ్యాన్ని ప్రోత్సహిస్తుంది. లక్షలాది మంది పాల్గొనేవారు ఒకే సమయంలో ఒకే ప్రదేశానికి వస్తారు. ఆయుర్వేద పరిశోధన రంగంలో, ఆ సంస్థ హరిద్వార్‌లోని పతంజలి పరిశోధన సంస్థ ద్వారా ఆయుర్వేద చికిత్సలు, శాస్త్రీయ పరిశోధనలపై శిక్షణ ఇస్తుంది.

గ్రామీణాభివృద్ధి, రైతు సాధికారత..

పతంజలి సంస్థ గ్రామ ప్రజలకు, రైతులకు మద్దతుగా




నిలుస్తోంది. ఈ ప్రణాళిక కింద, రైతులు సేంద్రీయ వ్యవసాయం చేసే విధంగా ప్రోత్సహిస్తున్నారు. అలాగే ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నారు. ఆధునిక వ్యవసాయం కోసం శిక్షణ, విత్తనాలు, వనరులను రైతులకు అందిస్తారు. ఈ సంస్థ రైతులకు వ్యవసాయ వస్తువులను సరసమైన ధరలకు అందిస్తుంది.

ఉపాధి కల్పన: పతంజలి సామాజిక కార్యక్రమాల రంగంలో ఇది ఒక ముఖ్యమైన అంశం. దీని కింద, పతంజలి గ్రామీణ ప్రాంతాల్లో తయారీ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. స్థానిక యువతకు ఉపాధి కల్పిస్తారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను కూడా బలోపేతం చేస్తుంది.

మూలికా వ్యవసాయ చొరవ: పతంజలి ఆయుర్వేద సంస్థాన్ ఔషధ మొక్కలు, మూలికలను పండించడానికి రైతులతో సహకరిస్తుంది. రైతుల ఆదాయాన్ని పెంచడం, వారి జీవితాలను సంతోషంగా ఉంచడం దీని లక్ష్యం. ఇవన్నీ కాకుండా, పతంజలి సంస్థ చొరవ ప్రశంసనీయమైన అనేక ఇతర రంగాలు ఉన్నాయి. ఉదాహరణకు, విద్య, నైపుణ్యాభివృద్ధి రంగంలో, పతంజలి ముఖ్యంగా అణగారిన వర్గాల అభివృద్ధిపై దృష్టి పెడుతుంది.

పాఠశాలలు, అవార్డులు

ప్రాచీన గురుకుల విధానంలో విద్యార్థులకు సంపూర్ణ విద్యను అందించడమే పతంజలి గురుకుల లక్ష్యం. నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కింద, పతంజలి ఫుడ్ ప్రాసెసింగ్, ఆయుర్వేదం, యోగా వంటి రంగాలలో శిక్షణా కార్యక్రమాలను నిర్వహిస్తుంది. దీనితో పాటు, రైతు సాధికారత, సేంద్రీయ వ్యవసాయం కోసం గోల్డెన్ పీకాక్ అవార్డు, ఆరోగ్య సంరక్షణ, విద్య రంగంలో ఇండియా సిఎస్ఆర్ ఇంపాక్ట్ అవార్డు, సంస్కృత పరిరక్షణ, ప్రచారంలో చేసిన కృషికి సంస్కృత సంవర్ధన్ అవార్డు కూడా ఇస్తున్నారు.



## ఎల్బీనగర్ కోర్టులో మోహన్ బాబుకు చుక్కెదురు

%నగరంలోని ఎల్బీ నగర్ కోర్టులో ప్రముఖ నటుడు మోహన్‌బాబుకు సంబంధించిన జలపల్లిలోని ఇంటి వివాదం కేసు మరోసారి చర్చనీయాంశమైంది. ఈ కేసులో గతంలో మోహన్‌బాబుకు అనుకూలంగా తీర్పు లభించినప్పటికీ, తాజాగా ఎల్బీ నగర్ కోర్టు ఆ తీర్పును కొట్టివేసింది. ఈ నిర్ణయంతో ఈ వివాదం మరోసారి వార్తల్లో నిలిచింది. జలపల్లిలోని ఒక ఇంటికి సంబంధించిన ఆస్తి తగాదా విషయం లో మోహన్ బాబు గతంలో కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో కోర్టు మోహన్ బాబు వాదనలను అంగీకరించి, ఆయనకు అనుకూలంగా తీర్పు ఇచ్చింది. అయితే, ఈ వ్యవహారంలో కొత్త సాక్ష్యాలు, ఆధారాలు బయటకు రావడంతో కేసు మళ్లీ తెరపైకి వచ్చింది. మోహన్ బాబు తరపున కేసు వాదిస్తున్న వారికి వ్యతిరేకంగా, న్యాయవాది మనోజ్ కొన్ని కీలక ఆధారాలను కోర్టు ముందు ప్రవేశపెట్టారు.కోర్టును తప్పుదోవ పట్టించే విధంగా మోహన్ బాబు తరపు న్యాయవాదులు వ్యవహరించారని, దీనికి సంబంధించిన సాక్ష్యాలను సమర్పించారని మనోజ్ వాదించారు. ఈ ఆధారాలను పరిశీలించిన ఎల్బీ నగర్ కోర్టు, గతంలో ఇచ్చిన తీర్పును పునఃపరిశీలనకు తీసుకుంది. ఈ కేసుపై మంగళవారం జరిగిన విచారణలో ఎల్బీ నగర్ కోర్టు గతంలో మోహన్ బాబుకు అనుకూలంగా ఇచ్చిన తీర్పును కొట్టివేసింది. కోర్టుకు సమర్పించిన కొత్త ఆధారాలు, సాక్ష్యాలు ఈ నిర్ణయానికి కారణమని తెలుస్తోంది. ఈ తీర్పుతో మోహన్‌బాబుకు ఊహించని ఎదురుదెబ్బ తగిలినట్లైంది. ఈ కేసులో మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే, తప్పిదానికి పాల్పడిన ఒక కోర్ట్ క్లర్క్‌పై ఎల్బీ నగర్ కోర్టు చర్యలు తీసుకుంది. కేసు వివరాలను సరిగ్గా నమోదు చేయకపోవడం లేదా తప్పుదోవ పట్టించే విధంగా వ్యవహరించడం వంటి అంశాలపై ఆ క్లర్క్‌కు మెమో జారీ చేసినట్లు తెలిసింది. మోహన్‌బాబు తరపు న్యాయవాదులు ఈ నిర్ణయాన్ని సవాలు చేస్తూ ఉన్నత కోర్టును ఆశ్రయించే అవకాశం ఉందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నా రు. అదే సమయంలో మనోజ్ తరపు వారు కేసును మరింత బలోపేతం చేసేందుకు అదనపు ఆధారాలను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

# ఉత్తమ ఇల్లాలు



**మణిభద్ర అగ్రహారంలో ఉండే దేవశర్మకు మతి చలించింది. 'అంతా విచిత్రమే' అని గొణుక్కుంటూ దేశాటన చేస్తుండేవాడు. అతనికి'అంతా దైవాధీనం', 'ఎవరికెవరూ లేరు' అని గొణుక్కునే మరో ఇద్దరు పిచ్చివాళ్లు తోడయ్యారు. దైవాధీనానికి అనుకోకుండా రాకుమారి మాలతితో పెళ్లయింది. ఆ తరువాత అడవిలో ఒక మర్రిచెట్టు వద్దనుంచి మాలతిని రక్షించారు వాళ్లు ముగ్గురూ."నాన్నా! ఎందుకలా చేశారు? దైవ సపర్య చేయాలని చెప్పి.. నన్ను అర్ధరాత్రివేళ చీకట్లో తీసుకువెళ్లింది అందుకా?! ఆవేళ జరిగింది పూజ కాదా?! నా పెళ్లా?! ఇలాంటి పరువు తక్కువ పని ఎందుకు చేశారు?!" తీవ్రంగా ప్రశ్నించింది మాలతి.సమాధానం చెప్పలేక తల దించుకున్నాడు మందపాలుడు. కూతురు అడిగిన ప్రశ్నకు సమాధానంగా తల్లి ఇలా చెప్పుకొచ్చింది.**

"నీ చిన్నతనంలో మన రాజ్యానికి విదేశాలనుంచి గొప్ప జ్యోతిషుడు వచ్చాడు. మీ నాన్నగారు నీ జాతకాన్ని ఆయనకు చూపించారు. ఆయన మనకు తెలియని భాషలో ఏదో రాసి ఇచ్చారు. అప్పుడు మీ నాన్నగారు ఆ భాష తెలిసిన ఒక పండితుణ్ని రప్పించి.. అందులో ఏముందో చదివించారు. అందులో నీ మొదటి భర్త పెళ్లినాడే మరణిస్తాడని, నీకు రెండోపెళ్లి తప్పదని రాసి ఉన్నది. నీకు వైధవ్యదోషం తప్పించేందుకే మీ నాన్నగారు ఆ పిచ్చివాడికిచ్చి నీకు మొదటి పెళ్లి జరిపించారు" అని చెప్పింది.ఇంతలోనే ఏమనిపించిందో ఏమో కానీ మహారాజు వైపు తిరిగి.."ఇప్పుడు జరిగింది చూస్తుంటే అంతా తారుమారుగా ఉంది. పోనీ మరోసారి ఆయనేం రాశారో చదివించకూడదా ప్రభూ!" అన్నది మహారాణి."నిజమే!" అంటూ మందపాలుడు అప్పటికప్పుడు ఆ భాష తెలిసిన మరో పండితుని కోసం కబురు చేశాడు.ఆ పండితుడు వచ్చి జాతక ఫలితాన్ని చదివాడు.

"ఇంతకుముందు చదివిన వారెవరో కానీ కొంచెం తికమక పడ్డట్లుగా ఉన్నారు మహారాజా! యువరాణిగారి భర్త చక్రవర్తి అవుతాడని ఇందులో రాసి ఉంది. రెండోసారి పెళ్లాడాలని ప్రయత్నించినవాడు వెనువెంటనే చస్తాడట" అన్నాడాయన."ఇది కూడా తప్పే! మొదటిసారి పెళ్లాడింది ఈ పిచ్చివాణ్ని. వీడు చక్రవర్తి అవుతాడా?!" విసుగ్గా అన్నాడు మందపాలుడు.

"చక్రవర్తి కాకపోయినా, వెర్రివాడయినా నా భర్తను నేను విడిచిపెట్టలేను. రెండోసారి మీరు జరిపింది నిజమైన పెళ్లి కాదు. నాన్నా! దయచేసి చెప్పండి.. ఈ ముగ్గురిలో నా భర్త ఎవరు?" దీనంగా అడిగింది మాలతి.మందపాలుడు అయోమయంగా ముఖం పెట్టాడు."అమ్మాయీ! ఆవేళ చీకటిలో నేను ముఖం సరిగా చూడలేదు. వాళ్లలో నిన్ను పెళ్లాడింది ఎవరో పోల్చుకోలేను. అయినా పిచ్చివాణ్ని వరించి నువ్వేం సుఖపడతావమ్మా?! హాయిగా మరో పెళ్లి చేసుకో. లేదంటే నువ్వు మాకు బరువు కాదు" అన్నాడు వేదనగా."వద్దు నాన్నగారూ! నేను నా భర్త ఎవరో తెలుసుకోవాలి. ఆయననే సేవించి నా జన్మ చరితార్థం చేసుకోవాలి".. దృఢంగా చెప్పింది మాలతి.ఆ తరువాత 'అంతా విచిత్రం, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అని ఎప్పుడూ పలికే ఆ పిచ్చివాళ్లు ముగ్గురినీ కోటలో ప్రవేశపెట్టారు. ఎందరో రాజవైద్యులు వారి పిచ్చి కుదర్చాలని ప్రయత్నిస్తున్నారు. రాకుమారిగా భోగాలు అనుభవించాల్సిన మాలతి, నారచీరలు ధరించి విరాగిణిలా మారి.. వాళ్లను సేవిస్తుండేది.కొంతకాలం బాగానే గడిచింది. ఒకరోజు తెల్లవారేసరికి ఆ ముగ్గురూ కోటలోనుంచి మాయమయ్యారు. విరాగిణిగా మారిన మాలతి కూడా ఎవరికీ తెలియకుండా వాళ్లను వెతుక్కుంటూ బయలుదేరింది.అనేక గ్రామాల్లో సంచరించి, ఎన్నో కష్టాలు భరించిన తరువాత.. ఆమె కృషి ఫలించింది. ఒక గ్రామంలో వాళ్లు ముగ్గురినీ ఆమె కనుక్కున్నది. మళ్లీ వాళ్లకు సేవలు చేయడంలో నిమగ్నమైంది. ఆ గ్రామంలోని ప్రజలే ఆ ముగ్గురికీ ఆహారం సమకూర్చి పెడుతుండేవారు.

అలా ఉండగా ఒకసారి ఆ గ్రామానికి.. దేశాటనలో ఉన్న భట్టి విక్రమార్కులు వచ్చారు. ఆ పిచ్చివాళ్లను, మాలతిని చూసి.. అసలు సంగతేమిటో తెలుసుకోవడానికి వాకబు చేయసాగారు.

"అమ్మాయీ! నిన్ను చూస్తుంటే గొప్పింటి బిడ్డలా ఉన్నావు. నీకింత కష్టం ఎందుకు వచ్చింది?! వీరు విక్రమార్క మహారాజులవారు వీరితో చెప్పుకో అమ్మా!" అన్నాడు భట్టి.

విక్రమార్కునికి మరోసారి నమస్కారం చేసి..

"మహాప్రభూ! నేను నా కష్టాన్ని ఎవరితోనూ చెప్పాలని అనుకోలేదు. కానీ, మీరు నా తండ్రిలాంటి వారు. మీతో చెప్పకుండా ఉండటం మంచిది కాదు కనుక, చెబుతున్నాను" అంటూ మాలతి తన కథనంతా వివరంగా చెప్పింది. పూర్తయిన తరువాత..

"ప్రభూ! వీళ్లు ముగ్గురిలో నా భర్త ఎవరో మీరే నిరూపించి చెప్పాలి" అని కోరింది.

"అమ్మాయీ! నీ కష్టాన్ని తొలగించకుండా మేం ఉజ్జయినికి తిరిగి పోయేది లేదు" అని విక్రమార్కుడు అభయమిచ్చాడు.

**ఆ ముగ్గురినీ తేరిపార చూసి..**

"ప్రభూ! వీళ్లను చూస్తే కులీనుల్లా ఉన్నారు. సామాన్యులు మాత్రం కాదు. ముఖ్యంగా దైవాధీనాన్ని ఎక్కడో చూసినట్లుంది. కానీ, ఎందుకు వీళ్లిలా పిచ్చివాళ్లుగా మారారో తెలుసుకుంటే తప్ప ఈ చిక్కుముడి విడిపోదు" అన్నాడు భట్టి."పోనీ ఒక్కసారి వాళ్లనే పలకరించి చూడకూడదా?!" అన్నాడు చిరునవ్వు చిందిస్తూ విక్రమార్కుడు.

భట్టి వాళ్లతో మాట్లాడాలని ప్రయత్నించాడు. కానీ, వాళ్లు ముగ్గురూ అదే పాత పాట పాడారు. 'అంతా విచిత్రమే, అంతా దైవాధీనం, ఎవరికెవరూ లేరు' అన్న మూడు మాటలూ తప్ప మరో మాట లేదు.

"ఈ మాటలకు ఏదో అర్థం ఉండకపోదు. పిచ్చి పట్టేంతగా వీళ్ల మనసులు చెదిరిపోయిన తరువాతే ఈ మాటలు పుట్టి ఉంటాయి. అవేమిటో కనుక్కోవాలి" అన్నాడు భట్టి.

విక్రమార్కుడు తల ఊపాడు. అప్పటినుంచి ఆ ముగ్గురూ ఎక్కడికి వెళ్తే అక్కడికి మాలతితో పాటుగా భట్టి విక్రమార్కులు కూడా అనుసరిస్తూ వెళ్లసాగారు. కొంతకాలానికి వారంతా జయంతమనే పట్టణానికి చేరుకున్నారు.

అక్కడికి చేరిన రెండోరోజునే రాజవీధిలో పెద్ద కోలాహలం బయల్దేరింది. పట్టణాన్నేలే బలవర్ధన రాజుకు సంతానం లేదు. అందువల్ల ఆయన తన వారసుణ్ని ఎంపిక చేయడానికి గానూ.. పట్టపుటేనుగుకు బంగారు కలశాన్ని, పూలదండను ఇచ్చి పంపాడు. ఆ ఏనుగు కలశంలోని నీటిని ఎవరిపై అభిషేకించి, పూలదండ వేస్తుందో.. వాళ్లే ఆ రాజ్యానికి తదుపరి రాజు అవుతాడు.

ఏనుగు ఎన్నిక చేయబోతున్నదనే సరికి పట్టణంలో ఉండే కొందరు పౌరులకు ఆశ పుట్టింది. ఆ ఏనుగును మాయచేసి దండ వేయించుకోవాలని ప్రయత్నించ సాగారు. ఎవరెన్ని ప్రయత్నాలు చేసినా ఏనుగు వారినెవరినీ ఎన్నిక చేయలేదు. సరాసరి దైవాధీనం వద్దకు పోయింది. అతడి శిరస్సుపై కలశ జలాన్ని పోసి, మెడలో మాల వేసింది. రాజభటులు వచ్చి, అంబారీ ఎక్కమని ప్రార్థించారు. కానీ, అతడు వాళ్ల మాటలేమీ పట్టించుకోలేదు. ఎప్పటిలాగానే 'అంతా దైవాధీనం' అంటూ కూర్చున్నాడు.

సంగతి తెలిసి, బలవర్ధనుడు హతాశుడయ్యాడు.

"మరోసారి ఏనుగును సిద్ధం చేయండి. మరొకరిని ఎంపిక చేస్తుందేమో చూద్దాం" అని ఆజ్ఞాపించాడు.

కానీ, భటులు తెచ్చిన వర్తమానాన్ని విన్న తరువాత అప్పటివరకు కొలువులోనే ఉన్న విజయవర్ధనుడు అనే వ్యక్తి పైకి లేచాడు.

"ఆయన ఎక్కడున్నాడో నాకు చూపించండి" అంటూ దారి తీశాడు.

దూరం నుంచే చేతులు జోడించి.. "భూపాలదేవ చక్రవర్తీ జయము జయము!" అని దైవాధీనాన్ని పిలిచాడు.

అతనిలో మాత్రం ఏ కదలికా లేదు.

అప్పుడు విజయవర్ధనుడు ఒక పద్యం చదివాడు. ఆ పద్యానికి అర్థం ఏమిటంటే..

"ఓ భూపాలదేవ చక్రవర్తీ! ఆడవారిలో చెడ్డగుణాలను ఏకరవు పెట్టడం గొప్పతనం అనిపించుకోదు. ఉత్తములైన స్త్రీలవల్లే ఈ లోకంలో ధర్మం పాలించబడుతున్నది. ఇక్కడ బంధాలు %--% బాంధవ్యాలు అన్నీ దైవాధీనమే! కానీ, నిజానికి ఎవరికి ఎవరూ లేరు. సముద్రంలో కెరటాల్లా సంసారంలో కూడా కష్టసుఖాలు కలుగుతుంటాయి. వీటన్నిటినీ చూస్తూ కర్మగతిని అనుసరించి పోవడమే తప్ప.. ఒక్క నిట్టూర్పు విడిచి వైరాగ్యాన్ని తెచ్చుకునేందుకు కూడా మానవునికి స్వాతంత్ర్యం లేదు. ఈ విషయాన్ని గుర్తెరిగి ప్రజలను చక్కగా పాలించి, కీర్తి గడించు"

.. ఈ పద్యం విజయవర్ధనుని నోటివెంట వస్తూనే దైవాధీనానికి పిచ్చి కుదిరిపోయింది. వెంటనే తన మంత్రిని చేరుకుని..

"విజయవర్ధనా! కుశలమా?" అని అడిగాడు.

దైవాధీనంతోపాటు దేవశర్మ, 'ఎవరికెవరూ లేరు' కూడా ఒకేసారి మామూలు వాళ్లయ్యారు.

జరుగుతున్నదంతా చూస్తూ మాలతి, భట్టి విక్రమార్కులు ఆశ్చర్యపోయారు. దూరాన నిల్చుని చూస్తున్న పౌరులకు కూడా ఏ విషయమూ సరిగా అర్థం కాలేదు.

**అప్పుడు విక్రమార్కుడు..**

"భూపాలదేవా! మీ విజయవర్ధనుల వారు చదివిన పద్యంలో 'ఉత్తములైన స్త్రీలవల్లనే లోకంలో ధర్మం రక్షించబడుతున్నది' అని చెప్పారు. ఆ ఉత్తమ స్త్రీ ఇదిగో.. ఈమె పేరు మాలతి. మీ ఇల్లాలు" అన్నాడు.

మాలతి తన భర్తకు నమస్కారం చేసింది. భూపాల దేవుడు ఆమెను స్వీకరించాడు. ఆ తరువాత తాను పిచ్చివాడిగా ఎలా మారాడో స్వయంగా వివరించాడు.

"నేను రాజ్యానికి వచ్చిన చాలాకాలం తరువాత కూడా వివాహం చేసుకోలేదు. పిల్లల కోసమైనా పెళ్లి చేసుకోమని మా విజయవర్ధనుడు ఎప్పుడూ హెచ్చరించేవాడు. కానీ, నేనతని మాటలు లెక్క చేయలేదు. పైగా ఆడవాళ్లు దుష్టులనీ, వాళ్ల మనసులు ఎప్పుడెలా మారిపోతాయో చెప్పలేమని, వాళ్ల సాంగత్యంలో మగవాడు పూర్తిగా చెడిపోతాడని వాదించేవాణ్ని. నన్ను ఒప్పించడానికి విజయవర్ధనుడు ఎన్నెన్నో ప్రయత్నాలు చేసేవాడు.

ఒకరోజున గొప్ప సిద్ధపురుషుణ్ని తీసుకువచ్చాడు. ఆయనతో కూడా చాలాసేపు వాదించాను. చివరికాయన..

'దైవాధీనమై నడిచే జగత్తులో పురుషప్రయత్నం నామమాత్రమే' అన్నాడు. ఇందాకా విజయవర్ధనుడు చదివిన పద్యాన్ని చదివి వెళ్లిపోయాడు. నేనాయన వట్టి వెర్రివాడని అనుకున్నాను.ఆ రాత్రి నేను నిద్రిస్తుండగా ఏదో ఒక మహాశక్తి నా చేయి పట్టుకుని లేపింది. నన్ను చాలాదూరం నడిపించింది. ఎంతసేపు నడిచానో నాకే తెలియదు. తెల్లవారి చూసేసరికి మానవ మాత్రులెవరూ ఒక్కరాత్రిలో నడవలేనంత దూరం వచ్చేశానని అర్థమైంది. దైవమంటూ ఒకటి ఉంటే ఆ వేళ నన్ను చేయిపట్టుకుని నడిపించిందే అయి ఉంటుందని అనిపించింది. అప్పటినుంచి అంతా దైవాధీనం అన్నమాటనే తలుచుకుంటూ ఉండిపోయాను" అని చెప్పాడు.

"మీరు మాయమైన తరువాత, ఆ సిద్ధపురుషుడే నాకు ఆ పద్యాన్ని చదివితే మీరు బాగవుతారని చెప్పాడు మహారాజా! దానివల్లనే మిమ్మల్ని, మన రాజ్యాన్ని కాపాడుకోగలిగాను" అన్నాడు విజయవర్ధనుడు.

ఆ తర్వాత దేవశర్మ తాను 'అంతా విచిత్రమే' అంటూ ఉండిపోవడానికి మూలమైన కథను వినిపించాడు. ఆ తరువాత వంతు.. 'ఎవరికెవరూ లేరు' అని పలికే వ్యక్తిది. ఆయన అసలుపేరు నవకుబేరుడు. గొప్ప వర్తకుడు. బహుకుటుంబీకుడు.

వార్ధక్యదశ సమీపిస్తున్నా కుటుంబం కోసమే డబ్బు కూడబెట్టేవాడు. బీదసాదలకు దానధర్మాలు చేసేవాడు కాదు. డబ్బు ఖర్చయిపోతుందని పుణ్యకార్యాలకు దూరంగా ఉండేవాడు. కాశీ రామేశ్వరాలు చూసిన పాపాన పోలేదు.

"భూపాలదేవునిలాగే నాకు కూడా ఒక సిద్ధపురుషుని వల్ల జ్ఞానోదయమైంది. ఏ కుటుంబం కోసమైతే నేను పిసినారిగా బతుకుతున్నానో.. ఆ కుటుంబంలో ఏ ఒక్కరికీ తమ ప్రాణాలకంటే నేను ఎక్కువ కాదని అర్థమయ్యేలా ఆయన చేశాడు. దాంతో అప్పటినుంచి 'ఎవరికెవరూ లేరు' అన్నమాటలనే తారకమంత్రంగా భావిస్తూ బతుకుతున్నాను" అని నవకుబేరుడు తన కథ వినిపించాడు.

మాలతి జాతకం నిజమైంది. చక్రవర్తి అయిన భూపాలదేవుడే ఆమెకు భర్తగా లభించాడు. అదనంగా లభించిన జయంతరాజ్యాన్ని భూపాలదేవుడు తన మిత్రులిద్దరికీ బహుమానంగా సమర్పించాడు. ఉత్తమురాలైన మరో స్త్రీని పెళ్లాడి దేవశర్మ రాజయ్యాడు. నవకుబేరుడు అతనికి మంత్రిగా స్థిరపడ్డాడు. ఉత్తములైన స్త్రీలవల్లనే ఈ లోకంలో ధర్మం ఇంకా నిలబడుతున్నదని సందేశమిచ్చి.. భట్టి విక్రమార్కులు ఉజ్జయినికి ప్రయాణమయ్యారు.

# చిన్న సైకిల్



చింటూ చిన్న సైకిల్ కావాలని ఎన్నిసార్లు అడిగినప్పటికీ వాళ్ల నాన్న చిన్న సైకిల్ కొనివ్వకపోగా చివాట్లు పెట్టేవారు.'చిన్నోడు అడుగుతున్నాడు. సైకిల్ కొనివ్వచ్చు కదా!' అని చింటూ వాళ్ళ అమ్మ అంటే.. 'వాడు ఇంకా చిన్నవాడే కదా! వాడికప్పుడే సైకిల్ ఎందుకూ..? నువ్వూ వాడికి వంత పాడతావు' అని కసురుకునేవారు.'చిన్నప్పుడే కదండీ, చిన్న సైకిల్ తొక్కేది! పెద్దయితే పెద్ద సైకిలో, పెద్ద మోటార్ సైకిల్‌నో నడుపుతాడు' అని చింటూ వాళ్ళ అమ్మ అనేది.'ఆహా! నడుపుతాడు పెద్ద సైకిల్, పెద్ద మోటార్ సైకిల్' అని వెటకారంగా అనేవాడు చింటూ వాళ్ళ నాన్న.

ఆదివారం నాడు చింటూ ఇంట్లో ఉన్న పెద్ద సైకిల్ తీసుకుని, ఊరి పొలిమేరవైపు తోసుకొని వెళ్ళసాగాడు. అంతలోనే తోటి స్నేహితులు చిన్న సైకిల్ మీద 'రరు రరు' మంటూ దూసుకుని, చింటూని దాటుకొని, వెళ్ల సాగారు.చింటూ చిన్నబోయి పెడల్ మీద కాలు వేశాడు. అంతే సైకిల్ చైన్ ఊడిపోయింది! చింటూ ఎంత ప్రయత్నించినప్పటికీ, చైను పెట్టడం కుదరడం లేదు చింటూ చేతులకంతా నల్లగా ఆయిల్ మరకలు అంటుకున్నాయి.

ఇంతలో విజరు అనే కుర్రాడు వచ్చాడు చింటూని ఏమైందని అడిగి, సైకిల్ స్టాండ్ వేసి చిన్న కట్టెపుల్ల సహాయంతో చిటికెలో చైన్ పెట్టేశాడు. అప్పుడు చింటూకి వాళ్ళ నాన్న కారు డ్రైవర్ కావడం కారుకు స్వయంగా తనే టైర్లు మార్చుకోవడం, కారును రిపేరు చేసుకోవడం కళ్ళ ముందు కదలాడింది. నెమ్మదిగా పెద్ద సైకిల్ తోసుకొని, ఇంటికి వచ్చి, జాగ్రత్తగా సైకిల్ స్టాండ్ వేసి, శుభ్రంగా తుడవ సాగాడు.'చూశారా! చింటూ పెద్ద సైకిల్ ఎంత పండులాగా ఉంచుకుంటున్నాడో' అంది చింటూ వాళ్ళ అమ్మ. 'అవునవును' అని చిరునవ్వు నవ్వాడు చింటూ వాళ్ళనాన్న.'నాన్న గేర్ కేస్ అంటే ఏంటి?' అని ఆరాగా అడిగాడు చింటూ. వెంటనే వాళ్లనాన్న సైకిల్ దగ్గరకొచ్చి, గేర్ కేసును చూపించారు. 'మరి మడ్గర్ అంటే?' అని మళ్ళీ అడిగాడు చింటూ. తండ్రి చూపించారు. అలాగే సైకిల్లో అన్ని భాగాలను, వస్తువులను చింటూ వాళ్ళ నాన్నను అడిగి మరీ తెలుసుకున్నాడు. వాళ్ళ నాన్న కూడా విసుక్కోకుండా వివరంగా చెప్పారు.ఆ రోజు సంక్రాంతి పండుగ. పొద్దునే చింటూని వాళ్ళ నాన్న పిలిచి 'ఇదిగో' అంటూ కీ చైన్ ఇచ్చారు.

'దేనిది నాన్న!' అంటూ ఆశ్చర్యంగా అడిగాడు చింటూ. 'నీ చిన్న సైకిల్‌ది.' అన్నారు వాళ్ళ నాన్న.

'నిజమా!' అని చింటూ ఎగిరి గంతేశాడు. 'నిజమే చింటూ నీకు ఇప్పుడు సైకిల్ తొక్కడమే కాదు, సైకిల్‌ను శుభ్రంగా ఉంచుకోవడం, జాగ్రత్తగా వాడుకోవడం కూడా వచ్చింది. మనిషికి ఏదైనా గాయమైతే డాక్టర్ దగ్గరికి వెళ్లే లోపలే ప్రథమ చికిత్సగా గాయాన్ని కడిగి, పసుపు రాయడం, గాయం తీవ్రతను బట్టి కట్టు కట్టడం చేయాలి. అలాగే సైకిల్‌కు ఎప్పుడైనా, ఏదైనా పోయినా మనం బాగు చేసుకునేలా ఉండాలి. ఆ నేర్పు నీకిప్పుడు వచ్చింది. అందుకే ఇప్పుడు నీకు చిన్న సైకిల్ కొనిచ్చాను' అని అసలు విషయం చెప్పారు చింటూ వాళ్ళ నాన్న.

# ఉత్తమ పొదుపు

**రామాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో రాము ఐదో తరగతి చదువుతున్నాడు. ఆ రోజు ప్రధానోపాధ్యాయులు ప్రార్థనా సమావేశంలో "చూడండి పిల్లలూ! మన దేశ రక్షణ కోసం కాశ్మీర్ సరిహద్దుల్లో, చలిని లెక్క చేయక, సుఖాన్నీ వదిలేసి, అయిన వాళ్లందరికీ దూరంగా ఉంటూ మన దేశాన్ని కాపలా కాస్తున్న మన సైనికులను ముష్కరులు నిర్ధాక్షిణ్యంగా, నిష్కారణంగా హతమార్చారు. వారి ఆత్మ శాంతి కోసం మనం ఒక్క నిముషం మౌనం పాటిద్దాం." అని మౌన ప్రార్థన అందరి చేతా చేయించారు.**



"పిల్లలూ! మీరు ఒక పది రోజుల పాటు మీ సొంత ఖర్చులు మానుకుని పొదుపు చేసి ఎంత మొత్తాన్నైతే దాచగలరో దాన్ని మన కోసం ప్రాణ త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సహాయార్థం పంపుదాం. ఈ రోజు నుంచీ మీరంతా పొదుపు పాటించి ఆ సొమ్ము ఎంతైనా సరే పది రోజులయ్యాక నాకు అందజేస్తే వారి పేర్లు రాసుకుని మీరిచ్చిన సొమ్మును నేను వారి సహాయ నిధికి పంపుతాను. మీకు పొదుపు గూర్చి, మన కోసం ప్రాణత్యాగం చేసిన వారి కుటుంబాలకు సాయం చేయడం అనే సూత్రాన్ని నేర్పించాలనే ఇలా చేయిస్తున్నాను. అంతే కానీ మనం ఇచ్చే పాతికో పరకో వారికి పెద్దగా ఏమీ ఉపయోగ పడదు. అయినా మన వంతు సాయం అందించడం మన ధర్మం." అని చెప్పారు.

రాము ఒక పేద కుటుంబానికి చెందిన వాడు. వాని అమ్మానాన్న గార్లు కూలి చేసి బతుకుతూ రామూను ప్రభుత్వ పాఠశాలలో చదివిస్తున్నారు. రాము ఆలోచించసాగాడు. 'ఎలా పొదుపు చేయాలి? ఏ ఖర్చు మానుకోవాలి' అని తీవ్రంగా ఆలోచించాక మనస్సులో రామూకు ఒక ఆలోచన తళుక్కున మెరిసింది.

ఆ రోజు అమ్మ పాఠశాలకు వచ్చే ముందు తనకు రోజులాగే ఇచ్చిన రెండు రూపాయలు నిక్కరు జేబులో తగిలాయి. రామూ ఉదయం, మధ్యాహ్నం చెరో పూటా ఇంటర్ బెల్‌లో ఆ రూపాయితో ఏదైనా కొనుక్కు తింటాడు. రామూ ఆ రోజు చిరుతిండి ఏమీ కొనుక్కోక ఆ సొమ్మును పుస్తకాల సంచీకి అమ్మ కుట్టిన రహస్య జేబులో దాచాడు. అంతా ఇంటర్‌బెల్‌లో ఏవేవో కొనుక్కు తింటున్నా రాము మాత్రం అటుకేసి వెళ్లలేదు. అంతా రామూకేసి చూస్తూ నవ్వుకున్నారు. "తిండికే లేని వాడు మిఠాయిలేం తింటాడురా పాపం" అని హేళన కూడా చేశారు.

అలా పది రోజులూ అయ్యాయి. ప్రధానోపాధ్యాయులు ప్రార్థన అయ్యాక ఒక కాయితం మీద పేర్లు రాసుకుంటూ పిల్లలు ఇచ్చిన సొమ్ము రాసుకోసాగారు.

అంతా వంద, వందా యాభై, అలా ఇచ్చి పేర్లు రాయించుకుంటున్నారు. చివరగా రామూ వచ్చాడు. తన దోసిటిలోని ఒక రూపాయి బిళ్లలు 20 ప్రధానోపాధ్యాయుని బల్లపై పోశాడు. ఆయన రామూ వేపు చూసి వాటిని లెక్కించి "రామూ! ఇరవై రూపాయలు. ఔనా! అంతేనా?" అని అడిగారు.

"ఔను మాస్టారూ!" అన్నాడు రామూ. తరగతిలో అంతా ఫక్కున నవ్వారు.

ప్రధానోపాధ్యాయులు "హుష్" అని వారిని హెచ్చరించి, "రామూ ఈ 20 రూపాయలనెలా దాచావు?" అని అడిగారు.

"మాస్టారూ! మా అమ్మ రోజూ నాకు రెండు రూపాయలు ఔట్‌బెల్‌లో పిప్పరమెంట్లు కొనుక్కోడానికి ఇస్తుంది. ఈ పది రోజులూ నేను ఏమీ కొనకుండా దాచిన 20 రూపాయలు ఇవి." అని చేతులు కట్టుకుని చెప్పాడు.

ప్రధానోపాధ్యాయులు "పిల్లలూ! మీరంతా ఎలా ఇంతింత సొమ్ము నాకు ఇచ్చారు?" అని అడిగారు.

దానికి పిల్లలూ చాలా గర్వంగా "మా నాన్నగారిని అడిగాము, అమ్మను అడిగాము, మా తాత ఇచ్చారు. అవ్వ ఇచ్చింది" అంటూ చెప్పారు.

ప్రధానోపాధ్యాయులు "బాగుంది. ఐతే రామూ స్వయంగా తాను తినే పిప్పరమెంట్లు కొనుక్కోడం ఆపేసి పొదుపు చేసి, ఎవ్వరినీ అడక్కుండా దాచిన 20 రూపాయలు నిజమైన దానం సొమ్ము. మీరంతా ఇచ్చినది ఎక్కువ సొమ్మైనా అది అరువులా అడిగి తెచ్చినదే కానీ మీరు పొదుపు చేసినది కాదు. రామూ ఇచ్చినదే నిజమైన దానం. అదే ఉత్తమ లక్షణం. 'గంగిగోవుపాలు గరిటెడైనను చాలు' అన్నట్లు స్వయంగా పొదుపు చేసి ఇవ్వడంలోని ఆనందం ఇతరులను అడిగి ఇవ్వడంలో లేదని తెలుసుకోండి." అంటూ రామూ భుజం తట్టి అభినందించి చప్పట్లు చరిచారు. అంతా తలలు వంచుకున్నారు.

## ఎడిటోరియల్

# మార్కెట్లపై ట్రంప్ పంజా

వరుసగా మూడు రోజులు పతనానికి గురైన స్టాక్ మార్కెట్లు మళ్లీ కాస్త పుంజుకోవడం ఆశావహ పరిణామం. అయితే ఈ పరిస్థితి ఎంతకాలం కొనసాగుతుందో చెప్పలేం. అగ్రరాజ్యాధినేత ట్రంప్ మహాశయుడు ఏ రోజు ఏ నిర్ణయం తీసుకుంటారో, ఏ రోజు ఏ దేశంపై సుంకాల మోత మోగిస్తారో తెలియదు కాబట్టి, ఏ క్షణమైనా మార్కెట్లు మళ్లీ ఒడిదుడుకులకు గురైతే ఆశ్చర్యపోనక్కరలేదు. ట్రంప్ ప్రతీకార సుంకాలు విధించడం, అందుకు చైనా కూడా దీటుగా ప్రతిస్పందించడంతో సోమవారం స్టాక్ మార్కెట్లు భారీ పతనాన్ని చవిచూశాయి.

కేవలం అమెరికా, చైనాయే కాకుండా జపాన్, హాంకాంగ్, తైవాన్, దక్షిణ కొరియా వంటి ఆసియా దేశాల మార్కెట్లు అల్లకల్లోలానికి గురయ్యాయి. ఇక భారత మార్కెట్ల గురించి ప్రత్యేకంగా చెప్పుకోనక్కర్లేదు. సెన్సెక్స్ 2,200, నిఫ్టీ 742 పాయింట్లు కోల్పోగా, మదుపరుల సంపదగా భావించే బిఎస్ఇలోని కంపెనీల మార్కెట్ విలువ సోమవారం ఒక్క రోజే 14 లక్షల కోట్లు తగ్గింది. దిగ్గజ పారిశ్రామికవేత్తలు అంబానీ, అదానీ వంటివారి సంపదకు సైతం మినహాయింపు దక్కలేదు. ఒక దశలో పది సెకన్లలోనే మదుపర్ల సంపద 20 లక్షల కోట్ల రూపాయల మేరకు ఆవిరైపోయిందంటే సుంకాల ఘాతం ఏ మేరకు ఉందో అర్థం చేసుకోవచ్చు. కోవిడ్ కారణంగా లాక్‌డౌన్ విధించడంతో 2020 మార్చి 23న సెన్సెక్స్, నిఫ్టీ భారీగా పతనమయ్యాయి. ఆ తర్వాత ఆ స్థాయిలో మార్కెట్లు పడిపోవడం ఇదే మొదటిసారి. సుంకాల బాదుడు వెనుక ట్రంప్‌కు పెద్ద వ్యూహమే ఉన్నట్లు ఆర్థికవేత్తలు అనుమానిస్తున్నారు.

పేరుకు అగ్రరాజ్యమే అయినా, ఆ దేశం మెడపై రుణాల కత్తి వేలాడుతోంది. అమెరికా ఇప్పటివరకూ చేసిన అప్పు అక్షరాలా 36 లక్షల కోట్ల డాలర్లు. పైగా ద్రవ్యలోటు కూడా జిడిపిలో ఆరు శాతానికి చేరుకుంది. అప్పులు చెల్లించేందుకు డబ్బుకు ఇబ్బంది అవుతున్న నేపథ్యంలో దిగుమతులపై సుంకాలు పెంచి, దేశాన్ని ఆర్థిక మాంద్యంలోకి నెట్టి వడ్డీ రేట్లు తగ్గించుకోవాలన్నది ట్రంప్ వ్యూహంగా అనుమానిస్తున్నారు. అందుకనే కాబోలు, స్టాక్ మార్కెట్లు కుదేలవుతున్నా ట్రంప్ పట్టించుకోకపోగా, సుంకాల కారణంగా ద్రవ్యోల్బణం పెరగదనీ, వడ్డీరేట్లు తగ్గిస్తే అంతా సర్దుకుంటుందని అమెరికా కేంద్ర బ్యాంక్ ఫెడరల్ రిజర్వ్‌పై ఒత్తిడి తెస్తున్నారు. 'అమెరికా బలంగా ఉంది.సుంకాలు విధించిన తర్వాత ఉద్యోగాలు, పెట్టుబడులు అమెరికాకు తిరిగి వస్తున్నాయి. మాతో రాజీకి రావాలని యూరోపియన్, ఆసియా నాయకులు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు' అని ట్రంప్ దబాయిస్తున్నారు. కానీ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదిగిన చైనా మాత్రం ట్రంప్ బెదిరింపులకు లొంగడం లేదు. అమెరికా ఉత్పత్తులపై ప్రతీకార సుంకాలు విధించడంతో ఆగకుండా, కీలక ఖనిజాల సరఫరాను నిలిపివేస్తామంటూ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ఈ ఇరు దేశాలూ వాణిజ్య యుద్ధానికి దిగితే, ఆ ప్రభావం అనేక దేశాల ఆర్థిక వ్యవస్థలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందనడంలో సందేహం లేదు. ప్రపంచంలోనే నాలుగో ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతున్న భారత్‌కు ఇది మరీ ప్రమాదకరం. మరోవైపు తాజా పరిణామాల కారణంగా భారతీయ ఐటి కంపెనీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. అమెరికా, యూరప్‌లలో ఆర్థిక మాంద్యం ఏర్పడుతుందన్న భయాలవల్ల భారతీయ ఐటి కంపెనీలకు కాంట్రాక్టులు తగ్గే అవకాశం ఉంటుంది. మన ఐటి కంపెనీలకు వచ్చే ఆదాయంలో 60 శాతం అక్కడినుంచే కావడం అందుకు కారణం.ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ జెపి మోర్గాన్ సైతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక మాంద్యం నెలకొనే అవకాశాలు 60 శాతం ఉన్నట్లు అంచనా వేయడం ఈ సందర్భంగా గమనార్హం. ఈ దశలో సరికొత్త వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకునేందుకు పలు దేశాలు అగ్రరాజ్యం ఎదుట క్యూ కడుతున్నాయంటూ వస్తున్న వార్తల్లో ఆశ్చర్యం ఏముంటుంది? ఇలా ఇప్పటికే 50 దేశాలు ముందుకు వచ్చినట్లు స్వయంగా శ్వేతసౌధం ప్రకటించడం కూడా మంగళవారంనాడు మార్కెట్లు కోలుకోవడానికి గల కారణాలలో ఒకటని చెప్పవచ్చు. కాబట్టి చర్చలు మాత్రమే మార్కెట్ల పతనాన్ని ఆపగలవు. సుంకాల మోత తప్పించుకునేందుకు అగ్రరాజ్యంతో చర్చలు జరపడం మినహా ప్రస్తుతానికి భారత్ ముందు మరో అవకాశం లేదు.

# ఉరిశిక్షలు అమానవీయమా?




%ఒకవంక ఉరిశిక్షలు లేని వైపుగా ప్రపంచం ప్రయాణిస్తుండగా, రోజురోజుకు అత్యధికంగా దేశాలు చట్టపరంగా ఉరిశిక్షలను రద్దు చేయడమో, చట్టంలో ఉన్నప్పటికీ అమలు చేయకుండా ఉండటమో లేదా పరిమితంగా అమలు చేయడమో చేస్తుండగా, గత పదేళ్లలో అకస్మాత్తుగా రికార్డు స్థాయిలో ఉరిశిక్షల అమలు ఆందోళన కలిగిస్తున్నది. అయితే, అమలు చేస్తున్న దేశాల సంఖ్య తగ్గుతూ ఉండడంతో మరణశిక్షలు లేని ప్రపంచం త్వరలో సాధ్యం అనే అభిప్రాయం కలుగుతున్నది. 2015 తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉరిశిక్షలు అత్యధికంగా నమోదయ్యాయని, 2024 లో 15 దేశాలలో 1,500 మందికి పైగా మరణశిక్ష అమలు చేశారని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ వార్షిక నివేదిక వెల్లడించింది. మరణశిక్షలు 2024 నివేదిక ప్రకారం, 2024లో 1,518 మరణశిక్షలు నమోదయ్యాయి. 2015 తర్వాత అత్యధిక సంఖ్య (కనీసం 1,634) మధ్యప్రాచ్యంలో నమోదయ్యాయి.

అయితే, వరుసగా రెండవ సంవత్సరం, మరణశిక్షలను అమలు చేస్తున్న దేశాలు రికార్డు స్థాయిలో అత్యల్ప స్థాయి లో ఉన్నాయి. ప్రపంచంలోనే అగ్రగామిగా ఉన్న చైనాలో ఉరి తీయబడినట్లు భావిస్తున్న వేలాది మంది వ్యక్తుల సంఖ్య లేదు, అలాగే ఉత్తర కొరియా, వియత్నాం కూడా మరణశిక్షను విస్తృతంగా ఆశ్రయిస్తున్నాయని తెలుస్తున్నది. పాలస్తీనా, సిరియాలో కొనసాగుతున్న సంక్షోభాల కారణంగా ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ ఒక సంఖ్యను నిర్ధారించలేకపోయింది. ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా దేశాలే మొత్తం మీద అమలులో ఉన్న మరణశిక్షల సంఖ్య పెరగడానికి కారణమయ్యాయి. మొత్తం మీద, ఈ మూడు దేశాలలో 1,380 మరణశిక్షలు అమలు అయ్యాయి. ఇరాక్ తన మరణశిక్షలను దాదాపు నాలుగు రెట్లు పెంచింది (కనీసం 16 నుండి 63కి). సౌదీ అరేబియా తన వార్షిక మరణశిక్షల సంఖ్యను రెట్టింపు చేసింది (172 నుండి కనీసం 345కు). ఇరాన్ గత సంవత్సరం కంటే 119 మందిని ఉరితీసింది (కనీసం 853 నుండి కనీసం 972లు). ఇవి తెలిసిన మొత్తం మరణశిక్షలలో 64%.

'మరణశిక్ష అనేది నేటి ప్రపంచంలో చోటులేని ఒక అసహ్యకరమైన నేరం. వేల కొద్దీ మరణశిక్షలకు కారణమని మేము విశ్వసించే కొన్ని దేశాలలో గోప్యత పరిశీలనను కప్పిపుచ్చుతూనే ఉన్నప్పటికీ, మరణశిక్షను నిలుపుకున్న రాష్ట్రాలు ఒక వివిక్త మైనారిటీ అని స్పష్టంగా తెలుస్తుంది. 2024లో కేవలం 15 దేశాలు మాత్రమే మరణశిక్షలను అమలు చేస్తున్నాయి. ఇది వరుసగా రెండవ సంవత్సరం రికార్డు స్థాయిలో అత్యల్ప సంఖ్య, ఇది ఈ క్రూరమైన, అమానవీయమైన, అవమానకరమైన శిక్షనుండి దూరంగా ఉండటానికి సంకేతం' అని ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ సెక్రటరీ జనరల్ ఆగ్నెస్ కల్లామర్డ్ తెలిపారు. 'గత సంవత్సరం మరణాల సంఖ్య గణనీయంగా పెరగడానికి ఇరాన్, ఇరాక్, సౌదీ అరేబియా కారణమయ్యాయి. తెలిసిన మరణశిక్షలలో 91% కంటే ఎక్కువ అమలు చేశారు. మానవ హక్కులను ఉల్లంఘించాయి. మాదకద్రవ్యాల సంబంధిత, ఉగ్రవాద ఆరోపణల కోసం ప్రజల ప్రాణాలను నిర్దాక్షిణ్యంగా తీసుకున్నాయి. '2024లో అత్యధిక సంఖ్యలో మరణశిక్షలు అమలు చేసిన ఐదు దేశాలు చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, ఇరాక్, యెమెన్.మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్న అధికారులు 2024 అంతటా, ప్రజాభద్రతను మెరుగుపరుస్తుందని లేదా జనాభాలో భయాన్ని కలిగించడానికి తప్పుడు నెపం తో నాయకులు మరణశిక్షను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నట్లు ఆమ్నెస్టీ ఇంటర్నేషనల్ చూసింది. కరోనా మహమ్మారి ముగిసినప్పటి నుండి మరణశిక్షలలో స్థిరమైన పెరుగుదల ధోరణిని నమోదు చేస్తున్న అమెరికాలో 25 మందికి ఉరిశిక్ష విధించారు. 2023లో విధించిన 23 మందికన్నా ఒకరికి ఎక్కువ. కొత్తగా ఎన్నికైన అధ్యక్షుడు ట్రంప్ 'హింసాత్మక రేపిస్టులు, హంతకులు, రాక్షసుల నుండి' ప్రజలను రక్షించడానికి మరణశిక్షను ఒక సాధనంగా పదేపదే ఉపయోగించారు. ఆయన అమానవీయ వ్యాఖ్యలు మరణశిక్ష నేరాలపై ప్రత్యేకమైన నిరోధక ప్రభావాన్ని కలిగి ఉందనే తప్పుడు కథనాన్ని ప్రోత్సహించాయి. మధ్యప్రాచ్య ప్రాంతంలోని కొన్ని దేశాలలో, మానవ హక్కుల రక్షకులు, అసమ్మతివాదులు, నిరసనకారులు, రాజకీయ ప్రత్యర్థులు, జాతి మైనారిటీలను నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షలను ఉపయోగించారు.'పాలకులను సవాలు చేయడానికి ధైర్యం చేసేవారు అత్యంత క్రూరమైన శిక్షలను ఎదుర్కొన్నారు. ముఖ్యంగా ఇరాన్, సౌదీ అరేబియాలో మాట్లాడేంత ధైర్యవంతులైన వారిని నిశ్శబ్దం చేయడానికి మరణశిక్షను ఉపయోగించారు' అని ఆగ్నెస్ కల్లామర్డ్ పేర్కొన్నారు. '2024లో, ఉమెన్ లైఫ్ ఫ్రీడమ్ తిరుగుబాటు సమయంలో ఇస్లామిక్ రిపబ్లిక్ స్థాపనను సవాలు చేసిన వ్యక్తులను శిక్షించడానికి ఇరాన్ మరణశిక్షను ఉపయోగించడంలో పట్టుదలతో ఉంది'.'గత సంవత్సరం వారిలో ఇద్దరు మానసిక వైకల్యం ఉన్న యువకుడితో సహా అన్యాయమైన విచారణలు, హింసతో కళంకితమైన 'ఒప్పుకోలు' తర్వాత తిరుగుబాటుకు సంబంధించి ఉరి తీయబడ్డారు. పాలకులు అధికారంపై తమ పట్టును బిగించుకోవడానికి ఎంత దూరం వెళ్లడానికి సిద్ధంగా ఉన్నారో రుజువు చేసింది. 2011 నుండి 2013 మధ్య 'ప్రభుత్వ వ్యతిరేక' నిరసనలకు మద్దతు ఇచ్చిన దేశంలోని షియా మైనారిటీ జాతీయులను శిక్షించడానికి, రాజకీయ అసమ్మతిని నిశ్శబ్దం చేయడానికి సౌదీ అధికారులు మరణశిక్షను ఆయుధంగా ఉపయోగించడం కొనసాగించారు. ఆగస్టులో అల్-ఖైదాలో చేరడానికి సంబంధించిన ఉగ్రవాద సంబంధిత నేరాలకు అధికారులు అబ్దుల్ మజీద్ అల్-నిమ్రను ఉరి తీశారు.ప్రారంభ కోర్టు పత్రాలు నిరసనలలో పాల్గొనాన్ని సూచిస్తున్నప్పటికీ డెమొక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో మరణశిక్షలను తిరిగి అమలు చేయాలనే ఉద్దేశాన్ని ప్రకటించింది. బుర్కినా ఫాసో సైనిక అధికారులు సాధారణ నేరాలకు మరణ శిక్షను తిరిగి ప్రవేశపెట్టే ప్రణాళికలను ప్రకటించారు. 2024లో అమలు చేసిన ఉరిశిక్షలలో 40% కంటే ఎక్కువ మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు చట్టవిరుద్ధంగా అమలు చేశారు. అంతర్జాతీయ మానవ హక్కుల చట్టం, ప్రమాణాల ప్రకారం, మరణశిక్షను 'అత్యంత తీవ్రమైన నేరాలకు' పరిమితం చేయాలి. మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం ఈ పరిమితిని చేరుకోదు. 'చైనా, ఇరాన్, సౌదీ అరేబియా, సింగపూర్‌లలో మాదకద్రవ్యాల సంబంధిత ఉరిశిక్షలు ప్రబలంగా ఉన్నాయి. దీనికి ఎటువంటి నిర్ధారణ సాధ్యం కానప్పటికీ బహుశా వియత్నాం అనేక సందర్భాల్లో మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్ష విధించడం వెనుకబడిన నేపథ్యాల నుండి వచ్చిన వారిపై అసమాన ప్రభావాన్ని చూపుతుందని స్పష్టమైంది. అయితే మాదకద్రవ్యాల అక్రమ రవాణాను తగ్గించడంలో ఇది ఎటువంటి నిరూపితమైన ప్రభావాన్ని చూపలేదు' అని ఆగ్నెస్ తెలిపారు.

'మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రోత్సహించే నాయకులు అసమర్థమైన, చట్టవిరుద్ధమైన పరిష్కారాలను ప్రతిపాదిస్తున్నారు.మాల్దీవులు, నైజీరియా, టోంగా వంటి మాదకద్రవ్యాల సంబంధిత నేరాలకు మరణశిక్షను ప్రవేశపెట్టాలని ఆలోచిస్తున్న దేశాలు, మానవ హక్కులను తమ మాదకద్రవ్య విధానాలలో కేంద్రంగా ఉంచడానికి వారిని ప్రోత్సహించాలి' అని సూచించారు. మరణశిక్షల సంఖ్య పెరిగినప్పటికీ, వాటిని అమలు చేసిన దేశాలు కేవలం 15 దేశాలు మాత్రమే. 113 దేశాలు పూర్తిగా రద్దు చేయగా, మొత్తం 145 దేశాలు చట్టంలో లేదా ఆచరణలో మరణశిక్షను రద్దు చేశాయి. 2024లో జింబాబ్వే సాధారణ నేరాలకు మరణశిక్షను రద్దు చేసే బిల్లుపై చట్టంగా సంతకం చేసింది. మొదటిసారిగా, ఐక్యరాజ్యసమితి సభ్యదేశాలలో మూడింట రెండు వంతుల కంటే ఎక్కువ మంది మరణశిక్ష వాడకంపై తాత్కాలిక నిషేధంపై పదవ జనరల్ అసెంబ్లీ తీర్మానానికి అనుకూలంగా ఓటు వేశారు. మలేషియాలో మరణశిక్ష సంస్కరణలు కూడా ఉరిశిక్షకు గురయ్యే ప్రమాదం ఉన్న వ్యక్తుల సంఖ్యను 1,000 కంటే ఎక్కువ తగ్గించడానికి దారితీశాయి. ఇంకా అంతర్జాతీయంగా మరణశిక్షలు వ్యతిరేకంగా జరుగుతున్న ప్రచారం ప్రభావం చూపుతున్నది. జపాన్‌లో దాదాపు ఐదు దశాబ్దాలు మరణశిక్ష అనుభవించిన హాకమడ ఇవావో సెప్టెంబర్ 2024లో నిర్దోషిగా విడుదలయ్యాడు. ఇది 2025 వరకు కొనసాగింది. మార్చిలో, విచారణలో తీవ్రమైన లోపాలు ఉన్నప్పటికీ అలబామాలో మరణశిక్ష విధించబడిన నల్లజాతి వ్యక్తి రాకీ మైయర్స్‌కు అతని కుటుంబం, న్యాయ బృందం, మాజీ జ్యూరీ, స్థానిక కార్యకర్తలు, అంతర్జాతీయ సమాజం నుండి వచ్చిన పిలుపుల మేరకు క్షమాభిక్ష ప్రసాదించబడింది. మరణశిక్షను అంతం చేయాలని ప్రచారం చేయడానికి ప్రజలు ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, అది నిజంగా పని చేస్తుంది అని ఆగ్నెస్ కల్లామర్డ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

# వృద్ధులను స్వేచ్ఛగా బతకనిద్దాం



ఉమ్మడి కుటుంబాలు విచ్ఛిన్నం కావడం, న్యూక్లియర్ కుటుంబాల వైపు మళ్లడం వల్ల చాలామంది వృద్ధులకు కుటుంబ సంరక్షణ లేకుండాపోయింది. కొన్ని కుటుంబాలకు బయటి సహాయం తీసుకోవడం తప్ప వేరే మార్గం ఉండదు. చాలామంది వృద్ధులను నిర్లక్ష్యం చేయడం, విడిచిపెట్టడం వంటివి చేస్తారు. నానాటికీ పెరుగుతున్న వృద్ధుల జనాభాతో వృద్ధాశ్రమాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి.వృద్ధాశ్రమం పదవీ విరమణ గృహం అని కూడా పిలుస్తారు. ఇది నర్సింగ్, సహాయక జీవన సౌకర్యాలతో కూడిన నివాస సౌకర్యం వృద్ధుల కోసం రూపొందించబడింది.వారు తమ జీవన నాణ్యతను కాపాడుకోవడానికి భోజనం, హౌస్ కీపింగ్, వైద్య సంరక్షణ, వినోద కార్యకలాపాల నుండి అవసరమైన సహాయం, సంరక్షణను అందుకుంటారు. వృద్ధాశ్రమం ఉద్దేశం మరెక్కడా లేని వారికి, వారికి మద్దతు ఇవ్వడానికి ఎవరూ లేని వారికి సురక్షితమైన స్వర్గధామం. కొంతమంది వృద్ధులు స్వచ్ఛందంగా వృద్ధాశ్రమంలోకి వెళుతుండగా, మరి కొంత మంది ఆర్థిక, సామాజిక లేదా ఆరోగ్య సంబంధిత పరిస్థితుల కారణంగా ఇతరులను ఇబ్బంది పెట్టడం ఇష్టం లేక వృద్ధాశ్రమాలకు వెళుతున్నారు. వృద్ధాశ్రమాలు ప్రైవేట్ యాజమాన్యం లేదా ప్రభుత్వం లేదా లాభాపేక్షలేని సంస్థలు నిర్వహించబడతాయి. వృద్ధాశ్రమం ప్రాథమిక లక్ష్యం వృద్ధులకు సహాయక, సంరక్షణ వాతావరణాన్ని అందించడం, వారి శారీరక మానసిక శ్రేయస్సును నిర్ధారించడం. వృద్ధాశ్రమాల సంఖ్య పెరగడానికి ప్రధాన కారణం మారుతున్న ప్రజల జీవనశైలి. పూర్వం కుటుంబాలు ఉమ్మడి కుటుంబాలుగా ఉండేవి, అక్కడ పెద్దలను గౌరవించేవారు, వారి పిల్లలు, మనుమలను చూసుకునేవారు. అయినప్పటికీ, ఉమ్మడి కుటుంబాల ప్రారంభంతో వృద్ధులు తరచుగా తమను తాము రక్షించుకోవడానికి ఒంటరిగా మిగిలిపోతారు. పిల్లలు మంచి ఉద్యోగావకాశాల కోసం దూరమవుతారు. వృద్ధులు ఒంటరిగా, నిర్లక్ష్యానికి గురవుతున్నారు. మారుతున్న జీవనశైలి, పెరిగిన జీవన కాలపు అంచనా, పెరుగుతున్న జీవన వ్యయం, సమాజంలో మారుతున్న మహిళల పాత్ర వంటి కారణాల వల్ల ఇవి బాగా ప్రాచుర్యం పొందాయి. వృద్ధాశ్రమాలు సరైన పరిష్కారం కానప్పటికీ వృద్ధులు సుఖంగా జీవించడానికి, వారికి అవసరమైన సంరక్షణను పొందేందుకు అవి సురక్షితమైన వాతావరణాన్ని అందిస్తాయి. సమాజం వృద్ధులపట్ల ప్రాముఖ్యతను గుర్తించి, వారు నిర్లక్ష్యం చేయబడకుండా, వెనుకబడి ఉండకుండా ఉండేలా చర్యలు తీసుకుంటాయి. నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆన్ ఏజింగ్ ప్రకారం అరవై దాటిన వారిని వృద్ధులుగా గుర్తిస్తున్నారు. నేడు దేశంలోని 140 కోట్ల జనాభాలో వృద్ధుల జనాభా 10 శాతానికి పైగా ఉంది. 2036 నాటికి 15 శాతానికి అనగా సుమారు 22.7 కోట్లు పెరుగుతుందని అంచనా.2050 నాటికి 20.8 శాతానికి సుమారు 34.7 కోట్లు రెండింతలు పెరుగుతుందని అంచనా. మనదేశం ఉమ్మడి కుటుంబ సంప్రదాయాలు విచ్ఛిన్నమై, సంస్థాగత సంరక్షణ మౌలిక సదుపాయాలు కూడా లేని సమయంలో వృద్ధాప్య జనాభా పెరుగుదలను ఎదుర్కోవాల్సి వచ్చింది. ఈ నేపథ్యంలో వృద్ధుల సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక పథకాలు, నిధులు కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.హెల్ప్ ఏజ్ ఇండియా నివేదిక ప్రకారం 2026 నాటికి దేశంలో వృద్ధుల సంఖ్య 17 కోట్లకు పెరుగుతుందని అంచనా. ఈ నేపథ్యంలో వారి పట్ల ప్రభుత్వాలు సరైన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. భారతీయ సమాజం మెరుగైన భవిష్యత్తు దిశగా ప్రయాణించాలంటే- వృద్ధులను వదిలించుకోవాలన్న ఆలోచనల్ని వీడాలి. పెద్ద వయస్కుల అపార అనుభవాన్ని సమాజ హితానికి ఉపయోగించుకోవాలన్న విజ్ఞతతో వ్యవహరించాలి. అర్థవంతమైన సామాజిక సంబంధాలే వృద్ధుల ఆరోగ్యం, శ్రేయస్సుపై తీవ్ర ప్రభావం చూపుతాయి.

అందుకే వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపడంతో పాటు కుటుంబసభ్యులు వారి పట్ల ప్రేమగా వ్యవహరించాలి. అందుకు ప్రపంచ దేశాల్లోని యువత, ఆరోగ్యసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలని ఐకాస పిలుపునిచ్చింది. వృద్ధాశ్రమాలు మన సమాజంలో ప్రత్యేక స్థానాన్ని కలిగి ఉంటాయి. మన పెద్దలకు ఓదార్పు, సంరక్షణను అందిస్తాయి. అన్ని వృద్ధాశ్రమాలు ఒకే విధమైన సంరక్షణను అందించవు, అందించిన సేవలు చాలా మారవచ్చు. కొన్ని వృద్ధాశ్రమాలు డబ్బులు తీసుకుని వారికి సేవలు చేస్తే, మరి కొన్ని వృద్ధాశ్రమాలు ఎటువంటి డబ్బులు తీసుకోకుండా సేవలను అందిస్తున్నాయి. సమాజంలోని ప్రతి ఒక్కరూ కొన్ని పనులను చేపట్టడం ద్వారా వృద్ధులకు సహాయం చేయవచ్చు. వాకింగ్, తినడం లేదా ఇంటి పనుల వంటి రోజువారీ పనులలో వారికి సహాయం చేయండి. రెగ్యులర్ చెక్ అప్‌లను చేయించమే కాకుండా సకాలంలో మందులు అందించాలి,

# ట్రంప్ ఎక్స్‌ప్లోజివ్ టారిఫ్స్: ఇప్పటివరకు ఏం జరిగింది, తెలుసుకోవాలి







చైనాపై అమెరికా అదనంగా విధించిన 50 శాతం టారిఫ్‌లతో ఆ దేశంపై అమెరికా విధించిన సుంకాల మొత్తం 104 శాతానికి చేరింది.
అమెరికా అధ్యక్ష కార్యాలయం విడుదల చేసిన ప్రకటన మేరకు చైనాపై 34 శాతం సుంకం విధించాల్సి ఉండగా దానిని 84 శాతానికి పెంచారు.

ఇప్పటికే అమెరికాకు ఎగుమతయ్యే చైనా వస్తువులపై 20 శాతం సుంకం విధించగా, తాజాగా 84 శాతం పెంపుతో 104 శాతానికి పెరిగింది. ఈ సుంకాలు నేటి నుంచి అమల్లోకి వస్తాయి.

అయితే, చైనా కూడా వెనక్కి తగ్గడం లేదు. ట్రంప్‌ది బెదిరింపు ధోరణి అని పేర్కొంటూ అమెరికాపై విధించిన పరస్పర సుంకాలను వెనక్కి తీసుకోవడానికి తిరస్కరించింది.

మరోపక్క 60 దేశాలపై డోనల్డ్ ట్రంప్ విధించిన సుంకాలు అమల్లోకి వచ్చాయి.
ఔషధ కంపెనీలపై కూడా భారీ సుంకాలు విధిస్తానని ట్రంప్ ప్రకటించారు. ఈ చర్యవల్ల ఔషధ కంపెనీలు అమెరికాకు తరలివస్తాయని ట్రంప్ చెబుతున్నారు.
గతవారం ట్రంప్ సుంకాలను ప్రకటించినప్పుడు, ఔషధ కంపెనీలకు మినహాయింపునిచ్చారు. కానీ, ఇప్పుడు వాటిపై సుంకాలు విధిస్తామని, దీనివల్ల ఔషధ కంపెనీలు తమ ఉత్పత్తి కేంద్రాలను అమెరికాకు మార్చుకుంటాయనేది ట్రంప్ వాదన.
ఔషధ కంపెనీలలో ఎక్కువ భాగం చైనా, ఇండియా, యూరప్‌లో ఉన్నాయి.
అయితే, ఇది కేవలం అమెరికా, చైనా సమస్య మాత్రమే కాదు. రెండు దిగ్గజ ఆర్థికవ్యవస్థల మధ్య వాణిజ్య యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు కూడా చాలా క్లిష్టమైనది.

అమెరికాపై ప్రతీకార చర్యలు తప్పవని పీపుల్స్ రిపబ్లిక్ ఆఫ్ చైనా ప్రకటించినందువల్లే ఆ దేశంపై అదనంగా 50 శాతం సుంకాలు విధించినట్టు శ్వేత సౌధం తన ప్రకటనలో తెలిపింది.

పరస్పర సుంకాల పేరుతో ట్రంప్ చైనాపై 34 శాతం సుంకాలు విధించినప్పుడు చైనా కూడా అదేస్థాయిలో అమెరికా వస్తువులపై 34 శాతం సుంకాలు విధించింది. సుంకాలపై చర్చలు జరిపేందుకు 70 దేశాలు ముందుకు వచ్చాయని శ్వేతసౌధం తెలిపింది.

చర్చలు సానుకూలంగా ఉన్నాయని, అజెండాలో అనేక రాయితీలూ ఉన్నాయని ట్రంప్ ఆర్థిక సలహాదారు కెవిన్ హాసెట్ చెప్పారు. ఏ ఒప్పందాన్నైనా అంతిమంగా ట్రంప్ అంగీకరించాలన్నారు.
సుంకాల విధింపు ద్వారా అమెరికా ఖజానాకు ఒక్కరోజులోనే 2 బిలియన్ డాలర్ల ఆదాయం సమకూరిందని చెప్పారు.
'ప్రజలు, దేశాలు సుంకాలు చెల్లిస్తున్నాయి. ఈ ఒప్పందానికి సంబంధించి ఇతర దేశాలతో సంప్రదింపులు జరుపుతున్నాం. చర్చల కోసం జపాన్ చొరవతీసుకుంది"
ఈ సుంకాలు కొంతమేర విస్ఫోటనమేనని ట్రంప్ అంగీకరించారు.
లో ఎన్నడూ లేనంతగా డబ్బు వానలా కురుస్తోంది" అని బొగ్గు గని కార్మికులు, కేబినెట్ సభ్యులు, వ్యాపార ప్రముఖుల సమావేశంలో ట్రంప్ అన్నారు.
చైనా మినహా ప్రపంచంలోని అన్ని దేశాలపై విధించిన సుంకాలు అమలు కావడానికి ఇంకా కొన్ని గంటల సమయం మాత్రమే ఉంది.
అమెరికా స్థానిక కాలమానం ప్రకారం, మంగళవారం అర్ధరాత్రి నుంచి చైనాపై 104 శాతం సుంకాలు విధిస్తామని వైట్ హౌస్ తెలిపింది.
దీనితో పాటు, అమెరికాపై 'అత్యధిక సుంకాలు విధిస్తూ తమను లూటీ చేసిన దేశాలు'గా ట్రంప్ ప్రభుత్వం అభివర్ణించిన సుమారు 60 దేశాలపై అర్ధరాత్రి నుంచి సుంకాలు అమల్లోకి రానున్నాయి.

మే నెల నుంచి చైనా నుంచి వచ్చేౌక వస్తువులపై అధిక సుంకాలు విధిస్తామని అమెరికా ప్రభుత్వం ప్రకటించింది. దీనివల్ల షీన్, టెము వంటి బడా చైనా కంపెనీలకు భారీ నష్టం వాటిల్లుతుంది.
మెరికాలోని దాదాపు అన్ని వాణిజ్య భాగస్వాములపై 10 శాతం సుంకాన్ని విధిస్తున్నట్లు ట్రంప్ గత వారం ప్రకటించిన విషయం తెలిసిందే.

అనిశ్చితి, అస్థిరత కారణంగా ప్రపంచ స్టాక్ మార్కెట్లలో ఇన్వెస్టర్లు ట్రిలియన్ డాలర్ల నష్టాలను చవిచూశారు.

ఇప్పుడు ట్రంప్ కొత్త టారిఫ్ లు అమల్లోకి వచ్చిన తర్వాత ఏం జరుగుతుందోనని ప్రపంచం ఎదురుచూస్తోంది.
ఉపసంహరించుకోవాలని ఫ్రెంచ్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ ట్రంప్‌కు విజ్ఞప్తి చేశారు.
"యూరప్ ఎన్నడూ సంక్షోభాలను కోరుకోదు" అని ఈజిప్ట్ పర్యటనలో ఉన్న మేక్రాన్ ఓ విలేఖరి అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.
యూరోపియన్ యూనియన్ సభ్యదేశాల ప్రతిస్పందనపై యూరోపియన్ కమిషన్ కసరత్తు చేస్తోందని ఆయన చెప్పారు. అమెరికా వస్తువులపై 25 శాతం వరకు సుంకాలు విధించే అంశాన్ని యూరప్ పరిశీలిస్తున్నట్లు కొన్ని నివేదికలు వెల్లడించాయి.
యూరోపియన్ యూనియన్ నుంచి చేసుకుంటున్న దిగుమతులపై ట్రంప్ 20 శాతం సుంకం విధించారు.

ఈ వాణిజ్య యుద్ధంలో విజేతలు ఉండరని, దాని ప్రభావం పేద దేశాలపై ఎక్కువగా ఉంటుందని ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గుటెరెస్ అన్నారు.
ఈ సందర్భంగా ఆయన విలేఖరులతో మాట్లాడుతూ..
'వాణిజ్య యుద్ధం చాలా ప్రతికూలం. ఇందులో ఎవరూ గెలవరు, ప్రతి ఒక్కరూ నష్టపోతారు' అని చెప్పారు.
ట్రంప్ టారిఫ్ ల ప్రభావంఫొటో సోర్స్,%+వీఎ ×ఝుస్త్రవం
%4. స్టాక్ మార్కెట్ల సంగతేంటి?
ప్రపంచవ్యాప్తంగా సోమవారం స్టాక్‌మార్కెట్లు భారీ పతనం తరువాత మంగళవారం కాస్త కోలుకున్న సంకేతాలు కనిపించాయి. యూఎస్ స్టాక్ మార్కెట్ లాభాలతో ప్రారంభమైనా ట్రేడింగ్ ముగిసే సమయానికి మార్కెట్ సెంటిమెంట్ ప్రతికూలంగా మారింది.
మంగళవారం అమెరికా స్టాక్ మార్కెట్ ఎస్ అండ్ పీ-500 సూచీ 1.57 శాతం, డౌజోన్స్ 0.84 శాతం, నాస్ డాక్ 2.15 శాతం నష్టపోయాయి.
టెస్లా షేర్లు 5.45 శాతం, ఆపిల్ షేర్లు 5.22 శాతం క్షీణించాయి.
మరో ప్రముఖ అమెరికా టెక్ కంపెనీ ఎన్విడియా షేర్లు 2.01 శాతం, అమెజాన్ షేర్లు 2.88 శాతం క్షీణించాయి.
అమెరికాలో 'మాగ్నిఫిషియంట్ సెవెన్'గా పిలిచే ఏడు అతిపెద్ద కంపెనీల్లో ఎన్విడియా, ఆల్ఫాబెట్, అమెజాన్, ఆపిల్, మైక్రోసాఫ్ట్, మెటా, టెస్లా ఉన్నాయి.

అమెరికా స్టాక్ మార్కెట్ ఎస్ అండ్ పీ-500 ఇండెక్స్ మొత్తం మార్కెట్ విలువ గత కొన్ని ట్రేడింగ్ సెషన్లలో 5 ట్రిలియన్ డాలర్లు క్షీణించిందని, ఈ నష్టంలో ఆ ఏడు కంపెనీలదే ప్రధాన పాత్ర అని వార్తా సంస్థ రాయిటర్స్ తెలిపింది.

ఐదు ట్రిలియన్ డాలర్ల మొత్తం భారతదేశ మొత్తం ఆర్థిక వ్యవస్థ కంటే ఒకటిన్నర రెట్లు ఎక్కువ.
ట్రంప్ తాజా ప్రకటనతో ఆస్ట్రేలియా స్టాక్ మార్కెట్ ఏఎస్ఎక్స్-200 ఇండెక్స్ బుధవారం 2.1 శాతం క్షీణతతో ప్రారంభమైంది.
జపాన్ స్టాక్ మార్కెట్ నిక్కీ-225 సూచీ 3 శాతం నష్టంతో ప్రారంభమైంది. అంతకు ఒక రోజు ముందు 6 శాతం భారీగా పెరిగింది
అమెరికాకు మూడోసారి అధ్యక్షుడు కావొచ్చా, ట్రంప్ వ్యాఖ్యల వెనక ఆంతర్యమేంటి?
1 ఏప్రిల్ 2025
ప్రభుత్వంతో వివాదాల కారణంగా ఎక్కువగా వార్తల్లో నిలిచిన దేశాల్లో కెనడా ఒకటి.
ుధవారం నుంచి అమెరికా కార్ల దిగుమతులపై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు కెనడా ప్రకటించింది.
కెనడా ఆటో రంగంపై విధించిన సుంకాన్ని అమెరికా తొలగించే వరకు ఈ సుంకం అమల్లో ఉంటుందని కెనడా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది.
సుంకాల వల్ల దేశీయ కంపెనీలకు కలిగే నష్టాన్ని ఎదుర్కోవడానికి, కార్ల తయారీదారులకు నిధులను పెంచడం, పన్నులను తగ్గించడం, దేశీయ మార్కెట్లో డిమాండ్‌ను పెంచడానికి సబ్సిడీలను అందించడం వంటి అనేక చర్యలను దక్షిణ కొరియా ప్రకటించింది.
ప్రతీకార చర్యలు తీసుకుంటామని దక్షిణ కొరియా ఎలాంటి బెదిరింపులూ చేయలేదు, కానీ తమ దేశీయ పరిశ్రమల రక్షణకు 2 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించింది.
ట్రంప్ టారిఫ్‌లుఫొటో సోర్స్,%+వీఎ ×ఝుస్త్రవం
%6. నిపుణులు ఏమంటున్నారు?
అమెరికా-చైనా సంబంధాలపై సుంకాల ప్రభావం గురించి, ఆసియా సొసైటీ పాలసీ ఇన్‌స్టిట్యూట్ వైస్ ప్రెసిడెంట్ వెండీ కట్లర్ బీబీసీతో మాట్లాడుతూ, "పరిస్థితి మెరుగుపడడం కంటే, మరింత దిగజారేట్టుంది" అన్నారు.
చైనాను చర్చలకు అంగీకరించేలా అమెరికా చేయగలదని తాను భావిస్తున్నట్టు కట్లర్ చెప్పారు.

అమెరికాలో ఓ చిన్న కంపెనీ వ్యవస్థాపకురాలు సారా వెల్స్ సుంకాల సుస్థిరతను ప్రశ్నించారు. ఆమె కంపెనీలో వినియోగించే ఉత్పత్తులు చైనాలో తయారవుతాయి. సుంకాల కారణంగా వాటి ధరల పెరుగుదల చూసి తాను షాక్‌కు గురైనట్టు చెప్పారు.
చైనాపై అదనపు సుంకాలు మార్కెట్ కోలుకుంటుందన్న ఆశలను నీరుగార్చాయని అమెరికా స్టాక్ మార్కెట్ ఆర్థిక విశ్లేషణ సంస్థ బ్యాంక్ రేట్స్‌తో సంబంధం ఉన్న స్టీఫెన్ కేట్స్ అన్నారు.
కొత్త సమాచారం బయటకు వస్తుండటంతో రాబోయే రోజుల్లో, వారాల్లో మరింత కల్లోలం ఏర్పడే అవకాశం ఉందన్నారు.
అదే సమయంలో చైనాలో ఈ సుంకం అమల్లోకి వచ్చిన సమయంలో ప్రభుత్వ ఛానల్ సీసీటీవీకి సంబంధించిన సోషల్ మీడియా ఖాతా 'యు యువాన్ టాన్ తియాన్' సుంకాలకు సంబంధించి చైనా మైక్రోబ్లాగింగ్ ప్లాట్‌ఫామ్ వీబోలో ఓ పోస్టు రాసింది."మేము ఇబ్బంది కలిగించం, మేం ఇబ్బందులకు భయపడం. చైనా ప్రజలు ఒత్తిడి, బెదిరింపులను ఇష్టపడరు" అని తెలిపింది.
చైనా తుది వరకు పోరాడుతుందని, చర్చలకు మార్గం ఇంకా తెరిచే ఉందని స్పష్టం చేసింది.

'చైనా బలహీనపడదు, తలవంచు. అంతర్జాతీయ వాణిజ్య నిబంధనలను గట్టిగా కాపాడుకుంటామని ప్రపంచానికి చూపిస్తాం.' అని పేర్కొంది.

## గంగా నదిలో 6 వేల డాల్ఫిన్ల ప్రాణాలకు ముప్పు - దృష్టి లోపం, క్రూయిజ్ టూరిజంతో చిక్కులు



దేశంలోనే పొడవైన నది గంగ వేలాది డాల్ఫిన్లకు నిలయం. కానీ, ప్రస్తుతం వాటి మనుగడకు ముప్పు వాటిల్లుతోంది.నదిలో ఉండే ఈ డాల్ఫిన్లు సముద్ర డాల్ఫిన్లకు భిన్నమైనవి. ఇవి సముద్రంలోని డాల్ఫిన్లలా ఆర్చ్ ఆకారంలో దూకవు. అంతేకాదు.. నీటి ఉపరితలంపై ఎక్కువ సమయం ఉండడం కానీ, నిటారుగా ఈదడం కానీ చేయవు. ఎక్కువగా నీటి అడుగునే గడుపుతాయి.
పొడవాటి మూతి వీటి ప్రత్యేకత. వీటికి దృష్టి చాలా తక్కువ, దాదాపు ఏమీ కనిపించదు.
భారతదేశ జాతీయ జల జంతువుగా పేరున్న ఈ డాల్ఫిన్లు ఎక్కువగా ఉత్తరాన గంగ, బ్రహ్మపుత్ర నదుల్లో కనిపిస్తుంటాయి.దేశంలోని నదుల్లో 6,327 డాల్ఫిన్లు ఉన్నట్లు తాజాగా విడుదలైన అధ్యయనం తేల్చింది.
అందులో ఒక్క గంగా నదిలోనే 6,324 ఉండగా సింధు నదిలో మూడు ఉన్నాయి.

సింధు నది డాల్ఫిన్లు ఎక్కువగా పాకిస్తాన్‌లో కనిపిస్తాయి. రకం డాల్ఫిన్లను ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ (ఐయూసీఎన్) అంతరించిపోతున్న జాతిగా వర్గీకరించింది.వైల్డ్‌లైఫ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియాకు చెందిన పరిశోధకులు 10 రాష్ట్రాల్లోని 58 నదుల్లో 2021 నుంచి 2023 మధ్య సర్వే చేసి తొలి సమగ్ర నివేదిక విడుదల చేశారు.
%తరచూ "లివింగ్ ఫాజిల్స్ (సజీవ శిలాజాలు)"గా పిలిచే ఈ డాల్ఫిన్లు లక్షల ఏళ్ల క్రితం సముద్ర డాల్ఫిన్ల నుంచి పరిణామం చెందాయని శాస్త్రవేత్తలు చెబుతారు.దక్షిణాసియాలోని లోతట్టు ప్రాంతాలను సముద్రపు నీరు ముంచెత్తినప్పుడు డాల్ఫిన్లు బయటకు వచ్చి నీరు వెనక్కు వెళ్లినా తిరిగి సముద్రంలోకి వెళ్లకుండా భూమి మీది మంచి నీటి ఆవాసాల్లో ఉండిపోయాయని శాస్త్రవేత్తలు చెప్తారు. అవి కాలానుగుణంగా నదీ జలాలలో మనుగడ సాగించడానికి అలవాటుపడ్డాయి. అలా ఇవి సముద్రంలో నివసించే డాల్ఫిన్లకు భిన్నమైన లక్షణాలను అభివృద్ధి చేసుకున్నాయన్నది శాస్త్రవేత్తల మాట.నదీ జలాల డాల్ఫిన్ల సంఖ్యను గుర్తించేందుకు సరికొత్త సర్వే అత్యంత కీలకమని నిపుణులు చెప్పారు. 1980 నుంచి కనీసం 500 వరకు డాల్ఫిన్లు చనిపోయాయి. ముఖ్యంగా చేపలు పట్టే వలలలో పడి ప్రమాదవశాత్తు మరణించాయి. నదులలోని డాల్ఫిన్లకు ఉన్న ముప్పును ఈ సర్వే బయటపెట్టింది.2000 సంవత్సరం వరకు నదీ డాల్ఫిన్ల గురించి పెద్దగా అవగాహన లేదని, తక్కువ సమాచారమే అందుబాటులో ఉందని పర్యావరణవేత్త రవీంద్ర కుమార్ సిన్హా చెప్పారు.
వీటిని సంరక్షణను పెంచేందుకు 2009లో గంగా నది డాల్ఫిన్‌ను భారతదేశపు జాతీయ జల జంతువుగా ప్రకటించింది ప్రభుత్వం.
2020 యాక్షన్ ప్లాన్ రూపొందించారు. వీటి సంఖ్యను పెంచేందుకు ఒక ప్రత్యేక పరిశోధన సంస్థను 2024లో ఏర్పాటు చేసింది కేంద్రం.అయితే, ఇంకా మరిన్ని చర్యలు తీసుకోవాల్సి ఉందని, మరింత ముందుకు వెళ్లాల్సి ఉందని పర్యావరణవేత్తలు అంటున్నారు. వాటి నుంచి నూనెను తీసి చేపలకు ఎరగా ఉపయోగిస్తారు. కొన్నిసార్లు, నదుల్లో ప్రయాణించే బోట్లకు తగిలి లేదా ఫిషింగ్ లైన్లలో చిక్కి చనిపోతున్నాయి.
రక్షిత జీవుల జాబితాలో ఉన్న ఇవి చనిపోతే న్యాయ వివాదంలో చిక్కుకుంటామనే భయంతో చాలా మంది మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణించిన డాల్ఫిన్లను రిపోర్టు చేయడం లేదని శాంక్చురీ ఆసియా మ్యాగజీన్‌తో వైల్డ్‌లైఫ్ కన్జర్వేషన్ ట్రస్ట్‌కు చెందిన నచికేత్ కేల్కర్ చెప్పారు.

భారతీయ వన్యప్రాణుల చట్టాల ప్రకారం, ప్రమాదవశాత్తు కానీ, ఉద్దేశపూర్వకంగా కానీ డాల్ఫిన్ మరణానికి కారణమైతే దాన్ని వేటగా పరిగణిస్తూ కఠినమైన జరిమానాలను విధిస్తారు.
చాలామంది మత్స్యకారులు ప్రమాదవశాత్తు మరణించిన డాల్ఫిన్లను చడీచప్పుడు లేకుండా పారవేస్తూ, జరిమానాలను తప్పించుకుంటున్నారు.
గత దశాబ్ద కాలంగా రివర్ క్రూయిజ్ టూరిజం బాగా పెరిగింది. ఇది కూడా డాల్ఫిన్ల ఆవాసాలకు ప్రమాదకరంగా మారుతోంది. గంగా, బ్రహ్మపుత్ర నదుల్లో డజన్ల కొద్దీ క్రూయిజ్ ట్రిప్పులు చేపడుతున్నారు.
"క్రూయిజ్‌ల నుంచి వచ్చే అలజడులు, డాల్ఫిన్లపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయనడంలో ఎలాంటి సందేహం లేదు. ఇవి శబ్దాలను తట్టుకోలేవు. చాలా సున్నితమైనవి" అని పర్యావరణవేత్త రవీంద్ర కుమార్ సిన్హా అన్నారు.
నౌకల రద్దీ పెరగడం కూడా గంగా నదీ జలాల డాల్ఫిన్లను అంతరించిపోయే ప్రమాదం ముంగిటకు తీసుకురావొచ్చని సిన్హా అంటున్నారు.
దీ జలాల డాల్ఫిన్లు కొంత వాటి స్వభావం కారణంగా కూడా ఇబ్బందిని ఎదుర్కొంటున్నాయి. వాటికి చూపు దాదాపు ఉండదు. ఎకోలొకేషన్‌పై అవి ఆధారపడతాయి. ఈ లక్షణం వాటి ఆవాసాలకు సరిపోయినప్పటికీ, ఆధునికంగా వస్తోన్న ముప్పులను వాటికి ప్రమాదకరంగా మార్చుతుంది.
సరిగ్గా చూడలేకపోవడం, ఈత కొట్టే వేగం నిదానంగా ఉండటంతో.. నదీ జలాల డాల్ఫిన్లు పడవలను ఢీకొనడంతో పాటు ఇతర అడ్డంకులు ఎదుర్కొంటున్నాయి. వీటి సంతానోత్పత్తి చక్రం నిదానంగా సాగుతుంది.ఆరు నుంచి పదేళ్ల వయసులో ఇవి సంతానోత్పత్తి సామర్థ్యాన్ని సంతరించుకుంటాయి. ఆడ డాల్ఫిన్లు రెండు నుంచి మూడేళ్లకు ఒక బిడ్డకు జన్మనిస్తాయి.అయితే, భారత్‌లో నదీ జలాల డాల్ఫిన్ల భవిష్యత్‌పై సిన్హా ఆశాజనకంగా ఉన్నారు. " ఈ డాల్ఫిన్లను కాపాడేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు కీలక పాత్ర పోషిస్తాయి. చాలా చేశాం. ఇంకా చాలా చేయాల్సి ఉంది" అని తెలిపారు.

## అదానీ విజింజం ఓడరేవుకు చేరిన ప్రపంచంలోనే అతిపెద్ద కార్గో షిప్.. విశేషాలు తెలిస్తే ఔరా అనాల్సిందే

అదానీ గ్రూప్ కేరళ ప్రభుత్వంతో 40 ఏళ్ల ఒప్పందాన్ని కలిగి ఉంది. విజింజం ఓడరేవును అభివృద్ధి చేయడానికి, నిర్వహించడానికి, 2028లోపు ఈ ఓడరేవును పూర్తి చేయడానికి అదానీ సంస్థ సిద్ధంగా ఉంది. ఈ ఓడ రేవు పూర్తయితే దుబాయ్, కొలంబో, సింగపూర్ వంటి ఇతర ప్రధాన ఆసియా ఓడరేవులపై భారత్ ఆధారపడటం తగ్గుతుంది.: ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత స్థిరమైన కంటైనర్ నౌకలలో ఒకటైన ఎంఎస్సీ తుర్కియే బుధవారం అదానీ విజింజం నౌకాశ్రయానికి చేరుకుంది. ఈ ఓడ దక్షిణాసియాలోని ఓడరేవుకు మొదటిసారి వచ్చింది. భారత్ షిప్పింగ్, లాజిస్టిక్స్ ల్యాండ్‌స్కేప్‌కు ఇది ఒక మైలురాయి అని అంతా భావిస్తున్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద నౌకగా పేరుగాంచిన %మీూజ ు తీనెఱఅఎవ% 399.9 మీటర్ల పొడవు, 61.3 మీటర్ల వెడల్పు, 33.5 మీటర్ల లోతుతో పాటు 24,346 ఇరవై అడుగుల సమాన యూనిట్ల (%ుజుఖ%లు) భారీ సామర్థ్యాన్ని కలిగి ఉంది. ఇది భారతీయ ఓడరేవుల్లోనే అతిపెద్ద కంటైనర్ షిప్‌గా నిలిచింది. పర్యావరణ అనుకూలంగా ఉండడమేనని చెబుతున్నారు. ఇంధన సామర్థ్యానికి, పర్యావరణ ప్రభావాలను తగ్గించడానికి ప్రాధాన్యతనిస్తూ ఈ నౌకను రూపొందించారు. ఇది తక్కువ-కార్బన్ పాదముద్రను కలిగి ఉందని, ఇది రవాణా చేసే సమయంలో టన్ను కార్గోకు కార్బన్ డయాక్సైడ్ ఉద్గారాలను గణనీయంగా తగ్గిస్తుందని సోర్సెస్ తెలిపింది.అదానీ గ్రూప్ కేరళ ప్రభుత్వంతో 40 ఏళ్ల ఒప్పందాన్ని కలిగి ఉంది. విజింజం ఓడరేవును అభివృద్ధి చేయడానికి, నిర్వహించడానికి, 2028లోపు ఈ ఓడరేవును పూర్తి చేయడానికి అదానీ సంస్థ సిద్ధంగా ఉంది. ఈ ఓడ రేవు పూర్తయితే దుబాయ్, కొలంబో, సింగపూర్ వంటి ఇతర ప్రధాన ఆసియా ఓడరేవులపై భారత్ ఆధారపడటం తగ్గుతుంది. దీంతో భారత్ 50 శాతం కంటైనర్ ట్రాన్స్‌షిప్‌మెంట్ అవసరాలను ఈ ఓడరేవు తీర్చుతుందని అంతా చెబుతున్నారు.ఇప్పటివరకు నిర్మించిన అత్యున్నత కంటైనర్ షిప్‌లలో ఒకటైన ఎంఎస్‌సీ తుర్కియే, ఇప్పటివరకు విజింజంలో డాక్ చేసిన అతిపెద్ద ఓడ నెలకొల్పిన రికార్డును అధిగమించింది. విజింజం ఓడరేవు ప్రజాదరణలో వేగంగా దూసుకెళ్తోంది. 500,000 %ుజుఖ%లకు పైగా సరుకును నిర్వహిస్తోంది. గత నెలలోనే, 53 కార్గో షిప్‌లు ఈ ఓడరేవుకు వచ్చాయి.అంతేకాకుండా, మొదటి దశ పూర్తయ్యే దశకు చేరుకుంది. ఈ సంవత్సరం చివరి నాటికి పూర్తిగా పనిచేయడం ప్రారంభించే అవకాశం ఉంది. విజింజం ఓడరేవు భారతదేశంలోని ప్రముఖ ఓడరేవులతో అంతరాన్ని వేగంగా తగ్గిస్తోందని భావిస్తున్నారు.విజింజం ప్రాజెక్టు కోసం వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (%ఎ+ఖీ%) కు సంబంధించిన కీలక ఆర్థిక ఒప్పందంపై సంతకం చేసింది. ఇందులో రెండు ప్రధాన ఒప్పందాలను అధికారికీకరించడం జరుగుతుంది.

## రాజస్థాన్ రాయల్స్ పై

# గుజరాత్ టైటాన్స్ ఘన విజయం










ఐపిఎల్‌లో భాగంగా బుధవారం రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్ 58 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ గెలుపుతో గుజరాత్ పాయింట్ల పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది. గుజరాత్‌కు ఇది నాలుగో విజయం కావడం విశేషం. 218 పరుగుల క్లిష్టమైన లక్ష్యంతో బ్యా టింగ్‌కు దిగిన రాజస్థాన్ 19.2 ఓవర్లలో 159 పరుగులకే కుప్పకూలిం ది. హెట్‌మెయిర్ (52), కెప్టెన్ శాంసన్ (41) మాత్రమే రాణించారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ టైటాన్స్ 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 217 పరుగులు చేసింది.

ఓపెనర్ సాయి సుదర్శన్ అద్భుత బ్యాటింగ్‌తో జట్టును ఆదుకున్నాడు. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (2) తక్కువ స్కోరుకే పెవిలియన్ చేరాడు. అయితే వన్‌డౌన్‌లో వచ్చి న జోస్ బట్లర్‌తో కలిసి సుదర్శన్ ఇన్నింగ్స్‌ను ముందుకు నడిపించాడు. బట్లర్ ఐదు ఫోర్లతో 36 పరుగులు చేశాడు. ఇక షారుక్ ఖాన్ కూడా ధాటిగా ఆడాడు. ప్రత్యర్థి బౌలర్లను దీటుగా ఎదుర్కొన్న షారుక్ 20 బం తుల్లోనే 4 ఫోర్లు, 2 సిక్సర్లతో 36 పరుగులు చేశాడు. చివరల్లో రాహుల్ తెవాటియా 12 బంతుల్లో 24 (నాటౌట్), రషీద్ ఖాన్ 4 బంతుల్లో 12 పరుగులు చేయడంతో గుజరాత్ భారీ స్కోరును నమోదు చేసింది.




### పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| ఢిల్లీ | 3 | 3 | 0 | 6 | 1.25 |
| గుజరాత్ | 4 | 3 | 1 | 6 | 1.03 |
| బెంగళూరు | 4 | 3 | 1 | 6 | 1.01 |
| పంజాబ్ | 3 | 2 | 1 | 4 | 0.07 |
| కోల్‌కతా | 4 | 2 | 2 | 4 | 0.07 |
| లక్నో | 4 | 2 | 2 | 4 | 0.04 |
| రాజస్థాన్ | 4 | 2 | 2 | 4 | -0.18 |
| ముంబై | 5 | 1 | 4 | 2 | -0.01 |
| చెన్నై | 4 | 1 | 3 | 2 | -0.89 |
| హైదరాబాద్ | 5 | 1 | 4 | 2 | -1.62 |

నోట్: జ-జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

సత్యమేవ జయతే



## గీతా జయంతి సందర్భంగా..

# గీతామృత స్నానం



**'సకృద్ గీతామృత స్నానం సంసార మల నాశనం' అని 'గీతా మహాత్మ్యం' పలుకుతున్నది. అంటే, 'భగవద్గీత' అనే అమృత జలంతో స్నానం చేసేవారికి సంసార మలం నశించిపోతుంది. కామక్రోధ లోభమోహ మదమాత్సర్యాలే మనిషికి ఆరు శత్రువులు. వాటివల్లనే శోకమోహాలు కలుగుతాయి. ఫలితంగా జన్మమృత్యు పరంపర కొనసాగుతుంది. 'గీతామృత స్నానం' ఆ సంసార మలాన్ని తొలగిస్తుంది. 'గీతా గంగోదకం పీత్వా పునర్జన్మ నవిద్యతే' అనికూడ 'గీతా మహాత్మ్యం' పలికింది. అంటే, గీతా గంగాజలాన్ని తాగేవారికి పునర్జన్మే ఉండదు.**



శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం' మధ్యమధ్యలో దాని మహిమను పదేపదే చెప్పాడు. 'ఇదం తు తే గుహ్యతమం ప్రవక్ష్యామ్యనసూయవే'. 'అర్జునా! నువు నాపట్ల ఏనాడూ అసూయ లేనివాడవు. కనుక, ఈ పరమగుహ్యమైన జ్ఞానాన్ని, అనుభూతిని నేను నీకు చెబుతున్నాను' (భగవద్గీత: 9-1) అన్నాడు.

అంటే, 'గీతా సందేశం అత్యంత రహస్యమైందని, అసూయా రహితుడైన కారణంగా అర్జునునికి తాను చెబుతున్నానని' భగవంతుడు అన్నాడు. 'పరం భూయ ప్రవక్ష్యామి జ్ఞానానాం జ్ఞానముత్తమమ్' (భగవద్గీత: 14-1) అని మరొక చోట అన్నాడు. అంటే, 'దేనిని తెలిసికొని మునులందరు పరమసిద్ధిని పొందారో.. ఆ సమస్త జ్ఞానంలో ఉత్తమమైన, పరమోత్కృష్టమైన జ్ఞానాన్ని తిరిగి నేను చెప్పబోతున్నాను'.

### ఇదే గీతా మహిమ.

భగవంతుడు చేసిన గానమే భగవద్గీత. 'యుద్ధంలో బంధుమిత్రులను, గురువులను వధించి పొందే విజయం తనకు వద్దని' అర్జునుడు తీవ్ర దుఃఖితుడై కర్తవ్య విముఖతను ప్రదర్శించాడు. అప్పుడు అతనిలో తిరిగి 'కర్తవ్య పరాయణత్వాన్ని' నింపడానికి శ్రీకృష్ణ భగవానుడు చేసిన గానమే 'భగవద్గీత'. అది విన్న అర్జునుడు తన మోహాన్ని, దుఃఖాన్ని, సందేహాలను విడిచిపెట్టి యుద్ధం చేశాడు. చివరకు సంపూర్ణ విజయం సాధించాడు. అందుకే, భగవద్గీత 'విజయగీతి'గా ప్రఖ్యాతి చెందింది. ఇది అర్జునుణ్ని 'అనూహ్య విజయం వైపు'కు నడిపించింది. మానవాళిని కూడా ఓటమినుండి విజయం వైపుకు నడిపించే దివ్య సందేశమే 'భగవద్గీత'.

### సంపూర్ణ వెలుగులు

సందేహాలు, సమస్యలు చుట్టుముట్టినప్పుడు మనిషి తనకంటే ఉన్నతుడైనవాడని భావించే మరొక మనిషిని ఆశ్రయిస్తాడు. ఆ వ్యక్తి పలికే సలహాలను పాటించే ప్రయత్నమూ చేస్తాడు. అతడు బద్ధుడై ఉంటాడు కనుక, అతని మాటలు పూర్తిగా లాభకరమవుతాయనీ చెప్పలేం. మనిషి సత్త్వరజస్తమో గుణాలతో బంధితుడై ఉంటాడు. 'జన్మమృత్యు జరావ్యాధుల'నే నాలుగు కష్టాలతో బంధితుడై ఉంటాడు. ఆకలిదప్పులు వంటి ఆరు క్లేశాలూ అతణ్ణి కట్టి పడేస్తాయి. అన్నిటికీ మించి అతడు నాలుగు దోషాల నడుమ బంధితుడై ఉంటాడు. అవి: పొరపాట్లు చేయడం (ప్రమాద), మోహానికి గురికావడం (భ్రమ), అసమగ్రమైన ఇంద్రియాలను కలిగి ఉండటం (కరణ పాటవ), మోసప్రవృత్తిని కలిగి ఉండటం (విప్రలిప్స). ఇవి బద్ధమనిషిని పీడించే నాలుగు దోషాలు. అందుకే, అతడు పలికే మాటలు సంపూర్ణం, కాలాతీతం, సార్వజనీనం కాలేవు. అయితే, భగవంతుడు పూర్ణుడు, గుణాతీతుడు, నాలుగు దోషాలకు అతీతుడు కాబట్టి, ఆయన వాక్కు కాలాతీతం, దేశాతీతమై ఉంటుంది. సర్వకాల సర్వావస్థలకూ అది అన్వయమవుతుంది. భగవద్వాణియైన భగవద్గీత ఈ రకంగానే 'కాలాతీత సందేశం' అయింది. 'శ్రుణు మే పరమం వచః. నా ఉత్తమమైన సందేశాన్ని విను' అని శ్రీకృష్ణుడు అర్జునునికి గీతా సందేశం మధ్యలో చెప్పాడు. భగవద్వాణి మనకు జీవితంలో సంపూర్ణ వెలుగులను ప్రసాదిస్తుంది.

### మూడు రహస్య జ్ఞానాలు

'భగవద్గీత'లో మూడు రహస్యాలు వున్నాయి. అవి: రహస్యం, రహస్యతరం, రహస్యతమం. 'ఈ జగత్తులో తాను అవ్యక్త రూపంలో వ్యాపించి ఉన్నానని' శ్రీకృష్ణ భగవానుడు 'గీతా సందేశం'లో చెప్పాడు. ఇది రహస్య జ్ఞానం. ప్రతి జీవి హృదయంలో తాను పరమాత్ముని రూపంలో నిలిచి ఉండి, అతని జీవనగతులను నిర్దేశిస్తున్నానని, ఎవరైతే ఆ రూపాన్ని శరణు పొందుతారో వారు పరమశాంతిని, పరమపదాన్ని సైతం పొందగలరని' గీతాచార్యుడు ఉద్ఘాటించాడు. ఇది 'రహస్యతర' జ్ఞానం. అయితే, తననే స్మరించడం, తనకు భక్తులు కావడం, తనను పూజించడం, నమస్కరించడమనేది 'రహస్యతమ' జ్ఞానమని శ్రీకృష్ణుడు అన్నాడు. 'సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకం శరణం వ్రజ. సమస్త ధర్మాలను త్యజించి కేవలం నన్ను శరణు పొందు' అని శ్రీకృష్ణుడు పలికిన విషయమే 'రహస్యతమ' జ్ఞానం.

### అణువణువునా భగవత్ప్రేమ

భగవంతుడు నిరాకార బ్రహ్మ రూపంలో సర్వత్రా వ్యాపించి ఉన్నాడనే 'రహస్యజ్ఞానం' ద్వారా మనిషి పాపభీతితో జీవిస్తాడు. నిజానికి ధర్మాచరణలోనే ఉంటాడు. పుణ్యకార్యాలనే చేపడతాడు. ఆ విధంగా అతని జీవితం పురోగమిస్తుంది. సకల జీవుల హృదయాలలో ఉన్న పరమాత్ముని రూపజ్ఞానమే 'రహస్యతర' జ్ఞానం. దానిని తెలుసుకోవడం ద్వారా మనిషి జగత్తులో అభయత్వాన్ని పొందుతాడు. తన కార్యాలలో నిశ్చయంగా విజయాన్ని సాధిస్తాడు. సర్వదా ఉన్నత జన్మలనే పొందుతాడు. బుద్ధిమంతుడు కోరుకునేవి ఇవేగా! ఇక సచ్చిదానంద విగ్రహుడైన శ్రీకృష్ణుని గురించి సంపూర్ణంగా తెలుసుకొని, ఆయనను శరణాగతి పొందడం ద్వారా మనిషి మానవజన్మను సఫలం చేసికొని, మోక్షాన్ని పొందుతాడు. భగవత్ప్రేమను తన అణువణువులోనూ నింపుకొంటాడు. సకల మానవాళికి శ్రేయోభిలాషి అవుతాడు. తరతరాలకు మార్గదర్శకుడవుతాడు. ఈ 'రహస్యతమ' జ్ఞానాన్ని తెలుసుకొన్న వారికి 'రహస్య, రహస్యతర జ్ఞానాల వల్ల కలిగే ప్రయోజనాలు కూడా నిశ్చయంగా కలుగుతాయి.

### అనివార్యం.. గీతా శ్రవణం!

మనిషి బతికి ఉండాలంటే శ్వాస తీసుకోవడం అనివార్యం. అది ఇష్టముంటే చేసేది, ఇష్టం లేకపోతే ఆపే పని కాదు కదా. అలాగే, మానవజన్మను సఫలం చేసుకొని, ఇహపరాలలో విజయం సాధించాలంటే భగవత్సందేశ రూపంలోని 'భగవద్గీత'ను విని, ఆచరించవలసిందే. వినకపోతే వినాశనం తప్పదని గీతాచార్యుడే హెచ్చరించాడు. 'నువు నాపట్ల చిత్తం కలవాడవైతే నా అనుగ్రహంతో జీవితంలోని అన్ని ఆటంకాలనూ దాటుతావు. కానీ, నా మాటలు వినకుండా, నేను చెప్పినట్లు చేయకుండా, నీ ఇష్టప్రకారం పనిచేస్తే.. నశిస్తావు' (భగవద్గీత: 18-58) అని శ్రీకృష్ణుడు తీవ్రంగా పలికాడు. కాలాతీతమైన గీతా సందేశాన్ని ప్రామాణిక పరంపరలో తెలుసుకొని, నేర్చుకొని నిత్య జీవితంలో ఆచరించాలి. గీతా సంస్కృతిని అలవరచుకోగలిగితే సర్వాభీష్టాలను పొందగలం. జీవితంలోని సర్వరంగాలలోనూ విజయాలను సాధించగలం. ఈ స్వానుభవంతో గీతాసందేశ మహిమను సమస్త ప్రపంచానికి చాటి చెప్పవచ్చు. అప్పుడు ప్రపంచ జనులంతా సుఖజీవులవుతారు. సర్వేజనా సుఖినోభవంతు!

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7-23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.

'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు.'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7-21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7-22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు- దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్



- కఠోపనిషత్ (2.2.13)

జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే.మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు. అంటే మంచి పనులే మనిషికి అదృష్టాన్ని తెచ్చిపెడుతూ మనిషి సుఖసంతోషాలతో జీవించే అవకాశం కల్పిస్తుందని పరమాత్ముని బోధనసారం."మనిషి నిస్వార్థంతో చేసే మంచి పనుల వల్లే మంచి ఫలితం సిద్ధిస్తుంది. సిద్ధాంతాలు, మతాచారాలకు అతీతంగా.. అనుక్షణం స్వార్థ రహితమైన కర్మను ఆచరించడమే ప్రతి మనిషి పరమావధి. అలా చేయడంవల్ల ఒనగూరే ఫలితాలెన్నో!" అన్నారు స్వామి వివేకానంద. ఒక్కొక్కప్పుడు మంచి పనులతో మనిషి కష్టాలెదుర్కొనే పరిస్థితి రావచ్చు. అలాంటి సందర్భాల్లో ధైర్యంగా వాటిని ఎదుర్కొంటే అంతిమంగా మంచి ఫలితమే లభిస్తుంది.

సత్య హరిశ్చంద్రుడు తాను ఇచ్చిన మాటను నెరవేర్చడం కోసంఅష్టకష్టాలను భరించడమే గాక, భార్యాబిడ్డలను సైతం అమ్ముకున్నాడు. తాను కాటికాపరిగా మారాడు. ఎన్ని కష్టాలెదురైనా.. సత్యాన్ని విడువకుండా ప్రయత్నించి భగవత్ సాక్షాత్కారాన్ని పొందాడు. అదీ సత్కర్మల శక్తి.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలూ 1 రామ నామం, 3 రామ నామాలూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణుని నామం 4 మార్లు వుంది. కనుక, 4 కృష్ణ నామాలూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12ంౌ 16 రామ నామాలూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలు)ౌ 16,000 %ఇ% 108ౌ 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలూ 17,28,000%ఇ% 16ౌ 2,76,48,000 విష్ణు నామాలు.'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2021 ఏప్రిల్ 21 శ్రీరామనవమి వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ జపయజ్ఞంలో పాల్గొనాలను కొనేవారు తత్సంబంధ 'జప క్లబ్' గ్రూప్‌లో చేరవలసి వుంటుంది. ఈ జప ప్రభావం వల్ల కరోనా మహమ్మారి నుంచి విముక్తి మనకు లభించగలదని కూడా కృష్ణదాస విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రపంచంలోని ఎక్కడివారైనా ఈ జపయజ్ఞం బృందంలో చేరవచ్చు. వాట్సాప్ నంబర్: 89197 17982. లింక్స్: ,